జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967

కృష్ణ సోమవారం 27 జూలై 2026 సంపుటి : 01 సంచిక :194 పేజీలు : 12 వెల : 3/- PRGI No. APTEL/26/A0119,

శ్రీ పరాభవ నామ సంవత్సరం, ఆషాఢ మాసం, గ్రీష్మ ఋతువు, దక్షిణాయనం సూర్యోదయం: 5:38 । సూర్యాస్తమయం: 6:29 చంద్రోదయం: 4:55 । చంద్రాస్తమయం: 4:16 తిథి: శుద్ధ త్రయోదశి మ. 3:40 వరకు, తదుపరి చతుర్దశి నక్షత్రం: మూల ఉ. 11:04 వరకు, తదుపరి పూర్వాషాఢ యోగం: వైధృతి రా. 12:22 వరకు, తదుపరి విష్కంభం కరణం: కౌలవ ఉ. 3:40 వరకు, తదుపరి గరజ తెల్ల. 4:37 వరకు, తదుపరి వణిజ లిపి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



## విద్యార్థుల డిమాండ్ న్యాయమైనదే

- 'విద్యార్థులపై జరిగిన క్రూరమైన దాడికి బాధ్యులెవరుల'
- అమిత్ షాకు రాహుల్ గాంధీ లేఖ
- జులై 20న నిరసనల్లో విద్యార్థులపై జరిగిన పోలీసు చర్యపై కేంద్ర హోంమంత్రికి రాహుల్ గాంధీ లేఖ
- పెల్లెట్ గన్స్ వినియోగానికి అనుమతి ఇచ్చింది ఎవరో వెల్లడించాలని డిమాండ్



## కార్గిల్ వీరుల శౌర్యం దేశానికి స్ఫూర్తి

- విజయ్ దివస్ వేళ ప్రధాని మోదీ నివాళి
- కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా అమర జవాన్లకు రాష్ట్రపతి, ప్రధాని మోదీ ఘన నివాళి
- అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో సైనికులు చూపిన పరాక్రమం దేశానికి గర్వకారణమని వ్యాఖ్య


# నేటి నుంచి ఇంటింటికి తెలుగుదేశం

- 45 రోజుల పాటు ప్రభుత్వ విజయాలు ప్రజల్లోకి
- పార్టీ ముఖ్య నేతలు, ఎంపీలతో సీఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్
- రెండేళ్ల పాలనపై ఇంటింటి ప్రచారం, ఇతర అంశాలపై నేతలకు సీఎం దిశానిర్దేశం
- రేపటి నుంచి డోర్ టు డోర్ కార్యక్రమం చేపట్టనున్న టీడీపీ
- వైఎస్సార్సీపీ నాయకులతో వేదిక పంచుకోవద్దు



**అమరావతి**

గొడ్డలి పార్టీ నేతలతో వేదికలు పంచుకోవద్దని తెలుగుదేశం నేతలకు ఆ పార్టీ అధినేత చంద్రబాబు గట్టి హెచ్చరికలు జారీ చేశారు. గత ప్రభుత్వ విధ్వంసకర విధానాలను ప్రజల్లో ఎండగట్టడమే లక్ష్యంగా సోమవారం నుంచి 45 రోజు ల పాటు "ఇంటింటికీ తెలుగుదేశం" కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. కేవలం డబ్బుతోనే ఎన్నికల్లో గెలవలేరనే విషయాన్ని 2024 ఫలితాలు నిరూపించాయన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ క్లీన్ స్వీప్ చేయడమే లక్ష్యంగా శ్రేణులంతా కదలాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. కార్యక్రమ నిర్వహణపై మంత్రులు, ప్రజాప్రతినిధులు, నేతలు, కార్యకర్తలతో సీఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలన విజయాలు ప్రజల్లోకి తీసుకెళ్లటమే లక్ష్యంగా రేపటి నుంచి చేపడుతున్న "ఇంటింటికీ తెలుగుదేశం" కార్యక్రమంపై టీడీపీ అధినేత చంద్రబాబు శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. - మిగతా3లో



## ఏపీలో 49కి చేరిన కరోనా యాక్టివ్ కేసులు

- అప్రమత్తమైన వైద్య ఆరోగ్యశాఖ
- రాష్ట్రంలో కొత్తగా 10 పాజిటివ్ కేసులు నమోదు
- మొత్తం 49కి చేరిన కరోనా బాధితుల సంఖ్య
- 14 జిల్లాలకు పాకిన వైరస్
- తూర్పుగోదావరిలో అత్యధికం
- ఇప్పటివరకు నలుగురు మృతి

**విశాఖపట్నం**

రాష్ట్రంలో కరోనా మహమ్మారి మళ్లీ కలకలం రేపుతోంది. రాష్ట్రవ్యాప్తంగా క్రమంగా కోవిడ్ కేసుల సంఖ్య పెరుగుతోంది. తాజాగా రాష్ట్రంలో యాక్టివ్ కేసుల సంఖ్య 49కి చేరింది. ఈ మేరకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ అధికారికంగా బులెటిన్ విడుదల చేసింది. కేసుల సంఖ్య పెరుగుతుం డటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధి కారులు హెచ్చరిస్తున్నారు. రాష్ట్రంలో శనివారం ఒక్కరోజే కొత్తగా 10 పాజిటివ్ కేసులు నమోద య్యాయి. ఇందులో అత్యధికంగా గుంటూరు జిల్లాలో ముగ్గురు కోవిడ్ బారిన పడ్డారు. ఎన్టీఆర్ జిల్లాలో ఇద్దరికి వైరస్ సోకింది. అలాగే అల్లూరి సీతారామరాజు, - మిగతా3లో

## భారత రైల్వేలో కొత్త శకం

- విజయవంతంగా పరుగులు పెట్టిన హైడ్రోజన్ రైలు
- దేశంలో తొలి హైడ్రోజన్ రైలు ట్రయల్ రన్ విజయవంతం
- 1,200 కిలోమీటర్లు ప్రయాణించి 3,200 లీటర్ల డీజిల్ ఆదా
- పొగకు బదులుగా నీటి ఆవిరిని మాత్రమే విడుదల చేసే టెక్నాలజీ
- ఇది పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానమని, మేధో హక్కులు భారత్‌వేనని ప్రకటన
- త్వరలోనే ఢిల్లీ మార్గంలోనూ ప్రయోగాత్మక పరుగులు




## ఎక్స్‌ప్రెస్‌లుగా ఆర్డినరీ బస్సులు



- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు
- పల్లెవెలుగు బస్సులు ఎక్స్‌ప్రెస్‌లుగా
- అవసరం, డిమాండ్ పేరు చెబుతున్నఆర్టీసీ అధికారులు
- ఆర్డినరీ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణం వల్ల ఆలస్యంగా గమ్యస్థానాలకు

**హైదరాబాద్**

ఆర్టీసీ అధికారులు పల్లెవెలుగు బస్సులను ఎక్స్‌ప్రెస్‌లుగా మార్చేస్తున్నారు. ఆర్డినరీ బస్సులకు ఎక్స్‌ప్రెస్ బోర్డులు పెడుతున్నారు. అవసరం, డిమాండ్ పేరుతో ప్రయాణికులను ఏమార్చుతున్నారు. దీంతో ప్రయాణికులు చాలా ఇబ్బందులు - మిగతా3లో



## పాక్ చేసే ఎలాంటి దుస్సాహసానికైనా ఊహించని స్థాయిలో బదులిస్తాం

- కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా ద్రాస్‌లో అమర జవాన్లకు రక్షణ మంత్రి నివాళి
- భారత్ సార్వభౌమత్వాన్ని సవాలు చేసే ప్రతి చర్యకు కఠిన ప్రతిస్పందన ఉంటుందని హెచ్చరిక
- కార్గిల్ యుద్ధం కేవలం సైనిక, దౌత్య విజయం మాత్రమే కాదు
- భారత జవాన్ల అజేయ సాహసం, అసాధారణ వీరత్వాన్ని ప్రపంచం మొత్తం చూసిన చారిత్రక ఘట్టం

# ఏపీకి మరో భారీ పెట్టుబడి

- రూ.1,250 కోట్లతో అయస్కాంతాల తయారీ పరిశ్రమ
- తిరుపతి జిల్లా మేనకూరు పారిశ్రామికవాడలో ఎన్ఏఎన్ గ్రీన్‌మెంట్ సంస్థ ప్రాజెక్టు
- జపాన్ సాంకేతిక పరిజ్ఞానంతో నియోడైమియం ఐరన్ బోరాన్ అయస్కాంతాల తయారీ
- మొదటి దశలో 1200 టన్నుల ఉత్పత్తి



**అమరావతి**

ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామికాభివృద్ధి వేగవంతమైంది. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు జాతీయ, అంతర్జాతీయ సంస్థలు ఆసక్తి చూపుతున్నాయి. ఈ క్రమంలో తిరుపతి జిల్లాకు మరో భారీ ప్రాజెక్టు రానుంది. జిల్లాలోని మేనకూరు పారిశ్రామికవాడలో ఆధునిక సాంకేతికతతో కూడిన అయస్కాంతాల తయారీ పరిశ్రమ ఏర్పాటు కానుంది. ప్రముఖ సంస్థ ఎన్ఏఎన్ గ్రీన్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ ఈ భారీ ప్రాజెక్టును నెలకొల్పనుంది. ఇందుకోసం రూ.1,250 కోట్లను పెట్టుబడిగా పెట్టనుంది. ప్రస్తుతం దేశంలో ఎలక్ట్రానిక్, ఎలక్ట్రికల్ పరిశ్రమలు వేగంగా విస్తరిస్తున్నాయి. ఈ పరిశ్రమలకు అవసరమైన నియోడైమియం ఐరన్ బోరాన్ అయస్కాంతాలను ఇప్పటి వరకు పూర్తిగా విదేశాల నుంచే దిగుమతి చేసుకుంటున్నారు. దీనివల్ల విదేశీ మారకద్రవ్యం భారీగా ఖర్చవుతోంది. ఈ సమస్యకు చెక్ పెడుతూ ఎన్ఏఎన్ గ్రీన్‌మెంట్ సంస్థ మేనకూరులో - మిగతా3లో

## 114 రఫేల్ యుద్ధ విమానాల డీల్

- ఫ్రాన్స్ నుంచి క్లారిటీ వచ్చేది అప్పుడే!
- 114 రఫేల్ యుద్ధ విమానాల కొనుగోలు ప్రతిపాదన పంపిన భారత్
- ఆగస్ట్ నెల మధ్య నాటికి అధికారిక సమాధానం ఇవ్వనున్న ఫ్రాన్స్
- 94 రఫేల్ ఫైటర్ జెట్లు భారత్‌లోనే తయారయ్యే అవకాశం



# 114 రఫేల్ యుద్ధ విమానాల డీల్

భారత వాయుసేన యుద్ధ సామర్థ్యాన్ని గణనీయంగా పెంచే దిశగా తలపెట్టిన 114 రఫేల్ ఫైటర్ జెట్ల మెగా ఒప్పందంలో కీలక పరిణామం జరిగింది. ఈ ప్రాజెక్టుకు సంబంధించి భారత ప్రభుత్వం ఈ ఏడాది మే నెలలో పంపిన లెటర్ ఆఫ్ రిక్వెస్ట్‌కు ఫ్రాన్స్ ప్రభుత్వం ఆగస్ట్ మధ్య నాటికి తన అధికారిక ప్రతిస్పందన తెలియజేయనుంది. రక్షణ శాఖ వర్గాల సమాచారం ప్రకారం మే నెలలో భారత్ పంపిన ప్రతిపాదనకు ఫ్రాన్స్ ఆగస్ట్ మధ్య వరకు సమయం కోరింది. ఫ్రాన్స్ నుంచి అధికారికంగా సమాధానం వచ్చాక ఇరు దేశాల మధ్య విమానాల ధర, రవాణా, సాంకేతిక పరిజ్ఞాన బదిలీ, దేశీయంగా తయారీ నిబంధనలపై ద్వైపాక్షిక చర్చలు వేగవంతం కానున్నట్లు తెలుస్తోంది.



**భారత్‌లోనే 94 రఫేల్స్ తయారీ**

ఈ ప్రాజెక్టులో అత్యంత కీలక అంశం 94 రఫేల్ విమానాల్ని భారత్‌లోనే తయారు చేయడం. ఫ్రాన్స్‌కు చెందిన డసాల్ట్ ఏవియేషన్ భారతీయ భాగస్వామ్య సంస్థతో కలిసి దేశీయంగా ఉత్పత్తి చేపట్టనుంది. మిగతా విమానాల్ని ఫ్రాన్స్ నుంచి నేరుగా సరఫరా చేస్తారు. ఇక్కడ మరో ముఖ్యమైన విషయం ఏంటంటే, ఫ్రాన్స్ వెలుపల తొలిసారి రఫేల్ యుద్ధ విమానాల తయారీ భారత్‌లోనే జరగనుంది. దీంతో 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమానికి మరింత బలం చేకూరే అవకాశం ఉంది. ఇంకా భారత రక్షణ తయారీ రంగానికి ఇది కీలక మైలురాయిగా నిలవనుంది. ఈ ప్రాజెక్టు ద్వారా దాదాపు 50 శాతం లోకలైజేషన్ (స్వదేశీకరణ) సాధించొచ్చని భావిస్తున్నారు. ఇంకా ఈ డీల్ ద్వారా భారతీయ సాంకేతికతతో తయారైన స్వదేశీ క్షిపణులు, ఆయుధ వ్యవస్థల్ని రఫేల్ విమానాల్లో సులభంగా సమీకరించే వెసులుబాటు కూడా భారత్‌కు లభిస్తుంది.

**తగ్గుతున్న స్క్వాడ్రన్ బలం- రఫేల్ అత్యవసరం!**

ప్రస్తుతం భారత వాయుసేన స్క్వాడ్రన్ బలం క్రమంగా తగ్గుతోంది. రష్యా సాంకేతికతకు చెందిన పాత మిగ్ రకం యుద్ధ విమానాల్ని దశలవారీగా సేవల నుంచి ఉపసంహరిస్తుండటం, మరోవైపు స్వదేశీ తేజస్ మార్క్-1ఏ, తేజస్ మార్క్- 2 విమానాల ఉత్పత్తి, సరఫరాలో జాప్యం ఎదురవుతోంది. ఇంకా ప్రస్తుతం వాయుసేనకు అవసరమైన 42.5 స్క్వాడ్రన్లకు బదులుగా కేవలం 29 స్క్వాడ్రన్లు మాత్రమే ఉండటంతో కొత్త యుద్ధ విమానాల అవసరం అత్యవసరంగా మారింది. ఈ నేపథ్యంలోనే కొత్త రఫేల్ విమానాల కొనుగోలు, భారత వాయుసేన సామర్థ్యాన్ని పెంచేందుకు కీలకంగా భావిస్తున్నారు.

2024లో రక్షణ శాఖ కార్యదర్శి రాజేశ్ కుమార్ సింగ్ బాధ్యతలు చేపట్టిన తర్వాత భారత వాయుసేన సామర్థ్యాన్ని మరింత పెంచే దిశగా సమగ్ర అధ్యయనం నిర్వహించారు. ఆ రిపోర్ట్ ఆధారంగా రక్షణ మంత్రిత్వ శాఖ ఈ ప్రాజెక్టును వేగంగా ముందుకు తీసుకెళ్తోంది. అలాగే డిఫెన్స్ అక్విజిషన్ కౌన్సిల్ కూడా 4 నెలల కిందటే భారత వాయుసేన ప్రతిపాదించిన 114 రఫేల్ జెట్ల కొనుగోలు ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. ఇప్పుడు ఫ్రాన్స్ అధికారిక స్పందన అనంతరం ఈ బిలియన్ డాలర్ల రక్షణ ఒప్పందం నెక్ట్స్ స్టేజ్‌లోకి ప్రవేశించనుంది.

**200 దాటనున్న రఫేల్ జెట్లు**

ప్రస్తుతం భారత వాయుసేన, భారత నౌకాదళం కలిసి 62 రఫేల్ విమానాలకు ఆర్డర్లు ఇచ్చాయి. తాజాగా 114 విమానాల ఒప్పందం పూర్తయితే దేశంలో రఫేల్ యుద్ధ విమానాల సంఖ్య 176 కు చేరుతుంది. అదనంగా భారత నౌకాదళం మరో 31 రఫేల్- మెరైన్ విమానాల్ని తీసుకోవాలని ఆసక్తి చూపడంతో ఇది కూడా పూర్తయితే భవిష్యత్తులో మొత్తం రఫేల్ యుద్ధ విమానాల సంఖ్య 200 దాటే అవకాశం ఉంది. ఈ 114 రఫేల్ జెట్ల కొనుగోలు డీల్ విలువ ఏకంగా రూ. 3.25 లక్షల కోట్ల వరకు ఉంటుందని అంచనా. ప్రస్తుతం భారత వాయుసేన దగ్గర 36 రఫేల్ యుద్ధ విమానాలు సేవల్లో ఉన్నాయి.

# పాక్ చేసే ఎలాంటి దుస్సాహసానికైనా ఊహించని స్థాయిలో బదులిస్తాం

పాకిస్థాన్ ఎలాంటి దుస్సాహసానికి పాల్పడినా, అది ఊహించని స్థాయిలో భారత్ ప్రతిస్పందించే సామర్థ్యం కలిగి ఉందని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. భారత సార్వభౌమత్వాన్ని దెబ్బతీసే ప్రతి కుట్రకు ఇదే సమాధానమని హెచ్చరించారు. కార్గిల్ విజయ్ దివస్ 27వ వార్షికోత్సవం సందర్భంగా లద్దాఖ్ ద్రాస్ సెక్టార్‌లోని యుద్ధ స్మారకం వద్ద రాజ్‌నాథ్ సింగ్ పుష్పగుచ్ఛం సమర్పించి వీర జవాన్లకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో కార్గిల్ యుద్ధ స్మారక వర్చువల్ పోర్టల్‌ను కూడా ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ భారత సైనికుల ధైర్యసాహసాలను కొనియాడారు.

కార్గిల్ యుద్ధం కేవలం సైనిక, దౌత్య విజయం మాత్రమే కాదని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. భారత జవాన్ల అజేయ సాహసం, అసాధారణ వీరత్వాన్ని ప్రపంచం మొత్తం చూసిన చారిత్రక ఘట్టమని పేర్కొన్నారు. కార్గిల్ యుద్ధంలో భారత సైనికులు ప్రదర్శించిన పరాక్రమం దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని, ప్రతి భారతీయుడు గర్వపడే విజయమని కొనియాడారు. ఇక ఇటీవల 'ఆపరేషన్ సిందూర్' విజయవంతంగా ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా దానిని గుర్తు చేసుకున్నారు. ఆ ఆపరేషన్‌లో భారత సైనికులు, అధికారులు ఉగ్రవాదులకు, వారికి మద్దతు ఇచ్చే శక్తులకు మరచిపోలేని గుణపాఠం చెప్పారని అన్నారు. భారత్‌పై ఎలాంటి దుష్ప్రయత్నం జరిగినా దానికి మరింత కఠినంగా బదులిచ్చే శక్తి దేశానికి ఉందని స్పష్టం చేశారు. భారత సార్వభౌమత్వాన్ని సవాలు చేసే ప్రతి చర్యకు ఇదే ఫలితం ఉంటుందని ఈ వేదిక నుంచే స్పష్టమైన సందేశం ఇస్తున్నానని పేర్కొన్నారు.



**దేశ ఐక్యతకు అమరులే నిదర్శనం**

కార్గిల్ యుద్ధ స్మారక స్థూపాన్ని పరిశీలిస్తే అది మొత్తం భారతదేశానికి ప్రతిబింబంగా కనిపిస్తుందని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. హిమాచల్‌ప్రదేశ్, నాగాలాండ్, మేఘాలయ, తమిళనాడు సహా దేశంలోని అన్ని ప్రాంతాలకు చెందిన అమర జవాన్ల పేర్లు అక్కడ కనిపిస్తాయని చెప్పారు. దేవాలయాలు, మసీదులు, గురుద్వారాలు, చర్చిలకు వెళ్లే వివిధ మతాలకు చెందిన సైనికులు దేశ రక్షణ కోసం ఒకటిగా పోరాడి ప్రాణత్యాగం చేశారని గుర్తు చేశారు. దేశాన్ని విభజించాలని కలలు కనే వారు ఈ అమరుల పేర్లు చెక్కిన గోడను చూడాలని, అదే వారి కుట్రలకు సమాధానమని వ్యాఖ్యానించారు.

**'తగిన సమాధానం ఇచ్చేందుకు పూర్తిగా సిద్ధం'**

'భారత్ సెమీకండక్టర్లను తయారు చేస్తుంటే, పాకిస్తాన్ ఆత్మాహుతి దళాలను ఉత్పత్తి చేస్తోంది. భారత్ అంతరిక్ష యాత్రలకు ప్రసిద్ధి చెందితే, పాకిస్తాన్ ప్రాక్సీ మిషన్లను నడుపుతోంది. భారత్ అంతరిక్షంలోకి ఉపగ్రహాలను పంపుతుంటే, పాక్ మాత్రం సరిహద్దు దాటించి ఉగ్రవాదులను పంపడంలో నిమగ్నమై ఉంది. భారతదేశం ప్రపంచానికి సాఫ్ట్‌వేర్‌ను అందిస్తుంటే, పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని సరఫరా చేస్తోంది. భారతదేశం డేటా సెంటర్లను నిర్మిస్తుంటే, పాకిస్తాన్ రాడికలైజేషన్ కేంద్రాలను నిర్మిస్తోంది. భారతదేశం యూపీఐ ద్వారా ప్రపంచాన్ని అనుసంధానిస్తుంటే, పాకిస్తాన్ హవాలా ద్వారా ఉగ్రవాదాన్ని అనుసంధానిస్తోంది. మన మార్గాలు వేరు. పాకిస్తాన్ తన దుష్ట పన్నాగాలతో మన పురోగతికి ఆటంకం కలిగించడానికి ప్రయత్నిస్తే, మన ధైర్యవంతులైన సాయుధ దళాలు తగిన విధంగా సమాధానం ఇవ్వడానికి పూర్తిగా సిద్ధంగా ఉన్నాయి' అని రాజ్?నాథ్ సింగ్ అన్నారు. అంతకుముందు ఎక్స్ వేదికగా కూడా రాజ్‌నాథ్ సింగ్ కార్గిల్ అమరులకు నివాళులర్పించారు. 1999లో కార్గిల్ పర్వత శిఖరాలపై దేశ రక్షణ కోసం అసాధారణ ధైర్యసాహసాలు ప్రదర్శించి ప్రాణత్యాగం చేసిన ప్రతి సైనికుడికి దేశం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందని పేర్కొన్నారు. భారత సాయుధ దళాల అచంచల ధైర్యం, త్యాగం, దేశభక్తి భావితరాలకు దేశసేవ, విధి నిర్వహణ, మాతృభూమి కోసం సర్వస్వం అర్పించే స్ఫూర్తిని అందిస్తూనే ఉంటాయని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు.

# విద్యార్థుల డిమాండ్ న్యాయమైనదే

దిల్లీలో జులై 20న శాంతియుతంగా నిరసన చేపట్టిన విద్యార్థులపై జరిగిన పోలీసుల చర్యల గురించి కేంద్రంపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్రంగా స్పందించారు. నిరసనకారులపై జరిగిన అమానుష దాడికి బాధ్యులెవరో వెల్లడించాలని అన్నారు. పెల్లెట్? గన్స్ వంటి ప్రాణాంతక ఆయుధాల వినియోగానికి ఎవరు అనుమతి ఇచ్చారో సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం అమిత్?షాకు లేఖ రాశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో శాంతియుత నిరసన ప్రతి పౌరుడి హక్కని, అలాంటి నిరసనకారుల భద్రతను కాపాడుతూ వారి సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించడం ప్రభుత్వ బాధ్యత అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

విద్యార్థులు న్యాయమైన, జవాబుదారీతనం కలిగిన విద్యా వ్యవస్థను కోరుతూ శాంతియుతంగా నిరసన వ్యక్తం చేశారని రాహుల్ గాంధీ తెలిపారు. అయితే వారి గొంతును వినాల్సిన బదులు భద్రతా బలగాలు విచక్షణారహితంగా బలప్రయోగానికి పాల్పడ్డాయని ఆరోపించారు. టియర్‌గ్యాస్‌తో పాటు ప్రాణాంతక ఆయుధాలు కూడా ఉపయోగించారని పేర్కొన్నారు. ఈ ఘటనల్లో వందలాది మంది తీవ్రంగా గాయపడ్డారని రాహుల్ గాంధీ అన్నారు. మహిళా విద్యార్థులపై కూడా పోలీసులు దాడులకు పాల్పడ్డారని, వారిని అవమానించే విధంగా ప్రవర్తించారంటూ ఆరోపించారు.

**'పెల్లెట్ గన్స్ వినియోగమే ఆందోళనకరమైన విషయం'**

అత్యంత ఆందోళనకరమైన విషయం పెల్లెట్ గన్స్ వినియోగమేనని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. మీడియా, సామాజిక మాధ్యమాల్లో వెలువడిన కథనాల ప్రకారం పలువురు తీవ్ర గాయాలపాలయ్యారని, ఒక జర్నలిస్టు కూడా గాయపడినట్లు తెలిపారు. పెల్లెట్ గన్స్ కారణంగా తీవ్రంగా గాయపడిన 19 ఏళ్ల విద్యార్థి సాహిల్ లోచబ్‌ను తాను పరామర్శించినట్లు రాహుల్ గాంధీ లేఖలో పేర్కొన్నారు. ప్రస్తుతం అతడు తీవ్రమైన నొప్పితో బాధపడుతున్నాడని, ఒక కన్ను కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.



**అమిత్ షాకు రాహుల్ ప్రశ్నలు**

దిల్లీలో విధులు నిర్వహించే భద్రతా బలగాలు చివరికి కేంద్ర హోంమంత్రిత్వ శాఖ పరిధిలోనే పనిచేస్తాయని గుర్తుచేసిన రాహుల్ గాంధీ, ఈ ఘటనపై అమిత్ షాకు పలు ప్రశ్నలు సంధించారు. విద్యార్థులపై పెల్లెట్ గన్స్ సహా ప్రాణాంతక బలప్రయోగానికి మీరు అనుమతి ఇచ్చారా? ఒకవేళ ఇవ్వకపోతే ఆదేశాలు జారీ చేసింది ఎవరు? సాధారణ దుస్తుల్లో కనిపిస్తూ లాఠీలతో విద్యార్థులపై దాడి చేసిన వ్యక్తులు పోలీసులు లేదా స్వచ్ఛంద కార్యకర్తలా? వారిని అక్కడ మోహరించేందుకు అనుమతి ఇచ్చింది ఎవరు? ఈ ప్రశ్నలకు కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు.

**'ప్రజాస్వామ్యంలో నిరసనలు కీలకం'**

శాంతియుత నిరసనలు ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైనవని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. నిరసనకారులపై ఇలాంటి హింసాత్మక చర్యలు ప్రజాస్వామ్య విలువలను దెబ్బతీస్తాయని అన్నారు. దేశ భవిష్యత్తైన యువత సమాధానాలు, జవాబుదారీతనం కోరుతోందని, వారి గొంతును ఎవరూ అణిచివేయలేరని లేఖలో పేర్కొన్నారు. విద్యార్థులపై జరిగినట్లు ఆరోపణలు వస్తున్న బలప్రయోగానికి కారణమైన వారిపై విచారణ జరిపి, బాధ్యులను చట్టపరంగా శిక్షించాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేస్తున్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ, విద్యార్థులపై జరిగిన పరిణామాలకు కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. ఈ మొత్తం వ్యవస్థకు నాయకత్వం వహిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విద్యార్థులకు, దేశ భవిష్యత్తుకు క్షమాపణ చెప్పాలని కోరారు.

నీట్-యూజీ ప్రశ్నపత్రం లీక్ వ్యవహారంపై బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ప్రారంభమైన ఈ ఉద్యమానికి 'కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ)' నాయకత్వం వహించింది. జూన్ 20న జంతర్‌మంతర్‌లో ప్రారంభమైన నిరసనలు, జూన్ 28న సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ నిరవధిక నిరాహార దీక్ష ప్రారంభించిన తర్వాత దేశవ్యాప్తంగా విస్తరించాయి. జులై 20న పార్లమెంట్ వైపు నిరసన ర్యాలీగా వెళ్తున్న ఆందోళనకారులపై పోలీసులు చేపట్టిన చర్యల తర్వాత ఈ ఉద్యమానికి మరింత మద్దతు లభించింది. అనంతరం ప్రభుత్వం సీజేపీ ప్రతినిధులతో చర్చలు జరిపి వారి డిమాండ్లను అంగీకరించింది.

## భారత రైల్వేలో కొత్త శకం..




భారత రైల్వే చరిత్రలో ఒక కొత్త అధ్యాయం మొదలైంది. దేశీయంగా అభివృద్ధి చేసిన తొలి హైడ్రోజన్ రైలు తన ప్రయోగాత్మక పరుగును విజయవంతంగా పూర్తి చేసింది. 10 కోచ్‌ల ఈ రైలు 1,200 కిలోమీటర్లకు పైగా ప్రయాణించి, ఏకంగా 3,200 లీటర్ల డీజిల్ వినియోగాన్ని ఆదా చేసినట్లు రైల్వే మంత్రిత్వ శాఖ శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ రైలు ప్రయాణ సమయంలో కర్బన ఉద్గారాలకు బదులుగా కేవలం నీటి ఆవిరిని మాత్రమే విడుదల చేయడం దీని ప్రత్యేకత. హైడ్రోజన్, ఆక్సిజన్ మధ్య రసాయన చర్య ద్వారా విద్యుత్‌ను ఉత్పత్తి చేసుకుంటూ ఈ రైలు నడుస్తుంది. దీనివల్ల పొగ గానీ, కర్బన ఉద్గారాలు గానీ వెలువడవు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న రైలు రవాణా వ్యవస్థల్లో ఇది అత్యంత పర్యావరణ హితమైనదిగా నిలుస్తోంది. ఈ రైలులో 2,400 కిలోవాట్ల మొత్తం శక్తిని అందించే రెండు హైడ్రోజన్ పవర్ కార్లు, లిథియం ఐరన్ ఫాస్ఫేట్ బ్యాటరీలు, హైడ్రోజన్ సిలిండర్లు ఉన్నాయి. ప్రస్తుతం జింద్ - సోనిపట్ మధ్య ఈ రైలును విజయవంతంగా నడిపారు. త్వరలోనే ఢిల్లీ మార్గంలోనూ దీని ప్రయోగాత్మక పరుగులు ప్రారంభమవుతాయని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ, ఈ రైలు సాంకేతికత పూర్తిగా స్వదేశీ అని, 'ఆత్మనిర్భర్ భారత్' దార్శనికతకు ఇది నిదర్శనమని అన్నారు. ఈ టెక్నాలజీకి సంబంధించిన మేధో సంపత్తి హక్కులను (ఐపీ తీఅస్త్రప్రం) భారత్ నిలుపుకుందని, భవిష్యత్తులో ఇతర దేశాలకు ఎగుమతి చేసేందుకు మార్గం సుగమం అయిందని ఆయన వివరించారు.

## కార్గిల్ వీరుల శౌర్యం దేశానికి స్ఫూర్తి'



కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా భారత సాయుధ దళాల వీర జవాన్లకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నివాళులర్పించారు. దేశ భద్రత కోసం అసాధారణ ధైర్యసాహసాలు, అంకితభావంతో పోరాడిన సైనికుల పట్ల యావత్ దేశం కృతజ్ఞతాభావంతో ఉందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్ చేస్తూ, కార్గిల్ యుద్ధ వీరుల పరాక్రమాన్ని స్మరించుకున్నారు. అత్యంత ప్రతికూల పరిస్థితుల్లోనూ భారత్ భూభాగాన్ని రక్షించేందుకు వారు కనబరిచిన శౌర్యం దేశానికి గర్వకారణంగా నిలుస్తుందని తెలిపారు. మన మాతృభూమి రక్షణ కోసం తమ ప్రాణాలను అర్పించిన ఆ వీర యోధులకు నివాళులు అర్పిస్తున్నాని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఎక్స్?లో పోస్ట్ చేశారు. వారి సాటిలేని ధైర్యసాహసాలు, అచంచలమైన సంకల్పం, దేశభక్తి భావి తరాలకు నిరంతరం స్ఫూర్తినిస్తూనే ఉంటుందని అన్నారు. వారికి ఎప్పటికీ రుణపడి ఉంటామని పేర్కొన్నారు.

**భావితరాలకు ఎల్లప్పుడూ స్ఫూర్తి : మోదీ**

"కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా భారత భద్రత కోసం అసాధారణ ధైర్యం, అంకితభావం ప్రదర్శించిన మన వీర సైనికులకు దేశం తన కృతజ్ఞతను తెలియజేస్తోంది. అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో వారు కనబరిచిన పరాక్రమం ఎప్పటికీ జాతీయ గర్వానికి ప్రతీకగా నిలుస్తుంది. 1999 కార్గిల్ యుద్ధంలో ప్రాణత్యాగం చేసిన వీర జవాన్ల దేశభక్తి, విధి నిర్వహణలో వారి నిబద్ధత భావితరాలకు ఎల్లప్పుడూ స్ఫూర్తినిస్తుంది. దేశం కోసం చేసిన వారి త్యాగాన్ని భారత ప్రజలు ఎప్పటికీ మరువలేరు" అని ప్రధాని పేర్కొన్నారు.

మరోవైపు 1999 కార్గిల్ యుద్ధం తర్వాత కూడా చొరబాటుదారుల ఉద్దేశంలో ఎలాంటి మార్పు రాలేదని, ప్రాక్సీ యుద్ధం, చొరబాట్ల వంటి మార్గాల ద్వారా భారత్‌ను అస్థిరపరిచే ప్రయత్నాలు కొనసాగుతున్నాయని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. అయితే అలాంటి ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కొనేందుకు భారత సైన్యం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. కార్గిల్ విజయ్ దివస్ వార్షికోత్సవం సందర్భంగా శనివారం లద్దాఖ్‌లోని ద్రాస్ వద్ద సైనికుల కోసం ఏర్పాటు చేసిన 'శౌర్య భోజ్' కార్యక్రమంలో ప్రసంగిస్తూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. దేశ రక్షణ విషయంలో ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రాజ్?నాథ్ అన్నారు. సాయుధ దళాల ఆధునికీకరణకు కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. సైన్యానికి అత్యాధునిక ఆయుధాలు, సాంకేతిక పరికరాలు, అత్యుత్తమ శిక్షణ అందించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్యంతో రక్షణ రంగంలో స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహిస్తున్నామని, ఈ దిశగా భారత సాయుధ దళాలు ప్రపంచంలోనే అత్యుత్తమ సైన్యంగా ఎదుగుతాయనే పూర్తి విశ్వాసం తనకు ఉందని పేర్కొన్నారు.

**'దేశభక్తే సైనికుల అసలైన బలం'**

కార్గిల్ యుద్ధంలో ప్రాణత్యాగం చేసిన సైనికుల త్యాగాలను రాజ్‌నాథ్ సింగ్ స్మరించుకున్నారు. అత్యంత ప్రతికూల వాతావరణ పరిస్థితులు, తక్కువ ఆక్సిజన్, తీవ్ర చలిని లెక్కచేయకుండా భారత భూభాగాన్ని తిరిగి స్వాధీనం చేసుకున్న వీర జవాన్ల ధైర్యసాహసాల వల్లే నేడు దేశ ప్రజలు స్వేచ్ఛగా, గర్వంగా జీవిస్తున్నారని కొనియాడారు. ద్రాస్‌లో ఉండటం తనకు ఎంతో గర్వకారణమని, అక్కడ అనుభవిస్తున్న భావోద్వేగాలను మాటల్లో చెప్పలేనని అన్నారు. భారత సైనికుల్లో ఉన్న దేశభక్తి, అంతర్గత ధైర్యసాహసాలే వారి గొప్ప బలమని పేర్కొన్నారు. ఈ విలువలు ఉన్నంతకాలం ప్రపంచంలో ఏ శక్తీ భారత్‌పై చెడు దృష్టి పెట్టే సాహసం చేయలేదని, చేయదని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

**ఆపరేషన్ విజయ్‌తో చారిత్రక విజయం**

1999 మే నెలలో నియంత్రణ రేఖ (ఎల్ఓసీ) దాటి చొరబాటుదారులు కార్గిల్ ప్రాంతంలోని ఎత్తైన శిఖరాలను ఆక్రమించారు. శ్రీనగర్-లేహ్‌ను కలిపే జాతీయ రహదారి-1ఏను దెబ్బతీయాలన్న ఉద్దేశంతో ఈ చొరబాటు జరిగినట్లు అప్పట్లో వెల్లడైంది. ఈ పరిస్థితుల్లో భారత సైన్యం 'ఆపరేషన్ విజయ్' పేరుతో ప్రతిదాడి ప్రారంభించింది. అత్యంత క్లిష్టమైన పర్వత ప్రాంతాల్లో రెండు నెలలకు పైగా సాగిన సైనిక చర్యల్లో భారత జవాన్లు అడుగడుగునా పోరాడి, ఆక్రమిత ప్రాంతాలన్నింటినీ తిరిగి స్వాధీనం చేసుకున్నారు. జులై 26, 1999న ఆపరేషన్ విజయవంతంగా ముగియడంతో ఆ రోజును ప్రతి ఏడాది కార్గిల్ విజయ్ దివస్‌గా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు.

# 13 వేలమంది బాలికలతో 'థింసా' నృత్యం



ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల స్వప్నం నెరవేరుతోంది. భోగాపురంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన 'అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం' ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధమైంది. ఆగస్టు 1వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ విమానాశ్రయాన్ని అట్టహాసంగా ప్రారంభించనున్నారు. ఈ చారిత్రక ఘట్టంలో రాష్ట్ర ముఖ్యమంత్రి సైతం పాల్గొననున్నారు. ప్రధాని మోదీ, సీఎంలకు కనీవినీ ఎరుగని రీతిలో ఘన స్వాగతం పలికేందుకు ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేస్తోంది.

**గిరిజన సంప్రదాయం ఉట్టిపడేలా :** ప్రధాని మోదీకి ఉత్తరాంధ్ర గిరిజన సంప్రదాయ ఆచారాలు ఉట్టిపడేలా స్వాగతం పలకాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా అరకు ప్రాంతానికి చెందిన ప్రసిద్ధ 'థింసా' నృత్యాన్ని భారీ స్థాయిలో ఏర్పాటు చేస్తున్నారు. 13 వేల మంది గిరిజన బాలికలు, మహిళలతో మహా థింసా నృత్యాన్ని ప్రదర్శించనున్నారు. ప్రధాని విమానాశ్రయానికి చేరుకోగానే ఈ భారీ బృందం నృత్యంతో ఘనంగా స్వాగతం పలుకుతుంది.

**మూడు జిల్లాల నుంచి కళాకారులు :** ఈ థింసా నృత్య ప్రదర్శన కోసం మూడు జిల్లాల నుంచి గిరిజన బాలికలను ఎంపిక చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా నుంచి 6 వేల మంది, పార్వతీపురం మన్యం జిల్లా నుంచి 5 వేల మంది, పోలవరం జిల్లా నుంచి 2 వేల మంది బాలికలు ఈ నృత్యంలో పాల్గొంటారు. అరకులోయ, పాడేరు, పార్వతీపురం తదితర ప్రాంతాల నుంచి వచ్చే ఈ కళాకారుల కోసం అధికారులు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేశారు.

**ఐటీడీఏ ఆధ్వర్యంలో పర్యవేక్షణ :** ఈ భారీ సాంస్కృతిక కార్యక్రమాన్ని ఐటీడీఏ అధికారులు దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. ఇంతపెద్ద సంఖ్యలో విచ్చేస్తున్న గిరిజన థింసా కళాకారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. వారికి భోజనం, రవాణా, వసతి తదితర సౌకర్యాల్లో ఎలాంటి లోటు రాకుండా ముందస్తు చర్యలు చేపట్టారు.

**ఏర్పాట్లపై మంత్రుల ఉన్నతస్థాయి సమీక్ష :** ప్రధాని మోదీ పర్యటన, విమానాశ్రయ ప్రారంభోత్సవ సభ ఏర్పాట్లపై విజయనగరంలో ఉన్నతస్థాయి సమీక్ష జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రులు వంగలపూడి అనిత, బీసీ జనార్ధన్ రెడ్డి, కొండపల్లి శ్రీనివాస్, గుమ్మిడి సంధ్యారాణి పాల్గొన్నారు. వారితో పాటు ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి తదితరులు పాల్గొని ఏర్పాట్లపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ భారీ సభను విజయవంతం చేయాలని మంత్రులు అధికారులను ఆదేశించారు.

**భారీ జనసమీకరణ :** ప్రారంభోత్సవ సభకు ఉమ్మడి విజయనగరం, విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాల నుంచి భారీగా జనసమీకరణ చేయాలని మంత్రులు నిర్ణయించారు. ముఖ్యంగా విజయనగరం జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుంచి ఎక్కువ మంది ప్రజలను సమీకరించాలని నేతలకు సూచించారు. సభకు వచ్చే వేలాది వాహనాలతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ట్రాఫిక్ మళ్లింపు చర్యలు చేపట్టాలన్నారు. పార్కింగ్‌కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సమీపంలోని అనువైన ప్రైవేటు స్థలాలను గుర్తించి ఎంపిక చేయాలని పోలీసు, రెవెన్యూ అధికారులను మంత్రులు ఆదేశించారు.

# ఇంద్రకీలాద్రిపై ఆధ్యాత్మిక శోభ

# బెజవాడ దుర్గమ్మకు తెలంగాణ బంగారు బోనం



విజయవాడ ఇంద్రకీలాద్రిపై ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఆషాడ మాసం సందర్భంగా హైదరాబాద్ మహాకాళి జాతర వైభవం విజయవాడకు చేరింది. తెలంగాణ నుంచి తరలివచ్చిన వేలాది మంది భక్తులు భక్తిశ్రద్ధలతో బెజవాడ కనకదుర్గమ్మకు 'బంగారు బోనం' సమర్పించారు. గడచిన 17 ఏళ్లుగా వస్తున్న ఈ ఆనవాయితీని హైదరాబాద్ మహంకాళి జాతర ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటీ ఈ ఏడాది కూడా ఘనంగా నిర్వహించింది. భక్తుల కోలాహలంతో ఆలయ ప్రాంగణం మార్మోగింది.

**హైదరాబాద్ నుంచి 2 వేల మంది భక్తులు :** బెజవాడ దుర్గమ్మకు తెలంగాణ నుంచి ఏటా ఆషాడ మాసంలో బోనాలు సమర్పించడం ఒక సంప్రదాయంగా వస్తోంది. హైదరాబాద్‌లోని భాగ్యనగర్ మహంకాళి బోనాల ఉత్సవాల ఉమ్మడి దేవాలయాల కమిటీ ఆధ్వర్యంలో ఈ వేడుకను ఘనంగా నిర్వహిస్తారు. ఆషాడమాసం తొలి ఆదివారం రోజున దుర్గమ్మకు ఈ బంగారు బోనం తీసుకురావడం గడచిన 17 ఏళ్లుగా ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగానే తెలంగాణ నుంచి సుమారు రెండు వేల మంది భక్తులు ఆదివారం విజయవాడకు చేరుకున్నారు. అత్యంత భక్తిశ్రద్ధలతో వారు దుర్గమ్మకు బంగారు బోనం తీసుకొచ్చారు.

**జమ్మిదొడ్డి నుంచి ప్రారంభమైన ఊరేగింపు**

ఈ బోనాల ఉత్సవం విజయవాడ పాతబస్తీలోని జమ్మిదొడ్డి చెట్టు వద్ద ప్రారంభమైంది. ముందుగా అక్కడ ఉన్న అమ్మవారికి, ఇతర దేవతా మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో దుర్గగుడి అర్చకులు పాల్గొన్నారు. తెలంగాణ నుంచి బంగారు బోనంతో వచ్చిన జోగిని శ్యామలాదేవితో పాటు పలువురు భక్తులు ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. జమ్మిదొడ్డి వద్ద పూజా కార్యక్రమాలు ముగిసిన అనంతరం బ్రాహ్మణవీధి మీదుగా భారీ ఊరేగింపు ప్రారంభమైంది.

**ఆకట్టుకున్న పోతురాజులు, కోలాటాలు**

బ్రాహ్మణ వీధిలో సాగిన బోనాల ఊరేగింపు నగరవాసులను విశేషంగా ఆకట్టుకుంది. మేళ తాళాలు, డప్పు వాయిద్యాలతో ఆ ప్రాంతం మారుమోగింది. మహిళల కోలాటాలు, వివిధ రకాల నృత్యాలు, కళాకృతులు ఎంతగానో అలరించాయి. ప్రత్యేకించి పోతురాజుల వేషధారణ, బేతాళ నృత్యాలు భక్తులను విశేషంగా ఆకర్షించాయి. డప్పు శబ్దాలకు అనుగుణంగా పోతురాజులు చేసిన నృత్యాలు ఊరేగింపులో ఉత్సాహాన్ని నింపాయి. భక్తులు తీసుకొచ్చిన బంగారు, వెండి బోనాలు, అమ్మవారి విగ్రహాలు స్థానికులను భక్తి పారవశ్యంలో ముంచెత్తాయి.


**ఆలయ మర్యాదలతో స్వాగతం**

ఈ భారీ బోనాల ఊరేగింపు కొండ కింది నుంచి ఇంద్రకీలాద్రిపై ఉన్న ఆలయం వరకు ఘనంగా సాగింది. కొండపైకి చేరుకున్న అనంతరం భక్తులు దుర్గమ్మకు ఆ బంగారు బోనాన్ని భక్తిశ్రద్ధలతో సమర్పించారు. అమ్మవారి దయతో సకాలంలో వర్షాలు బాగా కురవాలని నిర్వాహకులు ఆకాంక్షించారు. పాడి పంటలతో రెండు రాష్ట్రాల ప్రజలు బాగుండాలని ప్రార్థించారు. కాగా, తెలంగాణ నుంచి వచ్చిన భాగ్యనగర్ మహంకాళి బోనాల ఉత్సవాల ఉమ్మడి దేవాలయాల కమిటీ సభ్యులకు దుర్గగుడి అధికారులు స్వాగతం పలికారు. ఆలయ మర్యాదలతో వారికి అమ్మవారి దర్శనం చేయించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు.

"తెలుగు రాష్ట్రాల ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు. హైదరాబాద్ పాతబస్తీలోని బంగారు మైసమ్మ టెంపుల్ నుంచి ఈ బంగారు పాత్రను తీసుకొచ్చాం. అందులో ఇంద్రకీలాద్రి అమ్మవారికి భక్తిశ్రద్ధలతో నైవేద్యం సమర్పించుకుంటున్నాం. ఉమ్మడి దేవాలయాల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గత 17 సంవత్సరాలుగా ఈ ఆనవాయితీ కొనసాగుతోంది. దుర్గమ్మకు బోనాలు సమర్పించడం మాకు ఎంతో సంతోషంగా ఉంది."– శ్యామలాదేవి, జోగిని

"రెండు రాష్ట్రాల్లో సకాలంలో వర్షాలు పడాలి. పాడిపంటలు మంచిగా వృద్ధి చెందాలి. ఇరు రాష్ట్రాల ప్రజలు ఎల్లప్పుడూ సంతోషంగా ఉండాలి. ఇదే మా ఆకాంక్ష. ఈ ఆషాడమాసంలో ప్రతి ఏటా వస్తున్న ఆనవాయితీగా ఈ బంగారు పాత్రలో అమ్మవారికి నైవేద్యం పెడుతున్నాం. దుర్గమ్మకు ఇలా బోనం సమర్పించడం మాకు ఆత్మసంతృప్తిని ఇస్తోంది."–మధుసూధన్ యాదవ్, ఛైర్మన్, ఉమ్మడి దేవాలయాల ఉత్సవ కమిటీ

# బంగాళాఖాతంలో వాయుగుండం రేపు తీరం దాటే అవకాశం



వాయవ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ఇప్పుడు వాయుగుండంగా బలపడింది. ఇది రానున్న 24 గంటల్లో మరింత తీవ్రరూపం దాల్చి, తీవ్ర వాయుగుండంగా మారే అవకాశం ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ అధికారికంగా వెల్లడించింది. దీని ప్రభావంతో తీర ప్రాంతాలపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు. రాష్ట్ర యంత్రాంగం అప్రమత్తమై ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టింది.

సముద్రంలో ఏర్పడిన ఈ వాయుగుండం క్రమంగా తీరం వైపు దూసుకువస్తోంది. సోమవారం(రేపు) నాటికి ఇది తీరాన్ని తాకే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ముఖ్యంగా ఒడిశాలోని పారాదీప్, బెంగాల్‌లోని సాగర్ ద్వీపాల మధ్య ఇది తీరం దాటే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు స్పష్టం చేశారు. తీరం దాటే సమయంలో దీని తీవ్రత మరింత ఎక్కువగా ఉండి, భారీ వర్షాలు కురిసే ప్రమాదం ఉందని భావిస్తున్నారు.

వాయుగుండం తీరం దాటుతున్న సమయంలో వాతావరణంలో పెను మార్పులు చోటుచేసుకుంటాయి. దీని ప్రభావం ఆంధ్రప్రదేశ్‌లోని ఉత్తరాంధ్ర జిల్లాలపై కూడా తీవ్రంగా ఉండనుంది. వాయుగుండం ప్రభావంతో ఉత్తరాంధ్ర తీరం వెంబడి గంటకు 55 నుంచి 65 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు. గాలుల తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తుల సంస్థ సూచించింది.

వాయుగుండం కారణంగా సముద్రం అలజడిగా మారనుంది. రాకాసి అలలు ఎగిసిపడే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో తీరప్రాంత ప్రజలు జాగ్రత్తగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. సముద్ర తీరానికి సమీపంలో నివసించే వారు అప్రమత్తంగా ఉంటూ, అధికారుల సూచనలు పాటించాలని కోరారు. ఈదురుగాలుల సమయంలో చెట్లు, విద్యుత్ స్తంభాలు, పాత భవనాల కింద ఆశ్రయం పొందవద్దని సూచించారు. సముద్రం అల్లకల్లోలంగా మారనున్న నేపథ్యంలో మత్స్యకారులకు అధికారులు ఆదేశాలు జారీ చేశారు. తీర ప్రాంతాల్లో గాలి, అలల ఉద్ధృతి ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున, ఎట్టి పరిస్థితుల్లోనూ మత్స్యకారులు సముద్రంలోకి చేపల వేటకు వెళ్లరాదని విపత్తుల నిర్వహణ సంస్థ స్పష్టం చేసింది. వాతావరణం సాధారణ స్థితికి చేరుకునే వరకు వేటను పూర్తిగా నిలిపివేయాలని హెచ్చరించింది. అవాంఛనీయ ఘటనలు జరగకుండా రెవెన్యూ, పోలీస్, విపత్తు నిర్వహణ శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయి. మరోవైపు, వర్షాలు కురవక కమ్ముకున్న ఆందోళనల మధ్య అన్నదాతలు దేవుడిని వేడుకుంటున్నారు. కర్నూలు జిల్లా ఆదోనిలో కరవు ఛాయలు తొలగిపోయి, వర్షాలు సమృద్ధిగా కురవాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక పూజలు చేపట్టారు. ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డులో స్థానిక వ్యాపారులు, కమిషన్ ఏజెంట్లు, పారిశ్రామిక సంఘాల ఆధ్వర్యంలో శ్రీ వరుణ యాగాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ప్రస్తుతం నాటిన పంటలు వర్షాభావంతో ఎండిపోకుండా ఉండాలని, రైతాంగం సంతోషంగా జీవించాలని కోరుకుంటూ వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ ఈ యాగం కొనసాగింది. ప్రాంత శ్రేయస్సు, సమృద్ధిగా వర్షాలు కురవాలని ఆకాంక్షిస్తూ నిర్వహించిన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో కమిషన్ ఏజెంట్లు, ప్రముఖ వ్యాపారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

## నేటి నుంచి ఇంటింటికి తెలుగుదేశం

-మొదటిపేజీ తరువాయి

వైఎస్సార్సీపీని 'గొడ్డలి పార్టీ'గా అభివర్ణించారు. ఆ పార్టీ నేతలు ట్రాప్‌లో ఎవరూ పడొద్దన్నారు. వారితో ఎట్టి పరిస్థితుల్లోనూ వేదికలను పంచుకోవద్దని హితవు పలికారు. కులసంఘాల సమావేశాలు, సంతాప సభల పేరిట జరిగే కార్యక్రమాల్లో ఇటీవల కొందరు నేతలు వైఎస్సార్సీపీ నాయకులతో కలిసి వేదిక పంచుకోవటాన్ని తప్పుబడుతూ అసహనం వ్యక్తం చేశారు. గొడ్డలి పార్టీ ఒక విష వృక్షమని, నిత్యం కులాలు, మతాల అడ్డం పెట్టుకుని సమాజంలో విద్వేషాలు రగిలించడమే ఆ పార్టీ నైజమని మండిపడ్డారు. ఘోర ఓటమి చవిచూసినా ఆ పార్టీ విధానాల్లో మార్పు రాలేదన్నారు. ఇప్పటికీ సమాజంలో చిచ్చు పెట్టేందుకే ప్రయత్నిస్తోందని చంద్రబాబు అన్నారు.

**స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయకేతనం ఎగరాలి**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి విజయకేతనం ఎగరేయడమే ఏకైక లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కష్టపడి కాకుండా ఇష్టపడి పనిచేయాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. ఈ ఎన్నికల్లో అన్ని స్థానాలను కైవసం చేసుకునేలా బూత్ కన్వీనర్ల నుంచి అగ్రస్థాయి నేతల వరకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆదేశించారు. తనకు కేవలం తన వెనక నడిచే అనుచరులు అవసరం లేదన్నారు. సమస్యలకు పరిష్కారం చూపగలిగే సమర్థవంతమైన నాయకులు పార్టీకి కావాలని చంద్రబాబు స్పష్టం చేశారు.

నేతల్లో లీడర్ షిప్ క్వాలిటీస్ పెరగాలని, కేవలం డబ్బులు ఉన్నాయనే ధీమాతో ప్రజాభిమానాన్ని పొందలేమనే నిజాన్ని గ్రహించాలన్నారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలని హితవు పలికారు. కూటమి ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమన్న ధీమా ఉన్నప్పటికీ ఎక్కడా ఏమరుపాటు పనికిరాదన్నారు. ప్రజలకు నచ్చని పనులను అసలు చేయవద్దని హెచ్చరించారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కచ్చితంగా కొనసాగాల్సిన అవసరం ఎంతైనా ఉందనే విషయాన్ని ప్రతి ఒక్క ఓటరుకు అర్థమయ్యేలా వివరించాలని హితబోధ చేశారు.

**45 రోజుల పాటు 'డోర్ టు డోర్' కార్యక్రమం**

కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనను విజయవంతంగా పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ప్రజల్లోకి వెళ్లేందుకు ఇంటింటికీ తెలుగుదేశం కార్యాచరణను అధినేత చంద్రబాబు ప్రకటించారు. రేపటి నుంచి 45 రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఇంటికి వెళ్లేలా 'డోర్ టు డోర్' అవుట్ రీచ్ కార్యక్రమాన్ని చేపట్టాలని దిశా నిర్దేశం చేశారు. ఎన్నికల సమయంలో ఓట్లు అడగడానికి ఏ విధంగా ప్రతి ఇంటికి వెళ్లామో, ఇప్పుడు అదే ఉత్సాహంతో వెళ్లాలన్నారు. హామీలను ఎలా అమలు చేస్తున్నామో ప్రజలకు వివరించాలని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు ప్రభుత్వంపై ఏవైనా అనుమానాలు ఉంటే వాటిని ఓపికగా నివృత్తి చేయాలన్నారు. పాలనలోని పారదర్శకతను వారికి అర్థమయ్యేలా చెప్పాలని సూచించారు. గొడ్డలి పార్టీ యువత భవితను ఏ విధంగా నిర్వీర్యం చేసిందో వివరించాలన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం యువత సంక్షేమానికి, వారి ఆలోచనలకు ఇస్తున్న ప్రాధాన్యతను విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. నిరంతరం ప్రజల్లో ఉంటూ వారితో కనెక్ట్ కావడం ద్వారా మాత్రమే విపక్షాల కుట్రలను, తప్పుడు ప్రచారాలను సమర్థవంతంగా తిప్పికొట్టగలమని చంద్రబాబు స్పష్టం చేశారు. గడిచిన ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ ప్రజలు కూటమికి చారిత్రాత్మకమైన విజయాన్ని అందించారని చంద్రబాబు గుర్తు చేశారు. ఏకంగా 94 శాతం స్ట్రైక్ రేట్‌తో పాటు 57 శాతం ఓట్లు సాధించడం కూటమి విజయ తీరాలకు నిదర్శనమని చంద్రబాబు వెల్లడించారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం చేసిన ఘోర తప్పిదాలు, విచ్చలవిడి విధ్వంసం వల్లే ఆ పార్టీ 151 స్థానాల నుంచి కేవలం 11 సీట్లకు పడిపోయిందని విమర్శించారు.

## ఏపీకి మరో భారీ పెట్టుబడి

-మొదటిపేజీ తరువాయి

ఈ అయస్కాంతాల తయారీకి శ్రీకారం చుట్టింది. అత్యుత్తమ జపాన్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఈ పరిశ్రమను ఏర్పాటు చేయనున్నారు. ఈ తయారీకి అవసరమైన కీలకమైన ఖనిజ సంపద మన రాష్ట్రంలోనే పుష్కలంగా అందుబాటులో ఉండటం మరో సానుకూల అంశం.

**కూటమి ప్రభుత్వ కృషితో ఏపీకి క్యూ**

రాష్ట్రంలో కొత్తగా కొలువుదీరిన కూటమి ప్రభుత్వం పారిశ్రామిక రంగానికి పెద్దపీట వేస్తోంది. ప్రభుత్వ పారిశ్రామిక అనుకూల విధానాల ఫలితంగా రాష్ట్రంలో ఎలక్ట్రానిక్, సెమీకండక్టర్, పీసీబీ తయారీ పరిశ్రమలు భారీగా ఏర్పాటు అవుతున్నాయి. ఈ పారిశ్రామిక అనుకూల వాతావరణంలో భాగంగానే ఎన్ఏఎన్ గ్రీన్‌మెంట్ సంస్థ ఈ భారీ పెట్టుబడికి ముందుకొచ్చింది. నిజానికి ఈ సంస్థ ఇప్పటికే మేనకూరు పారిశ్రామికవాడ కేంద్రంగా లిథియం అయాన్ బ్యాటరీల తయారీ పరిశ్రమను ఏర్పాటు చేస్తోంది. ఇప్పుడు ఆ ప్రాజెక్టుకు అనుబంధంగానే ఈ నూతన అయస్కాంతాల తయారీ కేంద్రాన్ని కూడా నెలకొల్పాలని నిర్ణయించింది.

**25 ఎకరాల కేటాయింపు**

ఈ భారీ ప్రాజెక్టు ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోంది. ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (ఏపీఐఐసీ) ద్వారా మేనకూరు పారిశ్రామిక వాడలో 25 ఎకరాల స్థలాన్ని ప్రభుత్వం ఇప్పటికే కేటాయించింది. ఈ ప్రాజెక్టును దశలవారీగా విస్తరించనున్నారు. మొదటి దశలో ఏడాదికి 1,200 టన్నుల అయస్కాంతాలను ఉత్పత్తి చేసే సామర్థ్యంతో ఈ పరిశ్రమను ప్రారంభిస్తారు. భవిష్యత్తులో ఈ ఉత్పాదక సామర్థ్యాన్ని 10 వేల టన్నులకు పెంచే దిశగా యాజమాన్యం ప్రణాళికలు సిద్ధం చేసింది.

**స్థానికులకు ఉపాధి అవకాశాలు**

ఈ ప్రాజెక్టు ద్వారా స్థానికంగా ఉపాధి అవకాశాలు భారీగా మెరుగుపడనున్నాయి. ఈ పరిశ్రమ ద్వారా ప్రత్యక్షంగా 500 మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. పరోక్షంగా మరికొంత మందికి ఉపాధి దొరకనుంది. పరిశ్రమల ఏర్పాటుతో అనుబంధ రంగాలు సైతం అభివృద్ధి చెందుతాయి. మొత్తానికి తిరుపతి జిల్లా పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చెందడానికి ఈ ప్రాజెక్టు కీలకంగా మారనుంది.

## ఏపీలో 49కి చేరిన కరోనా యాక్టివ్ కేసులు

-మొదటిపేజీ తరువాయి



విశాఖపట్నం, ఏలూరు, కృష్ణా, తిరుపతి జిల్లాల్లో ఒక్కొక్కటి చొప్పున కొత్త కేసులు వెలుగుచూశాయి. దీంతో ఆయా జిల్లాల యంత్రాంగం వెంటనే అప్రమత్తమైంది. కరోనా అనుమానిత లక్షణాలు ఉన్నవారికి వైద్యశాఖ వెంటనే పరీక్షలు నిర్వహిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 302 మంది అనుమానితులకు కోవిడ్ నిర్ధారణ పరీక్షలు చేశారు. ఇప్పటివరకు వైరస్ బారిన పడి నలుగురు ప్రాణాలు కోల్పోయారు. ప్రస్తుతం 16 మంది బాధితులు వివిధ ఆసుపత్రుల్లో ఉండి చికిత్స పొందుతున్నారు. మరో 24 మంది బాధితులు హోం ఐసోలేషన్‌లో ఉండి వైద్యుల పర్యవేక్షణలో మందులు వాడుతున్నారు. **తూర్పుగోదావరి జిల్లాలో అత్యధికం :** రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 14 జిల్లాల్లో కోవిడ్ కేసులు ఉన్నట్లు వైద్య ఆరోగ్యశాఖ గుర్తించింది. వీటిలో అత్యధికంగా తూర్పుగోదావరి జిల్లాలో 11 కేసులు నమోదయ్యాయి. ఆ తర్వాతి స్థానాల్లో గుంటూరులో 9, వైఎస్సార్ కడపలో 8, విశాఖపట్నంలో 5, ఎన్టీఆర్ జిల్లాలో 3 కేసులు వెలుగుచూశాయి. ఇక కాకినాడ, ఏలూరు, బాపట్ల, పార్వతీపురం మన్యం జిల్లాల్లో రెండేసి కేసులున్నాయి. అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, కృష్ణా, తిరుపతి, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాల్లో ఒక్కొక్కటి చొప్పున కేసులు నమోదయ్యాయి.

**సర్వం సిద్ధం చేసిన వైద్యశాఖ**

కరోనా కేసుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ పూర్తి స్థాయిలో అప్రమత్తమైంది. కేసుల గుర్తింపు, పరీక్షల నిర్వహణ వేగవంతం చేసింది. పాజిటివ్ కేసుల పర్యవేక్షణ, ఆసుపత్రుల్లో చికిత్సపై రాష్ట్రవ్యాప్తంగా యంత్రాంగాన్ని అలర్ట్ చేసింది. సెకండరీ హెల్త్, డీఎంఈ పరిధిలోని అన్ని ప్రభుత్వాసుపత్రుల్లోనూ ముందస్తు ఏర్పాట్లు చేశారు. కోవిడ్ బాధితుల కోసం ప్రత్యేక పడకలు, అవసరమైన కిట్లు సిద్ధం చేశారు. అన్ని ఆసుపత్రుల్లో మందులు, వైద్య పరికరాలను పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచినట్లు వైద్యాధికారులు వెల్లడించారు.

# భవిష్యత్లో సమస్యలు తలెత్తకుండా చర్యలు!..

## విద్యార్థులు ఆరోగ్యంపై రాజీ పడేది లేదు!..మెరుగైనచికిత్సకోసం ఆదేశాలు!..

## శాసన సభ్యురాలు మిర్యాల శిరీషాదేవి!..







**ఆర్.పురం.జూలై 26(ప్రజాజ్యోతి ప్రతినిధి)**స్థానిక సోముల గూడెం గిరిజన సంక్షేమ హాస్టల్లో విద్యార్థులు హఠాత్తుగా అస్వస్థతకులోనై,ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న సంఘటన స్థానికంగాతీవ్ర కలకలంరేపింది. ఈవిషయం తెలిసినవెంటనే స్థానిక శాసనసభ్యురాలు మిర్యాల శిరీషాదేవి, ఆదివారం ఆస్పత్రికి, హాస్టల్ కు,నేరుగావెళ్లి చికిత్స పొందుతున్న విద్యార్థులనుపరామర్శించారు.

**వైద్యులతో సమీక్ష!.. విద్యార్థులకు భరోసా!..**

ఆస్పత్రికి చేరుకున్న ఎమ్మెల్యే, చికిత్స పొందుతున్న ప్రతి విద్యార్థివద్దకువెళ్లి వారి పడకల వద్ద పరామర్శించి ధైర్యం చెప్పారు.అనంతరం విద్యార్థుల ఆరోగ్యపరిస్థితిపై అక్కడ బాధ్యత వహిస్తున్న వైద్యుల బృందాన్ని అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు అందుతున్న ఉచిత వైద్య సేవలు, మందుల పంపిణీ, వారిప్రస్తుత ఆరోగ్యపురోగతిపై క్షుణ్ణంగా ఆరాతీశారు.బాధిత విద్యార్థులతో పాటు,వారితో ఉన్న హాస్టల్/పాఠశాల సిబ్బంది తోనూ మాట్లాడి వివరాలు సేకరించారు. పిల్లలు త్వరితగతిన కోలుకునేలా ప్రత్యేక శ్రద్ధవహించాలని, అవసరమైతేమెరుగైన వైద్యం అందించేందుకు నిపుణులైన వైద్యులతో సహాయం తీసుకోవాలని వైద్యబృందానికి స్పష్టమైన ఆదేశాలుజారీ చేశారు.

**హాస్టల్ నిర్వహణపై తీవ్ర ఆగ్రహం**
**సమగ్ర విచారణకు ఆదేశం!..**

ఈసందర్భంగా హాస్టల్ నిర్వాహకుల తీరుపై ఎమ్మెల్యే శిరీషాదేవి తీవ్రఆగ్రహంవ్యక్తం చేశారు.ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థుల భద్రత, పరిశుభ్రత విషయంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంపట్ల తీవ్రఅసంతృప్తి చెందారు. హాస్టల్లోవిద్యార్థులకు అందిస్తున్న ఆహారం, తాగునీరు పరిశుభ్రంగా లేకపోవడమే ఈపరిస్థితికి కారణమని ప్రాథమికంగాగుర్తించి, వెంటనే అక్కడ వడ్డిస్తున్న ఆహార పదార్థాలు మరియు తాగునీటి నమూనాలను సేకరించి ల్యాబ్కు పంపించాలని అధికారులనుఆదేశించారు. నివేదిక వచ్చిన వెంటనే ఈ ఘటనకు బాధ్యులైన అధికారులతో పాటు,నిర్లక్ష్యంగా వ్యవహరించిన హాస్టల్ సిబ్బందిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వంటగదిలో సిబ్బందితో వివరాలు అడిగి తెలుసుకున్నారు. సాంబార్,కూరలు వండే విధానాన్ని పరిశీలించారు.ఒంటి గంట సమయంలో విద్యార్థులకు భోజనం ఏర్పాటు చేయకపోవడంపై మండి పడ్డారు.కూరలు రుసిచూసి సంతృప్తి వ్యక్తం చేశారు.క్లాసు రూమ్లో విద్యార్థులతో మాట్లాడారు.ఏది ఏమైనా కొంత అసంతృప్తిగానే ఉన్నారు.

**పిల్లల ఆరోగ్యంపై రాజీ పడేది లేదు!..**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిరీషాదేవి విలేకరులతో మాట్లాడుతూ, "చిన్నారుల ఆరోగ్యం, భవిష్యత్తు విషయంలో ఎలాంటి ఉపేక్షవహించే ప్రసక్తే లేదని వివరించారు. విద్యార్థులందరూ సురక్షితంగా, పూర్తిగా కోలుకునేవరకు ఉచితవైద్య సహాయం నిరంతరాయంగా అందేలా చర్యలు తీసుకుంటున్నామని, భవిష్యత్తులో మన నియోజకవర్గ పరిధిలోని ఏ హాస్టల్లోనూ ఇలాంటి దురదృష్టకర, సంఘటనలు పునరావృతం కాకుండా నాణ్యతా ప్రమాణాలను పెంచుతాం.క్రమంతప్పకుండా హాస్టళ్లలో తనిఖీలు నిర్వహిస్తామని చెప్పారు. హాస్టల్ పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యానీలకు ఏలాంటి సమస్యలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటామని సూచించారు. నూతనంగా బాధ్యతలు తీసుకున్న వార్డెన్, ప్రధానోపాధ్యాయులు, ని సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. నూతనంగా విధుల్లో ఉన్నా విద్యార్థులపై బాధ్యతగా ఉండాలని సూచించారు. ఎమ్మెల్యేతో పాటు పలువురు స్థానిక ప్రజా ప్రతినిధులు,గిరిజన సంక్షేమశాఖ అధికారులు,వైద్యశాఖ రేఖపల్లి పి.హెచ్.సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నీలుఫర్, జీడిగుప్ప వైద్యులు, సిబ్బంది, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు బొర్ర నరేష్ కుమార్, జడ్పీ.టీ.సీ వాళ్ళ రంగారెడ్డి, జనసేన నాయకులు మూలకాల సాయికృష్ణ, ఎం.పీ.డీ.ఓ, ఇమ్మానియల్, తహశీల్దార్ సరస్వతి,స్థానిక పంచాయతీ సెక్రటరీ వెంకటేశ్వరావు, స్టేషన్ ఎస్సై ఎస్.డి. సాధిక్, సిబ్బంది, తదితర ప్రభుత్వ అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# రక్తదాతలు ప్రాణదాతలతో సమానం

- ఆరోగ్యవంతమైన ప్రతీ ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేయాలి
- రెడ్క్రాస్ చైర్మన్ పి. జగన్మోహనరావు



**ఆమదాలవలస , ప్రజాజ్యోతి న్యూస్:**రక్తదాతలు ప్రాణదాతలతో సమానమని రెడ్క్రాస్ చైర్మన్ పి. జగన్మోహనరావు అన్నారు. ఆదివారం పట్టణంలోని పూజారిపేట లోని ఎస్ఎస్ఎన్ కళ్యాణ మండపంలో కృత్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ వినోద్ కిడ్స్ హాస్పిటల్ వారి సహకారంతో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరంలో 110 మంది యువకులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేసారు. ఈ సందర్భంగా జగన్మోహనరావు మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో రక్తం ఎంతోమంది ప్రాణాలను కాపాడుతుందని ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ నిరంతరం స్వచ్ఛంద రక్తదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రక్తదానం వల్ల దాత ఆరోగ్యానికి ఎలాంటి హాని ఉండదని సమాజానికి అమూల్యమైన సేవ చేసిన సంతృప్తి లభిస్తుందని తెలిపారు. అనంతరం కృత్విక్ ఫౌండేషన్ చైర్మన్ చిగురుపల్లి వెంకటేష్ (చిన్ను) మాట్లాడుతూ సమాజంలో రక్త కొరతను నివారించేందుకు ఇలాంటి శిబిరాలను ప్రతి యేటా నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు రక్తదాతలను అభినందించి వారి సేవాబావాన్ని కొనియాడుతూ వారికి ప్రశంసాపత్రాలు మెమెంటో లను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ పేడాడ శ్రీనివాసరావు డాక్టర్ పి. తాతయ్యలు డాక్టర్ చాపర సుధాకర్ రెడ్ క్రాస్ చైతన్య, సత్యం, కృత్విక్ ఫౌండేషన్ ఫౌండర్..చిగురుపల్లి నవ్య , దీప,బగాది. నేతాజీ, బమ్మిడి.రాము,యస్వంత్,వసంత్,పింజి,శేఖర్ తదితర యువకులు పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన భోదనం బాలనాగన్న సంస్మరణ సభ



**కోవెలకుంట్ల:జులై=26 ప్రజాజ్యోతి** ఆదివారం26.7.2026న కోయిలకుంట్ల గాంధీ సెంటర్లోని కామ్రేడ్ జీవి కొండారెడ్డి స్మారక భవన్లో ప్రజా సంఘాల ఐక్యవేదిక సభ్యుడు,, ఉమ్మడి జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ సభ్యుడు, టిడిపి క్రియాశీల కార్యకర్త ,, భోదనం బాలనాగన్న సంస్మరణ సభ ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగానిర్వహించడం జరిగింది.. ఈ సభకు కోవెలకుంట్ల,, బనగానపల్లి. ఔకు,సంజామల ,,కొలిమిగుండ్ల,, మండలాల నుండి భోదనమ్ బాల నాగన్న మిత్రులు,, సహచరులు,, అయిన గడ్డం రామకృష్ణారెడ్డి,, కరీం భాషా,,సిపిఎం సుధాకర్ దేవరాజు ,,వడ్డే సుబ్బరాయుడు,, అప్పపోగు వెంకటసుబ్బయ్య, కత్తి ఓబులేసు,,బందెల ఓబులేసు,, రెడ్డిపల్లె ఓబయ్య,, లాయరు రమేష్,,నవీను ,రామసుబ్బయ్య , బనగానపల్లి పెద్ద మునయ్య,, కొలిమిగుండ్ల నాగేశ్వరరావు ఔకు మద్దిలేటి,, పెరుసొమల పెద్దన్న,, కలుగొట్ల దస్తగిరి,, కొరియర్ మద్దిలేటి,,రాములమ్మ సుబ్బరాయుడు ,, సుబ్బారెడ్డి, ఇంకా చాలా మంది ఎంఆర్ పియస్ కార్యకర్తలు,,,ఆయన కుటుంబ సభ్యులు ,,ఆయన కుమారులు పాల్గొని బాల నాగన్న తో ఉన్న అనుభవాలను సంఘటనలను నెమరు వేసుకోవడం జరిగింది. వ క్తలందరూ భోజనం బాలనాగన్న కుటుంబానికి అండగా ఉంటామని ఎప్పుడు ఏ అవసరం వచ్చినా తోడుగా సమస్య పరిష్కారం అయ్యే విధంగా సహకరిస్తారని హామీ ఇవ్వడం జరిగింది మధ్యాహ్నం ఒంటిగంటకు సభ ముగిసినది

# సోములగూడెం ఆశ్రమ బాలికల పాఠశాలలో ఫుడ్ పాయిజన్!..

**బాధిత విద్యార్థినులను పరామర్శించిన శాసన సభ్యురాలు మిరియాల శిరీషా దేవి!..**




**వి.ఆర్.పురం, మండలం, జులై26 (ప్రజాజ్యోతి ప్రతినిధి)** వి.ఆర్. పురం మండల పరిధిలోని సోములగూడెం ఆశ్రమ బాలికల పాఠశాలలో విద్యార్థినులు మధ్యాహ్న భోజనం మరియు సాయంత్రం అందించిన ఆహారం తీసుకున్న అనంతరం అస్వస్థతకు గురయ్యారు.ఈ ఘటనలో మొత్తం 41 మంది విద్యార్థినులకు ఫుడ్ పాయిజన్, లక్షణాలు కనిపించడంతో వెంటనే వారినిచింతూరు ఏరియా ఆసుపత్రికి తరలించి వైద్య చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటన గురించి సమాచారం అందుకున్న రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి, ఆసుపత్రికి చేరుకుని బాధిత విద్యార్థినులను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని, మెరుగైన వైద్య సేవలుఅందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థినులుత్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ వారికి మరియువారి కుటుంబ సభ్యులకు ధైర్యంచెప్పారు. అదేవిధంగా ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ బుజ్జి రెడ్డి,కూడా ఘటనను పర్యవేక్షించి, బాధిత బాలికల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు.విద్యార్థినులకు అవసరమైన అన్ని వైద్య సదుపాయాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ పరామర్శ కార్యక్రమంలో వి.ఆర్. పురం సొసైటీ అధ్యక్షులు గొంది చంద్రయ్య,తెలుగుదేశం పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సోడే మధుసూదన్ రావు,జడ్పీటీసీ సభ్యులు రంగారెడ్డి,వి.ఆర్. పురం మండల అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్,చింతూరు మాజీ మండల అధ్యక్షులు ఇళ్ల చిన్నారెడ్డి,జనసేన మండల అధ్యక్షులు మడివి రాజు, క్లస్టర్ ఇన్చార్జ్ నరసింహారావు,వెంకటేశ్వరరావు,సురేష్ ,తెలుగు యువత నాయకులు రియాజ్, తుర్ర ముత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.ప్రస్తుతం విద్యార్థినులందరికీ చింతూరు ఏరియా ఆసుపత్రిలో వైద్యుల పర్యవేక్షణలో చికిత్స కొనసాగుతోంది!.. ఫుడ్ పాయిజన్,గల కారణాలపై అధి కారులు విచారణ చేపట్టి, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ప్రజాప్రతినిధులు మరియు స్థానిక నాయకులు కోరారు.

# నిరుపేదనుఆదుకోండి!..ప్రాణభిక్షపెట్టండి!..



**వి.ఆర్.పురం,జులై26(ప్రజాజ్యోతి ప్రతినిధి)**పేదలకు కష్టంవస్తే దేవుడే దిక్కు, కనీసం పేదవాడికి అందనిఖరీదైన వైద్యసేవలు, ఉచితాలువద్దు, వైద్యసేవలు,ఉచితం చేయండి, ఇలాంటి పేదలకు ఎంతోఉపయోగకరంగా ఉంటుందని,మేధావులు చెప్పి నా, ప్రభుత్వాలు, నాయకులు, వినే పరిస్థితులు ఉన్నాయా? అంటే సమాధానం దొరికే పరిస్థితిలేదు.

**వివరాలు ఈవిధంగా!..**

ఈఫోటోలో ఉన్న వ్యక్తిపేరు కోలుబోయన వీర రాఘవులు, రేఖపల్లి గ్రామం, వర రామచంద్రాపురం, మండలం ఇతనికి గతమూడు రోజులక్రితం హైబీపీ రావడం జరిగింది, కోతులుగుట్ట, ఏరియా ఆసుపత్రిలో పరీక్షించినవైద్యులు ఇతనికి స్ట్రోక్ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి అర్జెంటుగా మెరుగైన వైద్యంకోసం,పెద్ద హాస్పిటల్లో జాయిన్ చేయాలని చెప్పారని స్తోమత లేకపోవడంతో,భద్రాచలం,కిమ్స్ కి తీసుకు వెళ్లడం జరిగిందని,అక్కడ పరీక్షించిన వైద్యులు ఇంకామెరుగైన వైద్యం కోసం వేరేచోటకు తీసుకువెళ్లాలని సూచించడం జరిగిందని వివరించారు. ప్రస్తుతంరాజమండ్రి సాయి హాస్పిటల్ లో ఉన్నాడని,వైద్య ఖర్చులు లక్షల్లో అవుతాయని డాక్టర్లు చెప్పడం జరిగిందని కన్నీటి పర్యవంతం మయ్యారు. వీరునిరు పేద కుటుంబానికి సంబంధించిన వారు కూలీ చేసుకుంటేనే తినే పరిస్థితి?రెక్కాడితేకానీ,డొక్కా నిండని స్థితిలో సరైన వైద్యం అందక నా నా ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు మీడియాకు వివరించారు. ఈవార్త చూసినవారు కూడా తమ వంతు సహకారంగా,ఎంతో కొంత ఆర్థిక సహాయం చేసి ఒక నిరుపేదకు ప్రాణభిక్ష పెట్టాలని, కోరుతున్నారు.ఫోన్ పే నెంబర్ వారి అబ్బాయి నెంబర్ 7893467035 ఈ నెంబర్ కి ఆర్థికసహాయం చేసి ఆదుకుంటారనివిజ్ఞప్తిచేస్తున్నారు.

# విద్యార్థుల యోగక్షేమాలు తెలుసుకొని వివరాలు సేకరణ!..





**సోములగూడెం ఆశ్రమ పాఠశాలను సందర్శన!..**
**మాజీ శాసన సభ్యురాలు నాగులపల్లి ధనలక్ష్మి!..**
**వి.ఆర్.పురం వైఎస్ఆర్సీపి మండల కమిటీ!..**

**వి.ఆర్.పురం,జులై 26(ప్రజాజ్యోతి ప్రతినిధి)** వరరామచంద్రా పురం, మండలం సోములగూడెం బాలికలఆశ్రమపాఠశాలలో నిన్న ఫుడ్ పాయిజన్ జరిగి సుమారు 20,మంది పైన విద్యార్థులు అస్వస్థకు గురికావడం జరిగినది, వారి యోగక్షేమాలు, అడిగి తెలుసుకున్నానని,మాజీ శాసన సభ్యురాలు నాగులపల్లి ధనలక్ష్మి, వివరించారు. ఆదివారం సోమలగూడెం బాలికల ఆశ్రమ పాఠశాలకువెళ్లి విద్యార్థులుతో మాట్లాడి జరిగిన సంఘటన వివరాలు వారి యోగక్షేమాలు తెలుసుకోని, ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, మాట్లాడుతూ, వార్డెన్, ప్రధానోపాధ్యాయుల పై మండిపడ్డారు. విద్యార్థులను తమపిల్లలుగా జాగ్రత్తగా చూసుకోవలసిన బాధ్యత వార్డెన్ హెచ్.ఎం, సంబంధిత టీచర్లపై ఉంటుందని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఊరుకునేది లేదన్నారు.విద్యార్థినీలకు (పిల్లలకు)జరగరానిది ఏదైనాజరిగి ఉండిఉంటే ఎవరు బాధ్యత వహిస్తారని, ప్రశ్నించారు. పాచిపోయిన పప్పుకూరల ను ఎలా పెట్టారని, నిలదీశారు. జరిగిన సంఘటనపై ఉన్నతాధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో వైఎస్ ఆర్సిపి ఆర్టిఐ విభాగం జిల్లా అధ్యక్షులు బొడ్డు సత్యనాంాయణ,చిన్న మట్టపల్లి సర్పంచ్ పెట్టా రామారావు,జిల్లా అధికార ప్రతినిధి చిక్కాల బాలకృష్ణ,ఐ టీ,వింగ్,అధ్యక్షులు ముత్యాల గౌతం,వైస్ మండల ప్రెసిడెంట్ లు వడ్డాణపు చినరాజారావు,బంధం రాజు, ఎస్ టి సెల్ మండల అధ్యక్షులు కోటం జయరాజు,మండల జనరల్ సెక్రటరీ ఆసు లక్ష్మణ్, మాడి ముత్యాలరావు,బిసి సెల్ మండల ప్రెసిడెంట్ ముత్యాల రాంబాబు,యూత్ మండల ప్రెసిడెంట్ కడుపు బాలు,ఎస్సీ సెల్ నాయకులు చీమల కాంతారావు,కడుపు సిద్దు కార్యకర్తలు సోడి రాజబాబు, పెట్టా రాజు కోట్ల సత్యనారా యణ వివిధ హోదాల కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సోములగూడెం హాస్టల్లలో కలుషిత ఆహారంతో విద్యార్థులుకు అస్వస్థత!..

**సోములగూడెం హాస్టల్ను!..**
**ఆసుపత్రిని సందర్శించిన!..**
**బాలలహక్కులపరిరక్షణ కమిషన్ సభ్యులు ఉండవల్లిగాంధిబాబు!..**



**వి.ఆర్.పురం,జులై26 (ప్రజాజ్యోతి ప్రతినిధి)**ఆహార పదార్థాల నిల్వలు, భోజనతయారీ విధానం, వంటశాల నిర్వహణా లోపాలను సరి చేసుకోవాలని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర, బాలల హక్కుల,పరిరక్షణ కమీ షన్ సభ్యులు ఉండవల్లి గాంధిబాబు, సూచించారు. ఆదివారం, పోలవరం జిల్లా, వరరామచంద్రాపురం, మండలం, సోములగూడెం హాస్టల్లో శనివారం, జరిగిన ఆహార కలుషితం ఘటననేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు ఉండవల్లి గాంధీబాబు ఆదివారం హాస్టల్ను,చింతూరు సామాజిక ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఈఘటనలో సుమారు40 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురికాగా,వారిలో 20 మంది విద్యార్థినులను చింతూరు సామాజిక ఆసుపత్రిలో చేర్పించి మెరుగైన వైద్యచికిత్స అందిస్తున్నారని,వివరించారు. ప్రస్తుతం విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితినిలకడగా ఉందని వైద్యులు తెలిపారని చెప్పారు.సందర్శనలో భాగంగా కమిషన్ సభ్యులు హాస్టల్లో భోజనతయారీ విధానం,ఆహార పదార్థాల నిల్వ,స్టాక్ నిర్వహణ, వంటశాల మరియు ఇతర సంబంధిత అంశాలను క్షుణ్ణంగాపరిశీలించారు.ఈ సందర్భంగా కొన్నిలోపాలను గుర్తించినట్లు తెలిపారు. ఘటనకుసంబంధించిన పూర్తి వివరాలతో సమగ్ర నివేదికను సమర్పించవలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు.అలాగే, విద్యార్థి నులతో కమిషన్ సభ్యులు ముఖాముఖిగా మాట్లాడి,ఘటనకు దారితీసిన కారణాలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్యం,భద్రత మరియు సంక్షేమంవిషయంలో ఎటు వంటి నిర్లక్ష్యానికి తావులేకుండా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఏమైనా లోపాలు ఉంటే పద్దతి మార్చుకోవాలని వివరించారు.

## ఆళ్లగడ్డలో ఘనంగా ప్రగడ కోటయ్య జయంతి వేడుకలు




**నంద్యాల ఆళ్లగడ్డ:=26ప్రజాజ్యోతి** ఆళ్లగడ్డ పట్టణంలోని భద్రావతి భావనారాయణఓస్వామి దేవాలయ సన్నిధిలో ఆదివారం ఉదయంపద్మశాలియ సంఘం అధ్యక్షులు అవ్వారు మల్లికార్జున మూర్తి, కార్యదర్శి భార్గవ రామయ్య, సభ్యుల ఆధ్వర్యంలో చేనేత కార్మికుల అభివృద్ధి కోసం కృషి చేసిన స్వర్గీయ ప్రగడ కోటయ్య 111వ జయంతి ని రాష్ట్ర పండుగగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రగడ కోటయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు నిర్వహించారు రాష్ట్ర చేనేత సంఘం సహాయ కార్యదర్శి బఠ్రెంకల పుల్లయ్య ఆధ్వర్యంలో ఈ ఉత్సవాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా జై మార్కండేయ జై పద్మశాలి సంఘం అంటూ నినాదాలు చేసి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమం తర్వాత సభ్యులందరికీ అల్పాహారం ఏర్పాటు చేశారు. ప్రగడ కోటయ్య గురించి తెలుగు పండిట్ కె.సంజీవ రాయుడు జీవిత చరిత్రను, పోరాటాల ఉద్యమ నాయకుడిగా చేసిన కృషిని వివరించారు. కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ప్రగడ కోటయ్య జయంతి వేడుకను రాష్ట్ర పండుగగా నిర్వహించడం పట్ల నిర్వాహకులు కృతజ్ఞతలు తెలియజేశారు. అంతకుముందు నిర్వాహకులు భద్రావతి బావ నారాయణస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## శ్రీ మహానందీశ్వర స్వామి దేవస్థానం చైర్మన్‌గా నియామకం

-- ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి గారికి నరాల చంద్రమౌళి రెడ్డి గారి కృతజ్ఞతలు



**నంద్యాల శ్రీశైలం:జులై=26** ప్రజాజ్యోతి శ్రీ మహానందీశ్వర స్వామి దేవస్థానం చైర్మన్‌గా తన పేరును ప్రకటించి, ఈ బాధ్యతను అప్పగించినందుకు శ్రీశైలం శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర రెడ్డి గారిని నరాల చంద్రమౌళి రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా తనపై ఉంచిన నమ్మకానికి తగిన విధంగా దేవస్థానం అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పన, ఆధ్యాత్మిక సేవల విస్తరణ కోసం నిబద్ధతతో పనిచేస్తానని శ్రీ నరాల చంద్రమౌళి రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శ్రీ కంచెల శివశంకర్ చౌదరి మాజీ మండల కన్వీనర్ శ్రీ ఉల్లి మధు అలాగే పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని నూతన చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## జిల్లావ్యాప్తంగా పోలీస్ స్టేషన్ ల పరిధిలోని రౌడీషీటర్లకు,నేరచరిత్ర కలిగిన వారికి కౌన్సిలింగ్ నిర్వహించిన పోలీసు అధికారులు

నేర ప్రవృత్తికి స్వస్తి పలికి సమాజంలో మంచి పౌరులుగా మెలగాలి...



**నంద్యాల:జులై=26** ప్రజాజ్యోతి నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్ ఆదేశాలమేరకు జిల్లాలో నేరనియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు వారి పోలీస్ స్టేషన్ల పరిధిలో నివసిస్తున్న రౌడీ షీటర్లకు ,నేరచరిత్ర గలవారికి ,చెడు నడత కలిగిన వ్యక్తులకు సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతరం ప్రస్తుతం వారు జీవిస్తున్న విధానం, జీవనోపాధికి చేస్తున్న వృత్తులపై ఆరా తీశారు. అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్న రాదని మీపై నిరంతరం నిఘా ఉంటుందని, పోలీసుల మాటలను వినకుండా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే పీడీ యాక్ట్, బైండోవర్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ అధికారులు హెచ్చరించారు.

## త్రాగునీటి ట్యాంకర్ ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే బీవీ



**ఎమ్మిగనూరు, జులై 26(ప్రజా జ్యోతి ):** స్థానిక పట్టణం లో 23 వ వార్డు లో త్రాగునీటి ట్యాంకర్ ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే బీవీ బీవి జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు 23 వార్డులో త్రాగునీటి సమస్య ఉన్న కారణంగా పైప్లైన్ సమస్య కారణంగా ట్యాంకర్ల ద్వారా కాలనీవాసులకు త్రాగు నీరు అందించారు. కాలనీవాసులు ఎమ్మెల్యే కి వార్డ్ చార్జ్ ఇంచార్జ్ మహబూబ్ బాషా కు, మున్సిపల్ సిబ్బందికి, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్లు విశ్వనాథ్ విశ్వనాథ్, బత్తిన సురేష్, భీమన్న తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల పోరాట ఫలితమే కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా

డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ జులై 26 (ప్రజా జ్యోతి)** కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను రాజీనామా చేయించే వరకు నిరంతరంగా పోరాడిన ప్రతి విద్యార్థికి యువతి యువకులకు ప్రజాస్వామ్య శక్తులకు జేజేలు తెలియజేస్తున్నామని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని తెలిపారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ.... ఇది విద్యార్థుల ఐక్యత సాధించిన చారిత్మక విజయం సంఘటిత విద్యార్థి యువకుల శక్తి ముందు ఏపాలకుడు గొప్పవాడు కాదని ఈ పోరాటం మరోసారి నిరూపించింది గత రెండు నెలలుగా కొనసాగిన విద్యార్థుల ఉద్యమం నరేంద్ర మోడీ ప్రభుత్వ అహంకార కోటను కదిలించింది ఈ పోరాటంలో విద్యార్థులతో కలిసి నిలిచిన అన్ని ప్రజాస్వామ్య ప్రగతిశీల విద్యార్థి యువజన ప్రజాసంఘాలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు ముఖ్యంగా దేశవ్యాప్తంగా విద్యార్థి ఆగ్రహాన్ని శాంతియుతమైన శక్తివంతమైన ప్రజాస్వామ్య ఉద్యమముగా మలచడంలో కీలక పాత్ర పోషించిన సి జె పి తో పాటు అన్ని ప్రకటశీలా విద్యార్థి సంఘాల నాయకత్వాన్ని అభినందిస్తుంది ఈ విజయం కేవలం ఒక మంత్రి రాజీనామాతో ముగిసే విజయం కాదు భారత విద్య వ్యవస్థలలో సమూల సంస్కరణల కోసం కొనసాగుతున్న పోరాటంలో ఇది ఒక ముఖ్యమైన మైలురాయి భారత విద్యారంగాన్ని పట్టిపీడుస్తున్న వ్యవస్థ గత సంక్షోభం పూర్తిగా తొలగే వరకు మా పోరాటం వివిధ రూపాల్లో కొనసాగుతుంది 20 మందికి పైగా విద్యార్థుల ప్రాణాలు బలికొన్న నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ను వెంటనే రద్దు చేయాలి విద్యార్థి వ్యతిరేక విధానాలకు చట్టబద్ధత కల్పిస్తున్న జాతీయ విద్యా విధానం 2020 ను ఉపసంహరించుకోవాలి పరీక్షల అక్రమాలు వైఫల్యాల వల్ల నష్టపోయిన విద్యార్థులకు వారి కుటుంబాలకు సంపూర్ణ న్యాయం జరగాలి దేశంలోనే ప్రతి విద్యార్థికి సమానమైన న్యాయబద్ధమైన సమగ్ర విద్య అందే వరకు మా ప్రతిఘటన ఆగదు నీట్ పరీక్షలలో జరిగిన అక్రమాలకు వ్యతిరేకంగా మొదటిసారిగా ఉద్యమాన్ని ప్రారంభించిన సంఘాలలో ఎస్ఎఫ్ఐ ఒకటి గత 15 ఏళ్లకు పైగా ఎన్ ఈ పి 2020 వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా నిరంతర పోరాటం చేస్తుంది గత రెండు నెలలుగా నీట్ ప్రశ్నపత్రం లీక్ వైఫల్యాలు శాంతియుత నిరసనలపై ప్రభుత్వ నిర్బంధ చర్యలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా విద్యార్థులను సమీకరిస్తూ ఉద్యమాన్ని ముందుండి నడిపించింది రాబోయే రోజుల్లో దేశవ్యాప్తంగా విద్యార్థులను మరింత విస్తృతంగా సమీకరించి మా డిమాండ్ల సాధన కోసం మరింత ఉపుతమైన ఉద్యమాలను చేపడతాం . ఈ పోరాటంలో తరాల మధ్య ఉన్న అంతరాలను చెరిపేస్తూ విద్యార్థులు యువత ప్రజలు చూపిన ఐక్యత అంకితభావం దర్శసహసాలకు విద్యార్థి యువజన సంఘాలకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తుంది ఇప్పుడే ఈ పోరాటం మొదలైంది ఉండండి మరింత పెద్ద పోరాటం భవిష్యత్తులో చేపడతామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే మస్తాన్ షరీఫ్ ఎస్ కే ఆదిల్ రూరల్ కార్యదర్శి ముడమాల ఓబుల్ రెడ్డి పట్టణ ఉపాధ్యక్షులు సుధాకర్ యువరాజ్ రవికుమార్ సహాయ కార్యదర్శులు ప్రసాద్ రెడ్డి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్సీ పై ముఖ్యమంత్రి స్పందించాలి

- యుటిఎఫ్ మధ్యంతర కౌన్సిల్ డిమాండ్




**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ జులై 26 (ప్రజా జ్యోతి)**ఠఉద్యోగ, ఉపాధ్యాయుల ఆర్థిక సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి చొరవ చూపాలని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబు లు డిమాండ్ చేశారు. ఆదివారం ఉదయం కడప యుటిఎఫ్ భవన్ నందు జరిగిన ఆ సంఘ జిల్లా మధ్యంతర కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఒకవైపు ముఖ్యమంత్రి చెబుతూనే మరోవైపు సమస్యలు పరిష్కరించడంలో సాచివేత ధోరణి ప్రదర్శించడం సబబు కాదన్నారు. ఇటీవల మంత్రులతో జరిగిన చర్చల్లో పురోగతి కనిపించడం లేదని, ముఖ్యమంత్రి స్వయంగా ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలతో మాట్లాడి సమస్యలు పరిష్కరించాలని వారు కోరారు. పిఆర్సీ కమిటీ వేయడంతో, పాటు 29% మధ్యంతర భృతి, పెండింగ్లో ఉన్న ఐదు డిఏల చెల్లింపు, సంపాదిత సెలవుల మంజూరు తదితర సమస్యలను పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తే భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకుంటుందని వారు తెలిపారు. విద్యా రంగ, ఉపాధ్యాయుల పలు సమస్యలు అపరిస్కృతంగా ఉన్నాయన్నారు. 2025 సంవత్సరములో బదిలీ కాబడిన కొందరు ఉపాధ్యాయులు రిలీవర్ లేని కారణంగా పాత పాఠశాలలోనే కొనసాగుతున్నారని, వారిని రిలీవ్ చేసి వారు కోరుకున్న స్థానాలకు పంపాలన్నారు. జిల్లాల పునర్విభజన నేపథ్యంలో నాన్ లోకల్ కేటగిరీలో సెలెక్ట్ అయి సొంత జిల్లాలోకి వెళ్లాలనుకున్న వారికి అంతర్ జిల్లా సాధారణ బదిలీలు నిర్వహించి సొంత జిల్లాలకు వెళ్లే అవకాశం కల్పించాలని కోరారు. 2010కి ముందు నియమితులైన ఉపాధ్యాయులను టెట్ పరీక్ష నుండి మినహాయింపు ఇవ్వాలని, అందుకు రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని కేంద్ర ప్రభుత్వంతో చర్చించి విద్యా హక్కు చట్టం 23 (1) కి సవరణ చేయాలన్నారు. చట్ట సవరణ చేసే వరకు ఉపాధ్యాయులకు ప్రత్యేక టెట్ పరీక్షలను ఆఫ్ లైన్ విధానంలో నిర్వహించాలని కోరారు. గత ఏడాది ఉన్నత పాఠశాలలుగా ఉన్నతీకరించబడిన పాఠశాలలకు పలుచోట్ల తగినంత స్థలము లేక, తరగతి గదులు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నార న్నారు. అలాంటి పాఠశాలలకు తగినంత స్థలము ఏర్పాటు చేయడంతో పాటు, అదనపు తరగతి గదుల నిర్మాణము చేపట్టాలన్నారు. సమగ్ర శిక్ష, కస్తూర్బా లలో కాంట్రాక్టు ఉద్యోగులుగా పనిచేస్తున్న ఉపాధ్యాయినీలు, సిఆర్ఎంటి, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, ఎంఐఎస్ కోఆర్డినేటర్లకు మరియు ఇతర సిబ్బందికి మినిమం టైం స్కేల్ అమలు చేయాలని, ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడంతో పాటు దశలవారీగా వారిని రెగ్యులర్ చేయాలని కోరారు. సుదీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న మెడికల్ రీయంబర్స్మెంట్ బిల్లులను త్వరిత గతిన మంజూరు చేసి, నగదు చెల్లింపులకు చర్యలు తీసుకోవాలని కోరారు. నాలుగు సంవత్సరాలుగా చెల్లింపులకు నోచుకోక పెండింగ్లో ఉన్న సరెండర్ లీవ్ బిల్లులను చెల్లించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. పాఠశాల గ్రాంట్లను గత సంవత్సరం 50 శాతం మాత్రమే విడుదల చేశారని, ఈ సంవత్సరమైనా పూర్తిస్థాయిలో పాఠశాల అభివృద్ధి నిధులను మంజూరు చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. మనబడి మన భవిష్యత్తు (నాడు-నేడు) లో భాగంగా గత ప్రభుత్వ హయాంలో అసంపూర్తిగా మిగిలిపోయిన తరగతి గదులను పూర్తిచేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొని రావాలన్నారు. కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు ఎన్.నాగార్జున రెడ్డి, సహాధ్యక్షులు వై.రవికుమార్, డి.సుజాత రాణి, ట్రెజరర్ కె.నరసింహారావు, జిల్లా కార్యదర్శులు ఎ.శ్రీనివాసులు, సి.వి.రమణ, ఎస్.ఏజాస్ అహ్మద్, జె.వి.సుబ్బారెడ్డి, డి.సుబ్బారావు, జి.గోపీనాథ్, ఎన్.కంబగిరి, కె.మురళీకృష్ణ, ఎ.డి.దేవదత్తం, కె.సుధాకర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డి.కృష్ణారెడ్డి ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎం.ప్రభాకర్ సిపిఎస్ జిల్లా కన్వీనర్ ఎన్.పవన్ కుమార్, అన్ని మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసులపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పులి సంతోష్ కుమార్ డిమాండ్





**ఎటపాక, జూలై 26 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండలం కొత్తూరునారాయణపురం గ్రామానికి చెందిన ఆదివాసీలు గత 15 ఏళ్లుగా సాగు చేస్తున్న భూమిలో పండించిన పత్తి పంటను కొందరు ట్రాక్టర్లతో దున్నివేయడంతో పాటు, అడ్డుకున్న ఆదివాసి రైతులపై కర్రలు, ఇనుప రాడ్లతో దాడి చేయడం అమానుషమని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పులి సంతోష్ కుమార్ తీవ్రంగా ఖండించారు. ఆదివారం భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను గిరిజన సంఘం జిల్లా నాయకులు, ఆదివాసి న్యాయవాది మడివి రవితేజ పరామర్శించారు. అనంతరం ఎటపాక పోలీసులను కలిసి ఘటన వివరాలను తెలియజేసి, దాడికి పాల్పడిన వారిపై హత్యాయత్నం సహా తగిన క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఆదివాసుల హక్కులను పరిరక్షించే చట్టాలను ప్రభుత్వాలు సమర్థంగా అమలు చేయకపోవడం వల్లే ఇటువంటి ఘటనలు జరుగుతున్నాయని పులి సంతోష్ కుమార్ పేర్కొన్నారు. ఆదివాసులు సాగు చేస్తున్న భూములకు పట్టాలు మంజూరు చేసి, వారి భూములకు పూర్తి రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కాకా అర్జున్ దొర, సోంది రామారావు, ఇర్పా అజయ్, ఇర్పా సత్యం, పూనెం వెంకట్రావు, సవలం రాము, నక్క సూరిబాబు, బుద్దుల భద్రయ్య, భీష్మారావు, కురుస ముత్తయ్య, మాటూరి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఏఎస్పీ రాష్ట్ర మహాసభల తీర్మానాలపై ప్రభుత్వ స్పందన



**ఎటపాక, జూలై 26 (ప్రజాజ్యోతి):** ఆదివాసీ సంక్షేమ పరిషత్ (ఏఎస్పీ) రాష్ట్ర మహాసభల్లో ఆమోదించిన కీలక తీర్మానాలపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని ఏఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను తెలిపారు. ఆదివారం ఎటపాకలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ వివరాలను వెల్లడించారు.మహాసభల్లో జీవో నెంబర్ 3కు ప్రత్యామ్నాయ చట్టం తీసుకురావడం, 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయడం, సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసులో ప్రభుత్వం తరపున బలమైన వాదనలు వినిపించడం, ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసి భూములను ఆక్రమిస్తున్న గిరిజనేతరులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం, పెసా చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయడం, ఐటీడీఏ పాఠశాలల్లో రేషనలైజేషన్ పేరుతో తరగతులు లేదా పాఠశాలలు తగ్గించకుండా చూడడం, అక్రమ మైనింగ్‌ను అరికట్టడం, శ్రీకాకుళం జిల్లా మొళియపుట్ కేంద్రంగా కొత్త ఐటీడీఏ ఏర్పాటు చేయడం, ఏజెన్సీ ప్రాంతాల్లో రహదారులు, తాగునీటి వంటి మౌలిక వసతులు కల్పించడం తదితర అంశాలపై తీర్మానాలు చేసి ప్రభుత్వానికి సమర్పించినట్లు తెలిపారు. ఈ వినతిపత్రంపై స్పందించిన ప్రభుత్వం గిరిజన సంక్షేమ శాఖ జాయింట్ సెక్రటరీ కె. రాధికా మంజరి జారీ చేసిన మెమో (నెం.3323432/ఎల్.టి.ఆర్-ఏ1/2026, తేదీ: 14-07-2026) ద్వారా అంశాలను సమగ్రంగా పరిశీలించి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్, పోలవరం జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేసినట్లు కుంజా శ్రీను తెలిపారు. ప్రభుత్వ స్పందనను స్వాగతిస్తున్నామని, అయితే అధికారులు కేవలం ఉత్తర్వులతోనే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో వెంటనే విచారణ చేపట్టి ఆదివాసి సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు. నిర్లక్ష్యం కొనసాగితే ఆదివాసి, ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలతో కలిసి ఏఎస్పీ ఆధ్వర్యంలో ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఎస్పీ నాయకులు వెంకటేష్, ఈశ్వరమ్మ, సావిత్రి, రాంబాబు, ఆదివాసి మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రసధుని సాహితీ పురస్కారం అందుకోవటం ఎంతో ఆనందం

**పురస్కార స్వీకర్త ఆచార్య అప్పాజోస్యుల సత్యనారాయణ.**



**పాలకొల్లు. ప్రజా జ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. జులై 26.** పెద్దిభోట్ల బ్రహ్మయ్య స్మారక రసధుని సాహితీ పురస్కారం అందుకోవడం తనకు ఎంతో ఆనందంగా ఉందని ప్రకాశం జిల్లా చీరాల వాస్తవ్యులు సీనియర్ ప్రొఫెసర్ రసామృత కావ్య రచయిత బహుముఖ ప్రజ్ఞాశాలి ఆచార్య అప్పాజోస్యుల సత్యనారాయణ అన్నారు. స్థానిక రసధుని సాహితీ సంస్థ ప్రతీ ఏటా ఇస్తున్న పెద్దభట్ల బ్రహ్మయ్య స్మారక సాహితీ పురస్కారాన్ని ముఖ్య అతిధులు, రసధుని అధ్యక్ష కార్యదర్శులు కార్యవర్గ సభ్యులు సంయుక్తంగా ఆదివారం పాలకొల్లు లయన్స్ క్లబ్ ఫంక్షన్ హాల్ నందు జరిపిన సాహితీ పురస్కార సభలో ఆచార్య అప్పాజోస్యులను ఘనంగా సన్మానించి అందచేశారు. ఈ సందర్భంగా అప్పాజోస్యుల మాట్లాడుతూ సాహితీ పురస్కారం ఎలా చేస్తున్నారు, ఏమి ఇస్తున్నారు, అనేది ప్రధానం కాదని ఇస్తున్న సాహితీ సంస్థ యొక్క గొప్పతనం ఏమిటనేది ప్రధానమని అన్నారు. రసధుని సాహితీ సంస్థ 1997 నుండి చాహితీ పురస్కారాలు అందజేస్తున్న గుంటూరు శేషేంద్రశర్మ శేషేంద్ర శర్మ కొౖరపాటి శ్రీరామమూర్తి మల్లంపల్లి శరభేశ్వర శర్మ నాయని కృష్ణకుమారి కాలలీపట్నం రామారావు వంటి సాహితీ ప్రముఖులకు పురస్కారాలు అందజేసిన రసధుని సాహిత్య సంస్థ ఈ ఏడాది తనకు అందించనున్నట్లు అధ్యక్షులు తనకు సమాచారం ఇచ్చారన్నారు. తన మిత్రులు పాలకొల్లు రసదునికి చిరకాల పరిచయస్థులు రెంటాల శ్రీ వెంకటేశ్వర రావు రసధుని సాహితీ చరిత్రను గొప్పతనాన్ని వివరించడంతో ఈ పురస్కారాన్ని అందుకోవడానికి సంతోషంగా అంగీకరించాన ని తెలిపారు. రసధుని నిర్వాహకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తొలుత సభా కార్యక్రమానికి విచ్చేసిన అతిధులకు ప్రధాన కార్యదర్శి యర్రంశెట్టి వెంకటరత్నం వేదిక పైకి స్వాగతించారు. సభకు అధ్యక్షత వహించిన రసధుని అధ్యక్షులు కొట్టి భాస్కరరావు మాట్లాడుతూ 1997నుండి ఇప్పటి వరకు 22 మంది ప్రముఖ సాహితీ వేత్తలకు రసధుని సాహితీ పురస్కారాన్ని అందించామని, ఈ అవార్డుకి సాహిత్యం సంగీతం రంగస్థలం విద్య అన్ని రంగాలలో బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన ఆచార్య అప్పాజోస్యుల సత్యనారాయణ గ అన్నివిధాలా అర్హులని భావించి ఎంపిక చేసామన్నారు. ముఖ్య అతిధులుగా హాజరైన ప్రముఖ సాహిత్య విమర్శకులు రెంటాల శ్రీవేంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆచార్య అప్పాజోస్యుల సత్యనారాయణ తన అజో -విభో -కందాళం ఫౌండేషన్ సేవలలో భాగంగా ఎందరో తెలుగు ప్రతిభావంతులను గుర్తించి, అభినందించి, పురస్కారాలతో ఘనంగా సన్మానించారనీ, కొత్త నాటకాలు వ్రాయించి, ముద్రించి, ప్రదర్శనలు చేయిస్తూ నాటకరంగ వికాసానికి కోట్లాది రూపాయలు వ్యయం చేస్తూ ఎనలేని కృషి చేస్తున్నారని కొనియాడారు. ప్రముఖ కవి మధునాపంతుల సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ అప్పాజోస్యుల ప్రకాశం జిల్లా చీరాలలో పుట్టి అమెరికాలోని విస్కాన్సన్ యూనివర్సిటీలో, న్యూజెర్సీలోని స్టీవెన్స్ యూనివర్సిటీలో శాస్త్రవేత్తగా, బోధనాచార్యుడిగా పనిచేసి విశేష సేవలు అందించారన్నారు. తన ప్రతిభా పాటవాలతో స్టీవెన్ యూనివర్సిటీ పాలకమండలిలో సభ్యుడిగా స్థానం పొందడం చాలా గొప్ప విషయమని తెలిపారు. సంస్కృతాంధ్ర పండితులు కందుకూరి రామకృష్ణ సూర్యనారాయణ మాట్లాడుతూ అప్పాజోస్యుల సత్యనారాయణ దివాకరవృత్త తారావళి, పావకవృత్త తారావళి వంటి సప్తవృత్త తారావళులు అనే లఘుపద్య కృతులు, సుగుణాద్య శతకం, మన చాటుపద్య సంపద, ఆపరోక్షానుభూతి పద్యానువాదం వంటి అద్భుత రసామృత కావ్యాలను రచించారని తెలిపారు. తెలుగు భాష గొప్పతనాన్ని భవిష్యత్ తరాలకు కృషి అందించడానికి కృషి చేస్తున్న అప్పాజోస్యుల అభినందనీయుల న్నారు గౌరవ అధ్యక్షులు పెద్దిబొట్ల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తన తండ్రి పేరిట నెలకొల్పిన ఈ సాహితీ పురస్కారాన్ని జీవితంలో ఎన్నెన్నో పురస్కారాలు అందుకున్న అప్పాజోస్యుల సత్యనారాయణకు అందించడం తనకెంతో ఆనందదాయకమని అన్నారు. సభలో పాల్గొన్న ముఖ్య అతిధుల్ని చల్లా అన్నపూర్ణేశ్వరరావు, కోలాటి పెద్దిరాజు సభకు పరిచయం చేయగా, మామిడిశెట్టి శ్రీనివాసరావు పురస్కార స్వీకర్త అప్పాజోస్యుల సత్యనారాయణను సభకు పరిచయం చేసారు. అతిధులను సభలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఉన్నమట్ల కబర్ధి, ముచ్చర్ల వెంకట సత్య నారాయణ, వంగా నరసింహారావు,చేగొండి సత్యనారాయణ మూర్తి, వి.వి.యస్.యన్ రాజు గడ్డం లక్ష్మీనారాయణ, ర్యాలి విష్ణుమూర్తి, చిప్పాడ వామణమూర్తి, గొర్తి సుబ్రహ్మణ్య శాస్త్రి, కొట్టి రామం, గుడాల హరిబాబు, బ్యాంక్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ జిల్లా శాలివాహన సంఘ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**అధ్యక్షులుగా టిల్లపూడి నాగేశ్వరావు, కార్యదర్శిగా ఉబ్బిశెట్టి నారాయణరావు**

**శంఖవరం: జులై 26, (ప్రజా జ్యోతి న్యూస్)**కాకినాడ జిల్లా శాలివాహన సంఘ ఎన్నికలు ఆదివారం జగన్నాధపురం చిన్న మార్కెట్ సమీపంలోని శాలివాహన కమ్యూనిటీ హాల్ నందు ఘనంగా జరిగాయి. ఈ ఎన్నికలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాలివాహన సంఘ డైరెక్టర్ భీమాబత్తుల సత్యనారాయణ ఎన్నికల అధికారిగా వ్యవహరించి సజావుగా ఎన్నికల ప్రక్రియను నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన శాలివాహన కుల బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ ఎన్నికల్లో జిల్లా అధ్యక్షులుగా టిల్లపూడి నాగేశ్వరావు, కార్యదర్శిగా ఉబ్బిశెట్టి నారాయణరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా నక్కా శ్రీనివాసరావు, కోటిపల్లి సుబ్బారావు, వానపల్లి వెంకట రమణలు, జాయింట్ సెక్రెటరీలుగా అకేటి రాంబాబు, దేవగుప్తపు గణేష్, బిల్లకుర్తి శివాజీలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కమిటీ సభ్యులు బాధ్యతలు చేపట్టిన వెంటనే సంఘ అభివృద్ధికి, కుల సంక్షేమానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమానికి పసలపూడి ప్రసాదరావు, చంద్రశేఖర్, దుర్గాప్రసాద్, దాలిపర్తి శ్రీనివాసరావు, కొత్తూరు బాబురావు, అమలాపురం సత్యనారాయణ తదితరులు విశేష సహాయ సహకారాలు అందించారు. గౌరవ సంఘ నాయకులు వెల్ల పాపారావు, ఖండవల్లి వీరభద్రం, టిల్లపూడి విశ్వనాథం, కృష్ణ నమశ్శివాయ, దాలిపర్తి ప్రకాష్ లను నూతన కమిటీ సభ్యులు





ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడిన పూర్వ కమిటీ సభ్యులు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా సంఘం చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. కుల బంధువుల ఐక్యతతోనే సంఘం బలోపేతమైందని, నూతన కమిటీ మరింత ఉత్సాహంగా పని చేసి కులానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం నుండి బీసీ సంక్షేమ పథకాలు సక్రమంగా అమలయ్యేలా పోరాడాలని, విద్యార్థులకు స్కాలం`షిప్‌లు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు.నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు టిల్లపూడి నాగేశ్వరావు మాట్లాడుతూ పెద్దల ఆశీర్వాదంతో, కుల బంధువుల సహకారంతో సంఘాన్ని రాష్ట్రంలోనే నంబర్ వన్‌గా నిలుపుతామని అన్నారు. ప్రతి మండలంలో శాలివాహన భవన నిర్మాణానికి కృషి చేస్తామని, పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం, వైద్య సహాయం అందించే కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. కార్యదర్శి ఉబ్బిశెట్టి నారాయణరావు మాట్లాడుతూ యువతను ముందుకు తీసుకువచ్చి సంఘ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేస్తామని, ప్రతి గ్రామంలో కమిటీలను ఏర్పాటు చేసి కుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు. కార్యక్రమానంతరం అందరూ కలిసి భోజనాలు చేస్తూ ఒకరికొకరు పరిచయాలు చేసుకుని సోదరభావాన్ని చాటుకున్నారు

# బూత్ లెవెల్ ఏజెంట్లను పేరుపేరున అబినందించిన కాటసాని రామిరెడ్డి

**బనగానపల్లె :జులై=26 ప్రజాజ్యోతి** బనగానపల్లె పట్టణం వైఎస్సార్సీపీ కార్యాలయం నందు యస్ ఐఆర్ డ్రాఫ్ట్ రోల్ పక్రియ పై బనగానపల్లె, అవుకు మండలాల వైఎస్సార్సీపీ బూత్ లెవెల్ ఏజెంట్ల సమీక్షా సమావేశాన్ని నిర్వహించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ,అవుకు మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి యస్ ఐ ఆర్ పక్రియలో సమర్థవంతంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నియోజకవర్గ బూత్ లెవెల్ ఏజెంట్ లందరికీ పేరు పేరున కృతజ్ఞతలు తెలిపిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క వైఎస్సార్సీపీ పార్టీ సానుభూతి పరుల ఓటరు నమోదు చేయించండి... నియోజకవర్గంలో స్థానిక సంస్థ ఎన్నికల్లో విజయబావుటా ఎగురవేద్దాం...అందరం కలిసి కట్టుగా పని చేద్దాం.....వైఎస్సార్సీపీ పార్టీ అభివృద్ధికి తోడ్పాటు అందిద్దాం. వైఎస్సార్సీపీ ఏ కార్యక్రమాన్ని అప్పజెప్పిన విజయవంతం చేయాలని పిలుపు నిచ్చిన... మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పాల్గొన్న మండల వైఎస్సార్సీపీ అధ్యక్షుడు సన్నల జనార్ధన్ రెడ్డి,అధికార ప్రతినిధి, సిద్దంరెడ్డి రామ్మోహన్ రెడ్డి, రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి అంబటి రవి రెడ్డి,జిల్లెళ్ళ శంకర్ రెడ్డి,రాష్ట్ర బిసి విభాగం కార్యదర్శి కుమ్మరి సురేష్, బూత్ కమిటీ నియోజకవర్గ అధ్యక్షుడు తల్లం సుబ్రమణ్యం,తోట బుచ్చిరెడ్డి, జిటి వెంకటరామిరెడ్డి, సాయినాథరెడ్డి, పార్థసారథి రెడ్డి,ఎర్రగుడి రామసుబ్బా ఒడ్డి, నందవరం తులసీశ్వర్ రెడ్డి, బండి బ్రహ్మానంద రెడ్డి,కైప ప్రతాప్ రెడ్డి, కైప ప్రతాప్ యాదవ్, పాతపాడు వెంకటేశ్వర రెడ్డి,గోపవరం గోపాల్ రెడ్డి, టంగుటూరు సురేష్ కుమార్ రెడ్డి, హనుమంత రెడ్డి, ఈశ్వర్ కంపమల్ల వెంకటేశ్వర రెడ్డి నాయక్ పెద్దరాజుపాలెం మోహన్, కూరగాయల రహిమాన్,గడ్డం అమీర్, నొస్సం సాంబ శివారెడ్డి, సంజీవ గౌడ్, సుబ్బారాయుడు, హైదర్, మీరసేన్ అబ్బాస్,సూర కిషోర్, వేములపాడు సురేష్, ఎంపిటిసి వెంకట సుబ్బయ్య, దేవుడు, చెర్లాకొత్తూరు చిన్నప రెడ్డి, చెర్లోపల్లి వెంకటేశ్వర్లు,వడ్డే వెంకయ్య,మెట్టుపల్లి మేకల వెంకటేశ్వర రెడ్డి,నర్సిరెడ్డి,గౌండా సుబ్బయ్య,గౌండా కంబగిరి, గౌండా మహబూబ్ బాషా(రోబో), రామతీర్థం సురేష్, జూనుంతల మధుసూదన్ రెడ్డి, కొత్తపేట రమణ, పాపిరెడ్డి సుదర్శన్ రెడ్డి,రామాపురం వెంకట సుబ్బారెడ్డి, బొబ్బల మధు, సంఘపట్నం అంజి, దస్తగిరి, చెన్నం పల్లె సుబ్బారెడ్డి, రామేశ్వర్ రెడ్డి, శివవరం విరూపాక్ష రెడ్డి,సుంకేసుల పార్థ సారధి రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి,చనుగొండ్ల మహేశ్వర్ రెడ్డి, కాశీపురం తిరుమల్లేశ్వర రెడ్డి,సింగనపల్లె భాస్కర్,పుల్లారెడ్డి, తమ్మడపల్లె మధు,సోషల్ మీడియా మండల అధ్యక్షుడు సాధక్ హుస్సేన్, శశి,రామకృష్ణాపురం కురువ నాగేంద్ర, బనగానపల్లె, అవుకు మండలాల బూత్ లెవెల్ ఏజెంట్ లు పాల్గొన్నారు.



## నేడు పీ.జీ.ఆర్.ఎస్--రెవెన్యూ క్లినిక్

**ప్రజల అభిప్రాయాల కోసం ఫీడ్‌బ్యాక్ క్యూఆర్ కోడ్**

**జిల్లా కలెక్టర్ కే దినేష్ కుమార్**






**మారేడుమిల్లి ప్రజాజ్యోతి:** ప్రజా సమస్యల పరిష్కార ప్రక్రియలో పారదర్శకత, జవాబు దారీతనాన్ని మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం సిటిజన్ ఫీడ్‌బ్యాక్ క్యూఆర్ కోడ్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు, పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు. ప్రతి సోమవారం నిర్వహించే పీజీఆర్ఎస్ -రెవెన్యూ క్లినిక్ లో భాగంగా జూలై 27న కూడా ప్రజల నుంచి వినతులు స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. పీజీఆర్ఎస్--మీకోసం ద్వారా సేవలు పొందిన ఫిర్యాదుదారులు క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి తమ అభిప్రాయాలను నేరుగా ప్రభుత్వానికి తెలియ జేయవచ్చన్నారు. ఈ ఫీడ్‌బ్యాక్ ఆధారం గా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. జిల్లా పీజీఆర్ఎస్ నోడల్ అధికారిగా జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్వో) వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. జిల్లాలోని తహసీల్దార్, ఎంపీడీవో లు, ఐటీడీఏ పీజీఆర్ఎస్ హాల్‌లో జిలా కలెక్టరేట్ లో అర్జీలు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. అలాగే 1100 టోల్ ఫ్రీ నంబర్, ద్వారా ఫిర్యాదులు నమోదు చేసుకోవచ్చన్నారు. అలాగే 9552300009 వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 300కు పైగా పౌర సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలు, గ్రీవెన్స్ కేంద్రాల్లో ప్రదర్శించిన క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి ప్రతి ఫిర్యాదుదారు తమ విలువైన ఫీడ్‌బ్యాక్‌ను నమోదు చేయాలని కలెక్టర్ విజ్ఞప్తి చేసారు

## పంచాయతీరాజ్ శాఖలో ఈ .ఈ గా పదోన్నతి పొందిన సాయి చంద్రశేఖర్



**ఎమ్మిగనూరు, జులై 26(ప్రజా జ్యోతి ):** పట్టణంలో మాజీ శాసనసభ్యులు ఎర్రకోట చెన్నకేశవరెడ్డిని, పంచాయతీరాజ్ శాఖలో డి.ఈ. (డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ) హోదా నుంచి ఈ.ఈ. (ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ) గా పదోన్నతి పొంది అనంతపురానికి బదిలీ అయిన ఎమ్మిగనూరు పంచాయతీరాజ్ సబ్ డివిజన్‌కు చెందిన సాయి చంద్రశేఖర్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా చెన్నకేశవరెడ్డి గారికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో చంద్రశేఖర్ సన్మానించారు.చెన్నకేశవ రెడ్డి చంద్రశేఖర్‌కి అభినందనలు తెలిపారు. అనంతరం చెన్నకేశవరెడ్డి మాట్లాడుతూ, తాను ఎమ్మెల్యేగా ప్రజలకు సేవలందించిన కాలంలో సాయి చంద్రశేఖర్ పంచాయతీరాజ్ శాఖలో ఎంతో నిబద్ధతతో విధులు నిర్వహించి అభివృద్ధి కార్యక్రమాల అమలులో విశేష కృషి చేశారని గుర్తు చేసుకున్నారు. ఇప్పుడు ఆయన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా పదోన్నతి పొంది అనంతపురంలో బాధ్యతలు చేపట్టడం ఎంతో ఆనందంగా ఉందని, ఆయన మరింత ఉన్నత స్థానాలకు ఎదిగి ప్రజాసేవలో విశిష్ట సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో మాజీ స్పిన్ట్ స్టేట్ కార్పొరేషన్ చైర్మన్ మాచాని వెంకటేష్ పాల్గొని చెన్నకేశవరెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసి, సాయి చంద్రశేఖర్ కి పదోన్నతి సందర్భంగా అభినందనలు తెలియజేశారు.

## మంత్రి లోకేష్ బాబు చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్వలేక చిప్ ట్రిక్స్ ప్లే చేస్తున్న వైసిపి

**వైసిపి పార్టీ విషపూరిత పార్టీ**

**కులాలు మతాలు అడ్డం పెట్టుకుని విద్వేషాలు రగిలిస్తున్న పార్టీ వైసిపి**

**గాజుల ఖాదర్బాషా**

**తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు**



**రాయచోటి జూలై 26 ప్రజా జ్యోతి** మోసాలు అక్రమాలు భూకబ్జాలు విధ్వాంసము నేరాలు కు కేర్ అఫ్ అడ్రస్ వైసిపి పార్టీ అని గాజుల ఖాదర్ బాషా తీవ్రంగా దుయ్యబట్టారు. ఆదివారం నాడు మంత్రి క్యాంపు కార్యాలయం నందు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైసిపి పార్టీకి ఒక క్రికెట్ టీం మాదిరిగా రాష్ట్ర ప్రజలు 11 సీట్లు ఇచ్చిన ఇంకా సిగ్గు రాలేదని చెప్పారు విద్యాశాఖ మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ బాబు నిరంతర శ్రామికునిగా యువత భవిష్యత్తుమరియు ప్రజల కోసం కష్టపడుతుంటే ఓర్వలేక నిరాధారమైన ఆరోపణలు చేయడం సబబు కాదని తెలిపారు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రత్యేక డీఎస్సీ నిర్వహించి 16347 పోస్టులు నిరుద్యోగులకు భర్తీ చేస్తే చెప్పిన మాట నిలబెట్టుకున్నారని ఎలాగైనా ఏదో ఒక నెపంతో బురద చల్లాలని ఓర్వలేక వైసీపీ నాయకులు పిచ్చి పట్టి డీఎస్సీలో భారీ స్కాం జరిగిందని మాట్లాడటం వారి అవివేకానికి నిదర్శనమని తెలిపారు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని చెప్పి ఏ ఒక్క ఉద్యోగం ఇవ్వక కేవలం న్యూ ఇయర్ క్యాలెండర్ ఆవిష్కరించుకుంటూ నిరుద్యోగ యువతకు మోసం చేయలేదా అని సూటిగా ప్రశ్నించారు ఏ రోజు కూడా విద్యార్థుల భవిష్యత్తు గురించి మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు ఆలోచించ లేదని కేవలం దాచుకోవడం దోచుకోవడం తప్ప నిరుద్యోగులకు న్యాయం చేయలేదని చెప్పారు వైసీపీ పార్టీ ఒక విష వృక్షం అని కుల మతాల మధ్య చిచ్చు పెట్టి పబ్బం గడుపుకునే పార్టీ అని తెలిపారు ఈరోజు లోకేష్ బాబు పనితీరును రాష్ట్ర ప్రజలందరూ ప్రశంసిస్తున్నారని నిరుద్యోగులకు ఉద్యోగాలు తెచ్చేందుకు విదేశాలలో ఉన్న ఎంతో మంది పారిశ్రామికవేత్తలు ను కలిసి పరిశ్రమలు తెచ్చేందుకు కృషి చేస్తుంటే అది కూడా ఓర్వలేని స్థితిలో పిచ్చి పట్టినట్టు మాట్లాడుతున్నారని చెప్పారు.

# ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం అన్నమయ్య జిల్లా నూతన కమిటీ ఎన్నిక






**మదనపల్లి జూలై 26 ప్రజా జ్యోతి** ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం అన్నమయ్య జిల్లా జనరల్ బాడీ సమావేశాలు ఈనెల 24 25 తేదీలలో మదనపల్లి ఎస్టియు కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆవుల శేఖర్ గారు హాజరై నూతన కమిటీని ప్రకటించారు అన్నమయ్య జిల్లా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు జిల్లా అధ్యక్షులుగా సిద్ధిగాళ్ళ శ్రీనివాసులు జిల్లా ప్రధాన కార్యదర్శి తోపు కృష్ణప్పలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు వీరితో పాటు ఉపాధ్యక్షులు గా జి శంకర రెడ్డెప్ప ఉమా సహాయ కార్యదర్శి లు గా ఎల్ మునిరత్నం నాయుడు భాస్కర్ రామమూర్తి కోశాధికారిగా జి నారాయణస్వామి నుంచి ఎన్నుకున్నారు అనంతరం నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసులు కృష్ణప్ప లు మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ కూలీలు సమస్యలకు నిరంతర పోరాటాలు నిర్వహిస్తామని వ్యవసాయ కూలీ వ్యతిరేక విధానాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్నాయని దున్నేవాడికి భూమి కావాలని పేదలకు ఇళ్ల స్థలాలు ఇండ్ల నిర్మాణం భూ సమస్యలు పరిష్కారం కోసం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని ప్రతిష్ట పరచడానికి నిరంతర పోరాటాలు చేస్తామని వారు తెలిపారు.

# పిఠాపురంలో బీజేపీ దీూూల రెండో విడత శిక్షణ వర్క్‌షాప్



**కాకినాడ జిల్లా పిఠాపురం నియోజవర్గం (ప్రజా జ్యోతి) (ప్రతినిధి. బోర శివారెడ్డి)** పిఠాపురం సూర్యరాయ గ్రంథాలయంలో ఆదివారం బీజేపీ బూత్ స్థాయి ఏజెంట్ల రెండో విడత శిక్షణ వర్క్‌షాప్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. పిఠాపురం నియోజకవర్గ ఇన్‌చార్జ్ గండి కొండలరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గొల్లప్రోలు పరిధిలోని 47వ బూత్ నుండి 64వ బూత్ వరకు గల బి. ఎల్ . ఎ-1, బి ఎల్ ఏ -2లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి యార్లగడ్డ రామ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. ఓటర్ల జాబితా సవరణపై దీూలకు కీలక సూచనలు చేశారు. ఆగస్టు నెల ఆఖరు వరకు ఈ శిక్షణా పద్ధతి కొనసాగుతుందని తెలిపారు. ప్రస్తుత ఓటరు జాబితాలో కొత్త పేర్ల చేర్పులు, తొలగింపులు, అభ్యంతరాల కొరకు ఫారం 7 (నియమం 13(2), 26 ప్రకారం), అలాగే కొత్త ఓటర్ల నమోదు కొరకు ఫారం 6 (నియమం 13(1), 26 ప్రకారం) దరఖాస్తులను ఎలా పరిశీలించాలనే అంశాలపై బి. ఎల్ . ఏ లకు పూర్తి అవగాహన కల్పించారు. ప్రతి బూత్‌లోనూ అర్హులైన వారందరికీ ఓటు హక్కు కల్పించేలా లు బాధ్యతగా బి ఎల్ ఏ పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గొల్లప్రోలు బీజేపీ పట్టణ అధ్యక్షుడు చిట్టా మధు, జిల్లా నాయకులు మలిరెడ్డి నారాయణరావు, కర్రి సత్యనారాయణ, బుర్రా సీతారామాంజనేయులు, ప్రధాన కార్యదర్శులు ఆదుమళ్ళ కళ్యాణ్, చీపూరి భాస్కరరావు, కోశాధికారి పెద్దిశెట్టి మహేష్, ఉపాధ్యక్షులు మేడసాని కామరాజు, దొడ్డిపట్ల జితేంద్ర, కిసాన్ మోర్చా నాయకులు వియ్యపు రాములు, బోడకుర్తి వెంకటరమణ, జిల్లా ఓబీసీ నేత కోశెట్టి అడవి రాజు తదితర బీజేపీ నాయకులు, బిఎల్ఎ లు పాల్గొన్నారు.

# యు టి ఎఫ్ టెట్ మెటీరియల్‌లో హిందూ ధర్మాన్ని కించపరిచే అంశాలు వెంటనే తొలగించాలి

**మెటీరియల్ రూపకల్పనలో బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకోవాలి**

**--ఏపీ యుఎస్**




**రాయచోటి జూలై 26 ప్రజా జ్యోతి** ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం అన్నమయ్య జిల్లా శాఖ ముఖ్య కార్యకర్తల సమావేశం ఈరోజు రాయచోటి లోని స్థానిక కార్యాలయం నందు జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి నాగేశ్వరరావు మరియు జిల్లా అధ్యక్షులు ఎం నరసింహులు మాట్లాడుతూ 2026 టెట్ లాంగ్వేజ్--1 తెలుగు మెటీరియల్‌లో హిందూ ధర్మం, హిందూ సంస్కృతి, హిందూ ఇతిహాసాల్లోని మహనీయ మహిళలను కించపరిచే విధంగా ఉన్న అంశాలు తీవ్ర అభ్యంతరకరంగా ఉన్నాయని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఏపీ యుఎస్) పేర్కొంటోంది. ఉపాధ్యాయుల కోసం రూపొందించే టెట్ మెటీరియల్‌లో విద్యా ప్రమాణాలకు బదులుగా ఒక నిర్దిష్ట భావజాలాన్ని ప్రతిబింబించేలా హిందూ విశ్వాసాలు, సంప్రదాయాలు, ఆదర్శ పాత్రలను అవమానించే వ్యాఖ్యలు చోటుచేసుకోవడం అత్యంత బాధాకరం. ఇటువంటి రచనలు హిందూ సమాజం మనోభావాలను తీవ్రంగా గాయపరుస్తాయి. అభ్యంతరకరమైన పేరాగ్రాఫ్‌లను వెంటనే తొలగించి, ఈ అంశంపై యు టి ఎఫ్ ప్రజలకు, ఉపాధ్యాయులకు క్షమాపణ చెప్పాలని ఏపీ యుఎస్ డిమాండ్ చేస్తోంది. జిల్లా సహాధ్యక్షులు జి నాగేంద్రబాబు ఉపాధ్యక్షులు ఆర్ రామాంజనేయరెడ్డి మాట్లాడుతూ అలాగే, పాఠశాల విద్యాశాఖ ఒక ఉన్నతస్థాయి నిపుణుల కమిటీని ఏర్పాటు చేసి మొత్తం టెట్ అధ్యయన మెటీరియల్‌ను సమగ్రంగా సమీక్షించి, హిందూ ధర్మం, హిందూ దేవతలు, హిందూ సంస్కృతిని అవమానించే లేదా మనోభావాలను దెబ్బతీసే అంశాలపై ప్రత్యేక విచారణ జరిపి, బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవడంతో పాటు, భవిష్యత్తులో ఇటువంటి అంశాలు పునరావృతం కాకుండా కఠినమైన మార్గదర్శకాలను రూపొందించాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ప్రభుత్వాన్ని కోరుతోంది. విద్యా మెటీరియల్‌ను ఏ విధమైన సైద్ధాంతిక ప్రచారానికి వేదికగా మార్చకుండా, విద్యా విలువలు, భారతీయ సంస్కృతి, రాజ్యాంగబద్ధమైన బాధ్యతలను పరిరక్షించే విధంగా రూపొందించాలని ఏపీ యుఎస్ అభిప్రాయపడుతోంది. లేనిపక్షంలో ఉపాధ్యాయులు అందరినీ కలుపుకుని, సామాజిక సంస్థలతో కలిసి ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమ కార్యాచరణ చేపట్టాల్సి వస్తుందని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘంఏపీ ఏపీ యుఎస్ హెచ్చరిస్తోంది. ఈ కార్యక్రమంలో నాగేంద్రప్రసాద్ సంబేపల్లి మండలాధ్యక్షుడు వెంకటయ్య ఏపీ యుఎస్ నాయకులు మధుసూదన్ శ్రీనివాసులు

# మంత్రి నిమ్మల పిలుపుకు పెనుమదం ప్రజలు విశేష స్పందన

**స్మశాన వాటిక శ్రమదాన పనులలో మేస్త్రిగా మంత్రి నిమ్మల.**





**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. జూలై 26.** పాలకొల్లు నియోజకవర్గం పరిధిలోని పోడూరు మండలం పెనుమదం లో రూ.80 లక్షలతో చేపడుతున్న స్మశాన వాటిక అభివృద్ధి పనులకు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆదివారం ఉదయం భూమి పూజ చేసి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధికి ప్రజల భాగస్వామ్యమే అసలైన బలం అనే సందేశాన్ని చాటి చెప్పాలన్న ఉద్దేశంతో మంత్రి నిమ్మల పెనుమదం ప్రజలకు స్మశాన వాటిక అభివృద్ధి పనులకు శ్రమదానం లో పాల్గొనవలసినదిగా పిలుపు ఇచ్చారు. మంత్రి నిమ్మల ఇచ్చిన పిలుపుకు గ్రామ ప్రజలు విశేష స్పందన కనబరిచారు. గ్రామంలోని దాదాపు ప్రతి ఇంటి నుంచి ఒక్కొక్కరు స్వచ్ఛందంగా వచ్చి పెద్ద సంఖ్యలో శ్రమదానంలో పాల్గొన్నారు. స్వయంగా గ్రామస్తులతో కలిసి శ్రమదానంలో పాల్గొని మంత్రి నిమ్మల ఆదర్శంగా నిలిచారు. యువత, మహిళలు, రైతులు, పెద్దలు, వివిధ వర్గాలకు చెందిన ప్రజలు ఒకే లక్ష్యంతో భుజం భుజం కలిపి పనులు చేయడం మంత్రి నిమ్మల ఆధ్వర్యంలో ప్రజలు శ్రమదానం లో పాల్గొనటం గ్రామంలో అరుదైన ఐక్యతకు నిదర్శనంగా నిలిచింది. గతంలో గ్రామాల్లో కనిపించే సామరస్య వాతావరణం, పరస్పర సహకారం నేడు మరోసారి ప్రత్యక్షమైందని పలువురు గ్రామ పెద్దలు పేర్కొన్నారు. శ్రమదాన పనులకు మంత్రి నిమ్మల అన్ని తానై మేస్త్రిగా మారారు. మండుటెండను సైతం లెక్క చేయకుండా గ్రామస్తులతో కలిసి కాంక్రీట్ పనుల్లో ఇసుక, కంకర, సిమెంటు గమేళాలను మోశారు. రోజంతా అందరూ ఉత్సాహంగా పాల్గొనేలా స్ఫూర్తినిచ్చారు. పెనుమదం స్మశాన వాటిక అభివృద్ధికి మెగా, ఓఎన్జీసీ సీఎస్ఆర్ నిధుల నుంచి రూ.80 లక్షలు మంజూరయ్యాయి. ఈ నిధులతో స్మశానవాటికను కేవలం అంత్యక్రియల స్థలంగా కాకుండా పరిశుభ్రమైన, ఆరోగ్యకరంగా, పచ్చదనంతో కూడిన, ఆహ్లాదకరమైన ప్రాంగణంగా తీర్చిదిద్దేలా మంత్రి నిమ్మల ప్రణాళికలు రూపొందించారు. అంతర్గత రహదారులు, పచ్చదనం, తాగునీటి సౌకర్యం, విద్యుత్ దీపాలు, విశ్రాంతి మండపాలు, పారిశుధ్య సదుపాయాలు వంటి మౌలిక వసతులను కల్పించనున్నారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ, స్మశానవాటికలు కూడా గ్రామ గౌరవానికి ప్రతీకలని అన్నారు. ముఖ్యంగా ప్రతి మనిషి పుట్టుక ఎంత చివరి మజిలీ కూడా అంతేనన్నారు . స్మశాన వాటికలు శివుని నివాస స్థలాలనే భావనతో ప్రతి గ్రామంలో పరిశుభ్రమైన, సౌకర్యవంతమైన స్మశానవాటికలు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో చేపట్టే అభివృద్ధి పనులు శాశ్వత ఫలితాలను ఇస్తాయని, పెనుమదం గ్రామ ప్రజలు చూపిన ఐక్యత ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తుందని కొనియాడారు. స్మశానవాటికల అభివృద్ధిపై తనకు ప్రత్యేక దృష్టి ఉందని మంత్రి గుర్తు చేశారు. 2014లో ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో పాలకొల్లు పట్టణంలోని హిందూ స్మశానవాటికను సుందరవనంలా కైలాస వనంగా తీర్చిదిద్దామని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో అదే స్ఫూర్తితో పాలకొల్లు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో స్మశానవాటికల అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. ఇప్పటికే పాలకొల్లు పట్టణంలోని 27వ వార్డు క్రిస్టియన్ బరియల్ గ్రౌండ్ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, అలాగే పెనుమదంతో పాటు దొడ్డిపట్ల, ఆగర్తిపాలెం, చింతపర్రు, పూలపల్లి తదితర గ్రామాల్లో కూడా స్మశానవాటికల ఆధునీకరణ పనులు చేపడుతున్నట్లు వివరించారు. స్మశాన వాటిక అభివృద్ధి శ్రమదాన పనుల్లో గ్రామస్తులంతా ఒక కుటుంబంలా ఏకమై భాగస్వాములు అవ్వడం సంతోషంగా ఉందన్నారు. స్మశాన వాటిక అభివృద్ధిలో దాతలు, ప్రజలు తనకు సహకారం అందించాలన్నారు. మంత్రిగా తనకున్న అవకాశాలను తన కుటుంబాన్ని కాకుండా నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధికి, ప్రజలకు అవసరమైన మౌలిక సౌకర్యాలు కల్పించేందుకు సిఎస్ఆర్ నిధులను తీసుకు వచ్చేలా కృషి చేస్తున్నానని మంత్రి నిమ్మల తెలిపారు. శ్రమదానంలో పాల్గొన్న గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామ ప్రయోజనం కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయడం సంతోషంగా అనిపించిందని తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం పెరిగితే గ్రామాల రూపురేఖలు పూర్తిగా మారతాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్ ఛార్జ్ గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు నీటి సంఘం అధ్యక్షులు దేవరపు దొరబాబు సొసైటీ అధ్యక్షులు తంగెళ్ల పురుషోత్తం ఎంపీటీసీ మానేపల్లి శ్రీధర్ మాజీ సర్పంచ్ తానేటి బాబురావు, టీడీపీ నాయకులు దేవరపు వీరరాఘవులు కొల్లు రామారావు బి శ్యాంబాబు పాలా నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


# భక్తిశ్రద్ధలతో దుర్గాడ రామలింగేశ్వర స్వామి వారి సహస్ర ఘటాభిషేకం 50వ స్వర్ణోత్సవాల వేళ 11 వేల బిందెలతో అరుదైన ఘట్టం!

**:కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం (ప్రజా జ్యోతి) (ప్రతినిధి బోర శివారెడ్డి.)** దుర్గాడ గ్రామంలో వెలిసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో శని, ఆదివారాల్లో అత్యంత వైభవంగా, అరుదైన ఆధ్యాత్మిక ఘట్టం చోటుచేసుకుంది. ప్రతి ఏటా సాంప్రదాయంగా నిర్వహించే ఉత్సవాల్లో భాగంగా ఈ ఏడాది స్వామి వారికి భక్తులు, ఆలయ సేవా సభ్యులు అత్యంత భక్తిశ్రద్ధలతో “సహస్ర ఘటాభిషేకం” నిర్వహించారు.

**గంగమ్మ ఒడిలో రామలింగేశ్వరుడు:**

ఆలయ సాంప్రదాయం ప్రకారం తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం ఆలయంలో రోజంతా ‘ఏకాహం’ భజన కార్యక్రమాలను అత్యంత భక్తిభావంతో నిర్వహించారు. అనంతరం మరుసటి రోజు భీష్మ ద్వాదశిని పురస్కరించుకుని స్వామి వారికి సహస్ర ఘటాభిషేకం అత్యంత వైభవంగా జరిగింది. ఈ అభిషేక మహోత్సవంలో దుర్గాడ గ్రామ ప్రజలతో పాటు పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు, ముఖ్యంగా యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు. స్వామి వారిపై భక్తితో సుమారు 11 వేల బిందెల పవిత్ర జలాలతో శివలింగానికి మహా అభిషేకాన్ని నిర్వహించారు. ఈ అభిషేక సమయంలో ఒక ప్రత్యేకమైన ఏర్పాటు చేశారు. ఆలయ గర్భాలయం నుండి అభిషేక జలాలు ఏమాత్రం బయటకు వెళ్లకుండా ప్రత్యేక ద్వారాలను తాత్కాలికంగా మూసివేశారు. భక్తులందరూ సమర్పించిన జలాలతో గర్భాలయం పూర్తిగా నిండిపోయింది. శివలింగంపై గంగాదేవి పూర్తిగా మునిగేంత వరకు (శివలింగం జలమయం అయ్యేలా) ఈ అభిషేకాన్ని భక్తుల చేతుల మీదుగానే సాగించడం విశేషం. అనంతరం స్వామి వారికి వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య నీరాజన మంత్రపుష్పాలను సమర్పించారు. గర్భాలయంలో నిండిన, స్వామి వారిని తాకిన ఆ పరమ పవిత్ర జలాలను ఆలయ ప్రధాన అర్చకులు చెరుకూరి వీరబాబు, దత్తు సోదరులు మరియు పండిత బృందం ప్రత్యేక పాత్రల్లోకి తీసుకున్నారు. ఆలయ ప్రాంగణంలో వేచి ఉన్న భక్తులందరిపై ఆ తీర్థ జలాలను ప్రోక్షణం (జల్లడం) చేశారు. ఈ పవిత్ర జలాలు తమపై పడటంతో భక్తులు పులకించిపోయారు. అనంతరం భక్తులందరికీ స్వామి వారి తీర్థ ప్రసాదాల వితరణ చేశారు.





**50వ స్వర్ణోత్సవాల ప్రత్యేకత:**

ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, సేవా కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. 1976 లో ఈ దేవాలయ నిర్మాణం జరిగిందని అప్పటి నుండి ప్రతి ఏటా ఈ ఉత్సవాలను నిరంతరాయంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది నాటికి ఆలయ నిర్మాణం జరిగి విజయవంతంగా 50 వసంతాలు పూర్తి చేసుకుంటున్న తరుణంలో.. ఈ “స్వర్ణోత్సవాల” సందర్భంగా మరింత ప్రతిష్టాత్మకంగా, ప్రత్యేక ఏర్పాట్లతో ఈ సహస్ర ఘటాభిషేకాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు. లోకకల్యాణం కోసం, రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని, వ్యవసాయదారులు పండించే పంటలు పచ్చగా ఉండి రైతులందరూ సుభిక్షంగా ఉండాలనే సంకల్పంతో స్వామి వారికి ఈ ప్రత్యేక పూజలు చేసినట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, శివభక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జులై 28న రంపచోడవరం బీజేపీ విస్తృత స్థాయి సమావేశం

**విజయవంతం చేయాలని పిలుపు**



**కూనవరం, జులై 26: ప్రజా జ్యోతి** భారతీయ జనతా పార్టీ పోలవరం జిల్లా ఆధ్వర్యంలో జులై 28న రంపచోడవరంలో నిర్వహించనున్న విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలని పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు కూనవరం మండలంలో మండల అధ్యక్షుడు కరక పవన్ కుమార్ అధ్యక్షతన ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. సమావేశానికి మండల ఇన్‌చార్జి డి.వి.ఎస్. రమణారెడ్డి, సీనియర్ నాయకులు నోముల రామారావు, గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాయం వెంకయ్య తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నోముల రామారావు మాట్లాడుతూ, జులై 28న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్. మాధవ్ రంపచోడవరం పర్యటన సందర్భంగా జరిగే విస్తృత స్థాయి సమావేశానికి మండల, జిల్లా, రాష్ట్ర పదాధికారులు, మోర్చా అధ్యక్షులు, పదాధికారులు, బీఎల్ఏ-2, బూత్ లెవెల్ ఏజెంట్లు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మహిళా మోర్చా అధ్యక్షురాలు సోయం సుధారాణి, బీవీఎస్ నారాయణ, నోముల సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి గేద శ్రీనివాసరావు, సోడే బుచ్చిరాజు, కిసాన్ మోర్చా అధ్యక్షుడు అంగర నటరాజ్, పాయం వెంకన్న బాబు, మండల ప్రధాన కార్యదర్శి సాలాది రాఘవేంద్ర కుమార్తో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గొల్లప్రోలు మున్సిపల్ కార్యాలయంలో ‘పీజీఆర్ఎస్’ కార్యక్రమం

**సమస్యల పరిష్కారానికి అర్జీలు సమర్పించవచ్చు: కమిషనర్ దివిజ సంపతి**

**27. 7. 2026 ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు నిర్వహణ**




**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి) (ప్రతినిధి. బోర శివారెడ్డి)** గొల్లప్రోలు మున్సిపల్ కార్యాలయంలో సోమవారం ప్రజల ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ దివిజ సంపతి ఒక ప్రకటనలో తెలిపారు. కార్యాలయలో ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు తమ సమస్యలపై అధికారులకు నేరుగా అర్జీలు సమర్పించి పరిష్కరించుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమానికి గొల్లప్రోలు మున్సిపాలిటీకి సంబంధించిన అధికారులు అందరూ విధిగా హాజరుకావాలని ఆమె ఆదేశించారు.

**ఆన్‌లైన్‌లోనూ ఫిర్యాదు చేయవచ్చు**

:ప్రత్యక్షంగా ఈ కార్యాలయానికి రాలేని అర్జిదారులు తమ ఫిర్యాదులను ఆన్‌లైన్ ద్వారా కూడా నమోదు చేసుకోవచ్చని కమిషనర్ పేర్కొన్నారు. ఇందుకోసం ప్రభుత్వం కేటాయించిన (మీకోసం ఏపీ గవర్నమెంట్ ఇన్ ) వెబ్‌సైట్‌ను ఉపయోగించుకోవాలని తెలిపారు. గొల్లప్రోలు మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు, అర్జిదారులు ఈ అవకాశాన్ని గమనించి, సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలియజేశారు.

## యునైటెడ్ కాపు సర్వీస్ క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం.



**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. జూలై 26.** యునైటెడ్ కాపు సర్వీస్ క్లబ్ నూతన కమిటీ కార్యవర్గం ఆదివారం స్తానిక అడబాల గార్డెన్ లోప్రమాణ స్వీకారం చేసింది. అధ్యక్షునిగా సంగినీడి రంగారావు,కార్యదర్శిగా గంధం యేసు పాదం, ట్రెజరర్ గా సిరిగినిడి రాము లచే గవర్నర్ పెనుమాక రామ్మోహనరావు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు,కార్యదర్శి,ట్రెజరర్ మాట్లాడుతూ గత 5 సంవత్సరాల గా. క్లబ్ ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఈ సంవత్సరం కూడా విద్య వైద్య సేవ కార్యక్రమాలు చేపడతామని తెలిపారు ఈ కార్యక్రమంలో ముచ్చర్ల సంజయ్,మద్దాల వాసు, రాంప్రసాద్, కామిశెట్టి అయ్యప్ప నాయుడు,పోకల రాము,కటారి నాగేంద్ర,రావూరి అప్పారావు,జక్కంపూడి మదన్,కానూరు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర, జిల్లా స్థాయిలో వైసీపీ లో పదవులు పొందిన వారికి సత్కారం.



**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. జూలై. 21.** పాలకొల్లు నియోజకవర్గం నుండి రాష్ట్ర, జిల్లా స్థాయిలో వైసీపీ లో పదవులు పొందిన వారికి రాష్ట్ర బిసి విభాగం సంయుక్త కార్యధర్శి మామిడి శెట్టి చిట్టి బాబు, వైస్సార్సీపీ జిల్లా ఉపాద్యక్షులు జోగాడ ఉమామహేశ్వరరవు.వైసీపీ చేనేత విభాగం జిల్లా అద్యక్షులు వీరా మల్లికార్జునుడు కలిసి చిరు సత్కారం చేశారు. సత్కారం అందుకున్నవారిలో రాష్ట్ర వైసీపీ వాణిజ్య విభాగం కార్యదర్శి పాలంకి శ్రీను, జిల్లా వైసీపీ యస్. సి. వాభాగం ప్రదాన కార్యదర్శి మోకా నరశింహారావు, వైసిపి జిల్లా వాణిజ్య విభాగం కార్యదర్శి చివటపు నాగేశ్వరావు, రాష్ట్ర వైసీపీ ప్రచార విభాగం కార్యదర్శి రావూరి బుజ్జి ఉన్నారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు వర్దనపు వివేక్, రాపాక నారాయణ, జి. వి. ప్రసాద్, యిర్రంకి స్వామి కొండ పాల్గొన్నారు.

## పాఠశాల స్థాయి నుండి విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు ఉండాలి

**టి.డి.పి పార్టీ ప్రెసిడెంట్ జ్యోతుల నవీన్ కుమా**



**కాకినాడ రూరల్ (ప్రజాజ్యోతి)** విద్యార్థినీ విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే నాయకత్వ లక్షణాలు పెంపొందించుకుని భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడే నాయకులుగా తయారు కావాలని టి.డి.పి పార్టీ ప్రెసిడెంట్ జ్యోతుల నవీన్ కుమార్ తెలిపారు. శనివారం స్థానిక అశోక నగర్ లోని నారాయణ ఇ-టెక్నో అండ్ ఒలింపియాడ్ పాఠశాలలో ఇన్వెస్టిట్యూర్ సెరిమనీ నిర్వహించారు. ముఖ్య అతిథిగా టి.డి.పి పార్టీ ప్రెసిడెంట్ జ్యోతుల నవీన్ కుమార్ విశేష అతిథులుగా ఏజీఎం కె. రాఘవేంద్రరావు, హైస్కూల్ ఆర్. అండ్. డి. హెడ్. పి. రవికుమార్, ప్రైమరీ ఆర్. అండ్. డి. హెడ్ . మోహినీ, హైస్కూల్ జోనల్ కో- ఆర్డినేటర్ సుంకరమూర్తి, ప్రైమరీ జోనల్ కోఆర్డినేటర్ తులసి, ప్రిన్సిపల్ పి.రవికిషోర్, అకడమిక్ డీన్ సునీల్ లైఫ్స్కిల్స్ ట్రెయినర్ పద్మలత, ఈ చాంప్స్ వైస్ .ప్రిన్సిపాల్ యమున, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థులకు విద్యతో పాటు ఎన్నిక విధానాలు, నాయక లక్షణాలు తదితర అంశాలపై అవగాహన ఉండాలని రాఘవేంద్రరావు పేర్కొన్నారు. అనంతరం డ్రాయింగ్ కాంపిటేషన్ నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అంద.వేశారు.

## సోములగూడెం ఘటనపై ఎస్.టీ కమిషన్ చైర్మన్ బొజ్జి రెడ్డి విచారణ!..

**విద్యార్థులను పరామర్శించి అధికారులకు పలుసూచనలు!..**



**వి.ఆర్.పురం. జూలై 26:(ప్రజాజ్యోతి ప్రతినిధి)**సోములగూడెం ఆశ్రమ హాస్టల్లో ఇటీవల జరిగిన ఆహారకలుషిత ఘటన నేపథ్యంలోఆంధ్రప్రదేశ్ ఎస్.టీ కమిషన్ చైర్మన్ చోళ్ల బొజ్జి రెడ్డి, ఆదివారం సామాజిక ఆసుపత్రిని సందర్శించి చికిత్సపొందుతున్న విద్యార్థులను పరామర్శించారు.విద్యార్థులఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్న చైర్మన్ వారికి అందుతున్న వైద్యసేవలపై వివరాలు సేకరించారు. ప్రస్తుతంవిద్యార్థుల ఆరోగ్యపరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు.అనంతరం ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకుని విచారణ నిర్వహించారు.ఆహార కలుషితానికి గలకారణాలపై సమగ్రంగా దర్యాప్తుచేసి, నివేదికను సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా ఆశ్రమ పాఠశాలలు, హాస్టళ్లలో ఆహార నాణ్యత, పరిశుభ్రత, భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని అధికారులకు సూచించారు.విద్యార్థుల ఆరోగ్యం, సంక్షేమం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఇవ్వకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

# లోకకళ్యాణార్థం యాగంటి క్షేత్రానికి జలకళశ పాదయాత్ర

**యాగంటీశ్వరునికి పవిత్ర జలలాతో అభిషేకాలు**

**పెద్దసంఖ్యలో పాల్గొన్న మహిళలు**




**బనగానపల్లె, జులై 26: ప్రజాజ్యోతి** లోక కళ్యాణార్థం బనగానపల్లి పట్టణంలోని శ్రీహట్టి మునిస్వామి దేవస్థానం నుంచి మండలంలోని ప్రముఖ శైవ క్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానం సన్నిధికి మహిళలు పెద్ద సంఖ్యలో తలపై పవిత్ర జల కలశాలతో పాదయాత్రగా వెళ్లి స్వామివారికి అభిషేకం నిర్వహించారు. గీతా ధార్మికమండలి, విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో హట్టిమునిస్వామి దేవస్థానం ప్రధాన అర్చకులు దొంతా వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో సుమారు 20 గ్రామాలకు చెందిన మహిళలు పవిత్ర జలకళాశాలకు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తలపై పెట్టుకుని ఓం నమో భగవతే ఉమామహేశ్వరాయ నామ సంకీర్తనతో పాదయాత్రగా బయలుదేరి 14 కిలోమీటర్ల దూరమంలోని యాగంటి క్షేత్రం చేరుకుని స్వయంభువైన శ్రీ ఉమామహేశ్వరస్వామి వార్లకు అభిషేకం చేశారు. ఈ సందర్భంగా హట్టిమునిస్వామి దేవస్థానం అర్చకుడు, విహెచ్ పి సంఘటనా కార్యదర్శి దొంతా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సమృద్ధిగా వర్షాలు కురిసి దేశం పాడిపంటలతో సుభిక్షంగా ఉండలనే సంకల్పంతో గత 24 ఏళ్లుగా ప్రతి ఏడాది ఆషాఢ మాసంలో ఈ జలకళశ పాదయాత్ర చేపట్టి స్వామివారిని అభిషేకిస్తున్నట్లు తెలిపారు. ఇదిలావుండగా స్వామివార్ల అభిషేకం అనంతరం జలకలశ పాదయాత్రలో పాల్గొన్న మహిళలకు వారి వెంటవచ్చిన కుటుంబ సభ్యులకు క్షేత్రసన్నిధిలోని పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాలరెడ్డి ఆధ్వర్యంలో నడుస్తున్న శ్రీ ఉమామహేశ్వర నిత్యాన్నదాన, రైతుల (రెడ్ల) నిత్యాన్నదాన ,శ్రీ వాసవి నిత్యాన్నదాన సత్రం వారు భోజన వసతి కల్పించారు.

# రాయచోటి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి నాంది పలికిన కూటమి ప్రభుత్వం

**రెండేళ్లలో సంక్షేమం--అభివృద్ధి రంగాల్లో చారిత్రాత్మక ప్రగతి**

**ప్రజల సంక్షేమమే బాధ్యత అభివృద్ధే లక్ష్యం**

**మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



**రాయచోటి, జూలై 26 ప్రజా జ్యోతి** ప్రజలతో కలిసి ప్రజల కోసం ప్రజల అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన విజయ ప్రస్థానంలో భాగంగా రాయచోటి నియోజకవర్గంలో సంక్షేమం, అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి అనేక కార్యక్రమాలను చేపట్టినట్లు ఆయన వెల్లడించారు."సంక్షేమం మా బాధ్యత.. అభివృద్ధి మా లక్ష్యం" అనే నినాదంతో నియోజకవర్గంలోని ప్రతి వర్గం ప్రజల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి తెలిపారు.

**రైతు సంక్షేమానికి పెద్దపీట**

అన్నదాత సుఖీభవ పథకం ద్వారా నియోజకవర్గంలోని 51,013 మంది రైతులు లబ్ధి పొందుతున్నారని, ప్రతి అర్హ రైతు కుటుంబానికి సంవత్సరానికి ?20,000 ఆర్థిక సహాయం అందుతోందని మంత్రి తెలిపారు. రైతు కుటుంబాలకు అండగా నిలుస్తూ వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

**మహిళలకు భరోసా వంటింటి ఖర్చులకు ఉపశమనం**

దీపం పథకం ద్వారా 34,521 కుటుంబాలకు లబ్ధి చేకూరిందని, ఇప్పటివరకు 2,56,359 ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ పథకం కింద 20.49 కోట్ల ఆర్థిక సహాయం అందించామని మంత్రి పేర్కొన్నారు. మహిళా సాధికారతలో భాగంగా 4,900కు పైగా స్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వం బలమైన అండగా నిలుస్తోందన్నారు.

**పేదలు, వృద్ధులు, విద్యార్థులకు సంక్షేమ భరోసా**

37,555 మంది ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లబ్ధిదారులకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని మంత్రి తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పించే తల్లికి వందనం పథకం ద్వారా 76,442 మంది విద్యార్థులు లబ్ధి పొందుతున్నారని పేర్కొన్నారు. పేదల సొంతింటి కలను సాకారం చేసే దిశగా నియోజకవర్గంలో 6,475 గృహాలు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు.

**అభివృద్ధి పనులకు భారీగా నిధులు**

రాయచోటి నియోజకవర్గంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా 395కు పైగా అభివృద్ధి పనులు చేపట్టినట్లు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు.

- జాతీయ రహదారుల అభివృద్ధికి ?151.65 కోట్లు
- గ్రామీణ రహదారుల అభివృద్ధికి ?140 కోట్లు
- రాయచోటి మున్సిపాలిటీలో రోడ్లు, డ్రైన్లు, ఇతర మౌలిక వసతులకు ?38 కోట్లు
- విద్యుత్ మౌలిక వసతుల అభివృద్ధికి ?293 కోట్లు
- ఎంఎస్ యం ఈ పార్క్ అభివృద్ధికి ?4.53 కోట్లు
- స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి ?10.59 కోట్లు

నిధులు కేటాయించి నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.

**తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం**

రాయచోటి నియోజకవర్గ ప్రజల తాగునీటి అవసరాలను తీర్చేందుకు జల్ జీవన్ మిషన్ ద్వారా ?400 కోట్లతో తాగునీటి వసతుల విస్తరణ చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు. అదనంగా 400 నూతన బోర్లు, తాగునీటి మౌలిక వసతుల అభివృద్ధికి ?21 కోట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు.

**విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత**

విద్యా మౌలిక సదుపాయాల బలోపేతానికి ?53.86 కోట్లు కేటాయించామని మంత్రి తెలిపారు. అలాగే నూతన మహాత్మా జ్యోతిబా పూలే బీసీ బాలుర గురుకుల విద్యాలయం మంజూరు చేయడం జరిగిందన్నారు.వైద్య సేవలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు 64 వేల మందికి పైగా ప్రజలకు ఆరోగ్య శిబిరాల ద్వారా వైద్య సేవలు అందించామని తెలిపారు. నూతన క్రిటికల్ కేర్ యూనిట్ మరియు ఆరోగ్య మౌలిక వసతుల అభివృద్ధికి ?29.77 కోట్లు కేటాయించి నట్లు మంత్రి వెల్లడించారు. ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎంఆర్ఎఫ్) ద్వారా బాధిత కుటుంబాలకు ?14.20 కోట్ల ఆర్థిక సహాయం అందించామని మంత్రి తెలిపారు. అన్న క్యాంటీన్ల ద్వారా ?67 లక్షల విలువైన ఉచిత భోజన సేవలు అందించి పేదలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు.

**ఆధ్యాత్మిక, పారిశ్రామిక, మౌలిక వసతుల అభివృద్ధి**

నియోజకవర్గంలోని దేవాలయాల అభివృద్ధికి 26 కోట్లు కేటాయించామని మంత్రి తెలిపారు. యువతకు క్రీడా అవకాశాలను విస్తరించేందుకు స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి నిధులు మంజూరు చేశామన్నారు.రాయచోటి నియోజక వర్గాన్ని అభివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతోందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు.రాయచోటి నియోజకవర్గ ప్రజల సంక్షేమమే' నా ప్రధాన బాధ్యత. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేస్తాం' అని మంత్రి స్పష్టం చేశారు.ప్రజలతో కలిసి.. ప్రజల కోసం రాయచోటి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి పేర్కొన్నారు.

# గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహార కిట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పంతం నానాజీ





**కాకినాడ, జూలై 26: (ప్రజా జ్యోతి)** కాకినాడ గర్భిణీ స్త్రీల ఆరోగ్య పరిరక్షణకు సమాజంలోని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ అన్నారు. కాకినాడ రూరల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాకినాడ రోటరీ ఎలైట్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహార కిట్ల పంపిణీ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు.రోటరీ ఎలైట్ అధ్యక్షులు లెనిన్ లంకె, కార్యదర్శి తుమ్మలపల్లి నారాయణరావు (నాని), సభ్యులు కళ్యాణ్, భాస్కర్ రెడ్డి, లక్ష్మి సౌజన్య, సత్యరెడ్డి, కాదా నారాయణ, డాక్టర్ శిరీష ఆధ్వర్యంలో, సీహెచ్ నాగమణీంద్ర సహకారంతో పౌష్టికాహార కిట్లను సమకూర్చగా, ఎమ్మెల్యే పంతం నానాజీ గర్భిణీ స్త్రీలకు వాటిని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు సమతుల్యమైన పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా తల్లితో పాటు గర్భంలోని శిశువు ఆరోగ్యంగా ఎదుగుతాడని అన్నారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తల్లి, శిశు సంక్షేమం అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తన సొంత నిధుల నుంచి ప్రతి గర్భిణీ స్త్రీకి వెయ్యి రూపాయలు చొప్పున ఆర్థిక సహాయాన్ని అందజేశారు.రోటరీ ఎలైట్ కార్యదర్శి తుమ్మలపల్లి నాని, డాక్టర్ శిరీష మాట్లాడుతూ సామాజిక సేవలో భాగంగా సీహెచ్ ఫణీంద్ర సహకారంతో గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహార కిట్లను అందించడం సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఖాదీ బండారు చేనేత స్టేట్ డైరెక్టర్ సిరంగి శ్రీనివాసరావు, ఎస్సీ మాదిగ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ వల్లూరి రాజా, జనసేన నాయకులు మాదారపు తాతాజీ, సంగిశెట్టి రాంబాబు, శెట్టి బాబురావు, నాగు, వీర మహిళ స్వాతి, జనసేన నాయకులు, కార్యకర్తలు, ఆశా వర్కర్లు, రోటరీ ఎలైట్ సభ్యులు, వైద్య సిబ్బంది, గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

## భోగాపురం ఎయిర్ పోర్టు ప్రారంభోత్సవానికి ఆరంభమైన వేడుకలు

– ప్రభుత్వ కార్యాలయాలలో ముగ్గులు వేసిన రంగవల్లికలు



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న వారోత్సవాల్లో భాగంగా ఆదివారం నాడు ప్రభుత్వ కార్యాలయం ప్రాంగణాలు రంగవల్లికలతో కిటకిటలాడాయి. జిల్లా కలెక్టర్,ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు ఏపీఎంలు గురుగుబెల్లి శ్యామల రావు,ఆర్ రామ్మూర్తి ఆధ్వర్యంలో వెలుగు కార్యాలయంలో గ్రామ సంఘాల మహిళలు వి.ఓ. ఏ లు ,సీసీ ల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతీ గ్రామ సంఘం నుండి వి. ఓ. ఈ తో పాటు పది మంది సభ్యులు ఉదయమి కార్యాలయానికి చేరుకుని వివిధ రంగులతో అందమైన ముగ్గులు వేశారు. సాంప్రదాయాన్ని ప్రతిబింబించేలా భోగాపురం ఎయిర్ పోర్టు ప్రారంభోత్సవానికి స్వాగతం పలుకుతూ ఆకర్షవంతమైన రంగవల్లికలను వేశారు. ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగేలా సీసీలు పర్యవేక్షించారు. భోగాపురం ఎయిర్ పోర్టు వేడుకలను ప్రజల్లోకి తీసుకెళ్లే ఉద్దేశ్యంతో చేపట్టిన ఈ కార్యక్రమం ప్రభుత్వ కార్యాలయాల్లో పండుగ వాతావరణాన్ని నెలకొల్పింది. భోగాపురం విమానాశ్రయం వల్ల ఉత్తరాంధ్ర ప్రాంతం నందు ఐదు జిల్లాలు సాధించే అభివృద్ధిని ప్రతిబింబించేలా ఈ పోటీలు జరిగాయి.ఈ కార్యక్రమాలు మండల స్థాయిలో ప్రారంభమై గ్రామ ,జిల్లా స్థాయి వరకు వివిధ రకరకాల ఆకర్షణీయమైన ముగ్గులు పోటీలు జరుగుతాయని ఈ సందర్భంగా ఏపియం లు తెలిపారు.

## లయన్స్ కంటి ఆసుపత్రిలో 19 మంది కంటి రోగులకు ఆపరేషన్లు



**రాయచోటి జూలై 26 ప్రజా జ్యోతి** రాయచోటి మండల పరిధిలోని చెన్నముక్కపల్లి గ్రామం లో గల లయన్స్ కంటి ఆసుపత్రిలో ఆదివారం జరిగిన కంటి వైద్య శిబిరంలో 19 మంది కంటి రోగులకు ఆపరేషన్ లు నిర్వహించారు. ఈ సందర్భంగా రాయచోటి నియోజకవర్గంతో పాటు రాజంపేట,రైల్వే కోడూరు, సుండుపల్లె, వీరబల్లి, యర్రావారి పాలెం కేవీపల్లి, కలకడ, కలికిరి, పీలేరు, గుర్రంకొండ, పెద్దమండెం, ఎన్.పి.కుంట, చక్రాయపేట, కడప తదితర ప్రాంతాల నుండి వచ్చిన 30 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించిన కంటి వైద్యులు అందులో అర్హులైన 19 మంది కంటి రోగులకు ఆపరేషన్ లు నిర్వహించారు. అలాగే గతంలో ఆపరేషన్ చేయించుకున్న 25 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు, అద్దాలు పంపిణీ చేశారు.అనంతరం కంటి ఆపరేషన్ ల కోసం వచ్చిన కంటి రోగులతో పాటు వారి వెంట ఉన్న సహాయకులకు అన్నమయ్య జిల్లా పరిధిలోని గుర్రంకొండ మండలం నడిమి కండ్రిగ పంచాయతీలోని మొటుకు గ్రామానికి చెందిన దాత ఎన్నారై ఎర్రగొండ గోవర్ధన్ రెడ్డి ఆర్థిక సహకారంతో కంటి రోగులకు అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో లయన్స్ కంటి ఆసుపత్రి చైర్మన్ వై వి ఆర్ స్వరూప్ గుప్తా,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చెన్నూరు అన్వర్ భాష, కంటి ఆసుపత్రి కోశాధికారి శివప్రసాద్ రెడ్డి,ఏపీఐఐసి మాజీ డైరెక్టర్ శ్రీనివాసులు రెడ్డి,కంటి వైద్యులు సురేష్ బాబు,ఆఫ్తాలిక్ అసిస్టెంట్ మూలి రాజగోపాల్ రెడ్డి,ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## వీక్లీ కౌన్సిలింగ్ లో భాగంగా రౌడీ సీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చిన డోన్ సీఐ,,




**డోన్ ప్రజా జ్యోతి జూలై 26** డోన్ పట్టణ పోలీస్ స్టేషన్లో ఆదివారం వీక్లీ కౌన్సెలింగ్ లో భాగంగా పట్టణంలో ఉన్న రౌడీ షీటర్లు అందరికి ఇంతియాజ్ భాష కౌన్సెలింగ్ ఇవ్వడం జరిగినది పట్టణంలో రౌడీ షీటర్లు అందరూ సత్ప్రవర్తనతో జీవనం కొనసాగించాలని, రౌడీ షీటర్లు ఏదైనా నేరములో పాల్గొనడం, శాంతి భద్రతలకు విఘాతం కల్గించడం చేస్తే చట్ట పరమైన పర్యవసానాలు చాలా తీవ్రంగా ఉంటాయని హెచ్చరించడమైనది. డోన్ పట్టణంలో త్వరలో రాబోవు మున్సిపల్, పంచాయతీ , మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికలలో మీ పైన గట్టి నిఘా ఉంచుతామని ఎటువంటి అల్లర్లు, గొడవలు చేస్తే అత్యంత కఠినంగా చర్యలు ఉంటాయని తెలిపారు.

## సిపిఐ పార్టీజనరల్ బాడి సమావేశం



**బనగానపల్లె :జులై=26 ప్రజాజ్యోతి** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నంద్యాల జిల్లా జనరల్ బాడీ సమావేశం బనగానపల్లె పట్టణంలో జరుపుకోవడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ గుజ్జుల ఈశ్వరయ్య సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే రామాంజనేయులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఈ రామచంద్రయ్య సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు హాజరయ్యారు ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు జిల్లా సమితి సభ్యులు సిపిఐ ప్రజా సంఘాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి కళాకారులు తమ గలంతో సమావేశంలో చైతన్యపరిచారు కార్యకర్తలు పాల్గొన్నారు

# వైకుంఠం జ్యోతి అభివృద్ధి.... అధినేత భరోసాతో ఆలూరు టీడీపీలో సరికొత్త ఊపు

### వైకుంఠం జ్యోతి పనిచేస్తున్న తీరుపై అధినేత సంతృప్తి

### నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా వైకుంఠం జ్యోతి ముందడుగు








**హోళగుంద, జూలై 26, ప్రజా జ్యోతి న్యూస్ –** టీడీపీ ఆలూరు ఇన్చార్జ్ వైకుంఠం జ్యోతి నేతృత్వంలో నియోజకవర్గం వేగంగా అభివృద్ధి బాట పడుతుండటంతో పాటు, పార్టీ అధినేత అందించిన పూర్తిస్థాయి భరోసాతో నియోజకవర్గ టీడీపీ నాయకులు, కార్యకర్తలలో జోష్ రెట్టింపైంది.దీంతో ఆలూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో నవ ఉత్సాహం వెల్లివిరుస్తోంది.

**అధినేత భరోసా -- తమ్ముళ్లలో కొత్త ఉత్సాహం**

శనివారం ఆలూరు నియోజకవర్గం ఆస్పరి మండలంలో అధినేత చంద్రబాబు నాయుడు టీడీపీ క్యాడర్ తో జరిగిన సమావేశంలో ఆలూరు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పార్టీ బలోపేతానికి చేపడుతున్న చర్యలపై ప్రత్యేక చర్చ జరిగింది. నియోజకవర్గంలో వైకుంఠం జ్యోతి పనిచేస్తున్న తీరుపై అధినేత తీవ్ర సంతృప్తి వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో నియోజకవర్గానికి మరియు పార్టీ నాయకులకు పూర్తి స్థాయి మద్దతు ఉంటుందని స్పష్టమైన భరోసా ఇచ్చారు.అధినేత నుంచి వచ్చిన ఈ సానుకూల సంకేతాలు ఆలూరు టీడీపీ వర్గాల్లో కొత్త ఊపిరి పోశాయి. నాయకులు, ద్వితీయ శ్రేణి కార్యకర్తలు మరియు శ్రేణులు మరింత ఉత్సాహంతో ప్రజల్లోకి వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు



**అభివృద్ధి బాటలో ఆలూరు నియోజకవర్గం**

గత కొంతకాలంగా ఆలూరు నియోజకవర్గంలో పేరుకుపోయిన ప్రధాన సమస్యలపై వైకుంఠం జ్యోతి ప్రత్యేక దృష్టి సారించారు. నియోజకవర్గ ప్రజలకు తాగు, సాగునీటి ఎద్దడి తగలకుండా చర్యలు తీసుకోవడం, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన, రహదారుల పునర్నిర్మాణం మరియు ప్రజా సమస్యల తక్షణ పరిష్కారమే ధ్యేయంగా ఆమె నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నారు. ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చొరవ చూపుతున్నారు.

**కార్యకర్తలకు అండగా ప్రతి అడుగు**

ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ "వైకుంఠం జ్యోతి నాయకత్వంలో ఆలూరు నియోజకవర్గం అన్ని రంగాల్లోనూ ముందుకు దూసుకుపోతోందనీ,అధినేత అందించిన ప్రోత్సాహం మరియు భరోసాతో మరింత బాధ్యతగా పని చేస్తా నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా వైకుంఠం జ్యోతి అడుగుజాడల్లో నడుస్తాం" అని ధీమా వ్యక్తం చేశారు.అధినేత భరోసాతో ఆలూరు రాజకీయాల్లో తెలుగుదేశం పార్టీ తిరుగులేని శక్తిగా మారుతోందని, రానున్న రోజుల్లో నియోజకవర్గంలో మరిన్ని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వేగవంతం చేస్తామని పార్టీ వర్గాలు స్పష్టం చేశాయి.

# గన్నవరంలో ఘనంగా ఆషాఢ మాసం బోనాల వేడుకలు

### బొట్టలమ్మ, దుర్గమ్మ అమ్మవార్లకు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించిన భక్తులు

### ఆధ్యాత్మిక శోభతో కళకళలాడిన గన్నవరం శ్రీ కార్తికేయ శివాలయం



బోనాలతో ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు, భక్తులు



బోనాలు సమర్పించేందుకు సిద్ధమైన మహిళా భక్తులు

**ఎటపాక, జూలై 26 (ప్రజాజ్యోతి):** పోలవరం జిల్లా ఎటపాక మండలం గన్నవరం గ్రామంలోని శ్రీ కార్తికేయ శివాలయం ప్రాంగణంలో కొలువై ఉన్న బొట్టలమ్మ, దుర్గమ్మ అమ్మవార్లకు ఆదివారం ఆషాఢ మాసం బోనాల ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. తెలుగు సంప్రదాయానికి ప్రతీకగా నిలిచే బోనాల పండుగ సందర్భంగా ఆలయం భక్తజన సందోహంతో కళకళలాడింది. మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో బోనాలు సమర్పించి అమ్మవారిని భక్తిశ్రద్ధలతో ఆరాధించారు. సమరసత సేవా ఫౌండేషన్ మండల కన్వీనర్ గంధం జయమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామ ధార్మికజట్టు మండల కమిటీ మహిళలు, చింతూరు డివిజన్ సమరసత సేవా ఫౌండేషన్ ధర్మ ప్రచారకులు కరి చిన్న శ్రీనివాసరావు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువత, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వేడుకల్లో భాగంగా గ్రామ వీధుల గుండా బొట్టలమ్మ, దుర్గమ్మ అమ్మవార్లకు బోనాలు సమర్పించేందుకు మహిళలు, భక్తులు సంప్రదాయబద్ధంగా ఊరేగింపుగా వెళ్లారు. భక్తుల జైజైధ్వానాలు, మంగళవాయిద్యాల నడుమ సాగిన ఈ ఊరేగింపు గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పింది. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు, పూజలు, హారతులు నిర్వహించి గ్రామ ప్రజల సుఖశాంతులు, సమృద్ధి, ఆయురారోగ్యాల కోసం ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. బోనాల వేడుకలు భక్తి పారవశ్యంతో, ఆధ్యాత్మిక ఉత్సాహంతో ఘనంగా ముగిశాయి.



అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న మహిళా భక్తులు

# వ్యవసాయ భూములను మింగేస్తున్న రొయ్యల చెరువులు.. రైతుల జీవితాలతో చెలగాటం

**కాట్రేనికోన, ప్రజాజ్యోతి** డా బి ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలంలో అక్రమ ఆక్వా చెరువుల తవ్వకాలు యథేచ్ఛగా సాగుతున్నా సంబంధిత శాఖలు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నాయనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అనుమతులు లేకుండానే సారవంతమైన వరి పొలాలను రొయ్యల చెరువులుగా మార్చేస్తుండటంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా పల్లంకుర్రు గ్రామ పంచాయతీ పరిధిలోని లైన్ పేట ప్రాంతం అక్రమ ఆక్వా తవ్వకాలకు కేంద్రంగా మారిందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

**పంట పొలాల మధ్య అక్రమ చెరువులు**

పల్లంకుర్రు శివారులోని లైన్ పేట సమీపంలో సుమారు 12 ఎకరాల వ్యవసాయ భూమిలో ఎలాంటి అనుమతులు లేకుండానే రొయ్యల చెరువులు తవ్వినట్లు సమాచారం. ఈ తవ్వకాలను రెవెన్యూ అధికారులు నిలిపివేయాలని ఆదేశించినప్పటికీ పనులు ఆగలేదని స్థానికులు చెబుతున్నారు. అలాగే దొంతుకుర్రు--పల్లం ప్రధాన రహదారి వెంట మరో 30 ఎకరాల పంట భూమిని రొయ్యల చెరువులుగా మార్చేందుకు తవ్వకాలు చేపట్టగా, అనుమతులు లేవంటూ అధికారులు నోటీసులు జారీ చేసినా త్రవకాలు కొనసాగుతున్నాయని ఆరోపిస్తున్నారు.

**ఇసుక ముసుగులో అక్రమ దందా**

పొలాల్లో మెరకలు వేసుకునేందుకు తాత్కాలిక అనుమతులు తీసుకుని, అదే పేరుతో భారీగా ఇసుకను తవ్వి రాత్రి వేళల్లో అక్రమంగా తరలిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అనంతరం ఆ గోతులను రొయ్యల చెరువులుగా మార్చి కోట్ల రూపాయల వ్యాపారం సాగిస్తున్నారని విమర్శిస్తున్నారు. ఒకవైపు ఇసుక విక్రయాలు, మరోవైపు ఆక్వా సాగు ద్వారా ద్విగుణీకృత లాభాలు పొందుతున్నారని అంటున్నారు.

**భూగర్భ జలాలు కలుషితం.. వ్యవసాయానికి ముప్పు**

రొయ్యల చెరువుల కారణంగా ఉప్పునీరు భూగర్భ జలాల్లోకి చేరి చుట్టుపక్కల వ్యవసాయ భూములు సారాన్ని కోల్పోతున్నాయని రైతులు వాపోతున్నారు. రెండు పంటలు పండే సారవంతమైన భూములు శాశ్వతంగా వ్యవసాయానికి పనికిరాకుండా మారిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆహార భద్రతకు కూడా ఇది ప్రమాదకర పరిణామమని వ్యవసాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

**అధికారిక లెక్కలకు మించి అక్రమ సాగు**

మత్స్యశాఖ రికార్డుల్లో నమోదైన విస్తీర్ణం కంటే వేల ఎకరాల్లో అదనంగా రొయ్యల సాగు జరుగుతోందని రైతులు ఆరోపిస్తున్నారు. ఎంపెడా నమోదులేని చెరువుల్లో పండించిన రొయ్యలను నమోదైన చెరువుల పేరుతో విక్రయించి విదేశాలకు ఎగుమతి చేస్తున్నారని కూడా ఆరోపణలు వినిపిస్తున్నాయి. అసైన్డ్ భూముల్లో సైతం అక్రమంగా చెరువులు తవ్వినా వాటిని గుర్తించడంలో అధికారులు విఫలమయ్యారని విమర్శిస్తున్నారు.

**ఫిర్యాదులు చేసినా స్పందన లేదు**

ఈ అక్రమాలపై జిల్లా కలెక్టర్, ఆర్డీవో, తహశీల్దార్ సహా పలువురు అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేసినా



ఇప్పటివరకు కఠిన చర్యలు తీసుకోలేదని స్థానిక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నోటీసులు ఇవ్వడం వరకే పరిమితమై, అక్రమ తవ్వకాలను అడ్డుకునే చర్యలు కనిపించడం లేదని అంటున్నారు.

**రైతుల డిమాండ్**

అనుమతులు లేకుండా తవ్విన రొయ్యల చెరువులను వెంటనే మూసివేసి, అక్రమ తవ్వకాలకు పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. వ్యవసాయ భూములను పరిరక్షించి, అక్రమ ఆక్వా మాఫియాపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా యంత్రాంగాన్ని కోరుతున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి చట్టవిరుద్ధంగా సాగుతున్న ఆక్వా చెరువుల తవ్వకాలను అడ్డుకోకపోతే కాట్రేనికోనలో వ్యవసాయం పూర్తిగా కనుమరుగయ్యే ప్రమాదం ఉందని రైతులు హెచ్చరిస్తున్నారు.

# డోన్ యువజన కాంగ్రెస్, ఆధ్వర్యంలో సంబరాలు



**డోన్ ప్రజా జ్యోతి జూలై 26** నంద్యాల జిల్లా డోన్ టౌన్ లో కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసిన సందర్భంగా యువజన కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు యువకులు ర్యాలీగా వచ్చి పాత బస్టాండ్ గాంధీ విగ్రహం దగ్గర టపాకాయలు పేల్చి సంబరాలు జరుపుకున్నారు అలాగే ఎన్ టి ఏ నేషనల్ టెస్ట్ అకాడమీ సంస్థను కూడా రద్దు చేయాలని ర్యాలీ నిర్వహించారు భారత యువజన కాంగ్రెస్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డోన్ తెలుగు విజయ్ కుమార్, మాట్లాడుతూకేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసిన సందర్భంగా పెద్ద ఎత్తున బాణాసంచతో కేక్ కట్ చేసి సంబరాలను జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో తెలుగు విజయ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు యువకులు ఏకమైతే సాధించలేనిది ఏదీ లేదని భారతదేశం లోని యువకులు ఎంతో సామర్థ్యం కలిగిన వారిని అయితే ప్రభుత్వాలు వారి స్వార్థ రాజకీయాల కోసం యువకులను తప్పుదోవ పట్టిస్తున్నారని వారిని సోమరిపోతులు గా తయారు చేయడమే కాక యూత్ కు చెడు వ్యసనాలకు దారి తీసే విధంగా ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయి అని అయితే ప్రభుత్వాలు యువకులలోని స్కిల్స్ ను డెవలప్ చేసే ప్రయత్నాలు చేయకపోగా స్కాములు చేస్తున్నారని వారు ఆరోపించారు.. మరి కొంతమంది రాజకీయ నాయకులు మతాల మధ్య చిచ్చు పెడుతూ అది వారి ప్రధాన అజెండాగా పెట్టుకున్నారని అయితే మరి భారత దేశంలోని విద్యార్థులు యువకులు వారి ప్రలోభాలకు గురి కామని నిరూపించడానికి మరి కుల మతాల భేదం లేకుండా వాటికి అతీతంగా విద్యార్థులు యువకులు ఏకమై తమ గలాని వినిపించి తప్పు చేసిన వారిని గద్దె దిగేంతవరకు పోరాడి తప్పు చేసిన వారితో రాజీనామా చేయించి భారతీయుల ఐక్యతను చాటుకున్నారని ఇది యావత్ భారతీయుల విద్యార్థుల యువకుల విజయంగా కొనియాడారు మరి భవిష్యత్తులో ఇటువంటి తప్పులు జరగకుండా ఉండాలని ప్రభుత్వాలు వెట్టి చర్య తీసుకోవాలని లేకపోతే ఇటువంటి ఉద్యమాలు మరెన్నో రుచి చూడవలసి వస్తుందనిహెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు అని తెలిపారు

# అధినేతను కలిసిన యువనాయకత్వం













## యువతకు అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మార్గదర్శనం

**హోళగుంద, జూలై 26, ప్రజా జ్యోతి న్యూస్ –** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని హోళగుంద మండల తెలుగు యువత నాయకులు ఆస్పరి మండలంలో జరిగిన క్యాడర్ మీటింగ్లో ఆలూరు టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ప్రజా సమస్యలు, స్థానిక పరిస్థితులు మరియు పార్టీ బలోపేతానికి తీసుకుంటున్న చర్యలపై అధినేతతో క్షేత్రస్థాయి విషయాలను చర్చించారు.

**యువతకు అధినేత మార్గదర్శనం**

ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. పార్టీకి యువత శక్తివంతమైన వెన్నెముక అని కొనియాడారు. ప్రజా సమస్యల పరిష్కారంలో యువ నాయకత్వం ఎల్లవేళలా ముందుండాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రతి ఇంటికీ చేరవేయడంలో క్రియాశీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో స్థానికంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు. అధిష్టానం నుంచి వచ్చిన ఈ మార్గదర్శకాలతో మరింత ఉత్సాహంతో ప్రజాసేవ లో పాల్గొంటామని మరియు పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని హోళగుంద తెలుగు యువత నాయకులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

**స్థానిక సమస్యల వినతి**

ఈ సమావేశంలో హోళగుంద ప్రాంతంలోని మౌలిక వసతులు ఉపాధి అవకాశాలు, రైతు సమస్యలు మరియు యువతకు సంబంధించిన పలు కీలక అంశాలను పార్టీ అధినేత దృష్టికి తీసుకెళ్లారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నామని యువనాయకులు అధినేత చంద్రబాబుకు తెలిపారు. ముఖ్యమంత్రి కలిసిన వారిలో, వీరేంద్ర, సయ్యద్ తాహెర్, గిరి, అమాన్, వలి బాషా, మోయిన్ రారావి సిద్దు, మల్లి, జాకీర్, ఉస్మాన్, అల్తాఫ్, బకాడి వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్షంగా పనిచేయాలి



**బనగానపల్లె:జులై=26 ప్రజాజ్యోతి** రాబోయే స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బి ఎల్ ఏ 2 లు పనిచేయాలి.. బి ఎల్ ఎ 2 ల కార్యాశాలలో బిజెపి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ అభి రుచి మధు స్థానిక బనగానపల్లె జిఎంఆర్ ఫంక్షన్ హాల్ లో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు బిఎల్ఎ 1 శివకృష్ణ యాదవ్ అధ్యక్షతన బనగానపల్లె అసెంబ్లీలోని బిఎల్ఎ 2 లకు కార్యాల (ట్రైనింగ్ సమావేశం) నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధుగారు పాల్గొని భారతీయ జనతా పార్టీ రాబోయే స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బి ఎల్ ఏ 2 లు పనిచేయాలి అని ఎస్ ఐ ఆర్ పై పూర్తి అవగాహన తో ఉండి తప్పుడు ఓట్లను తొలగించే విధంగా కృషి చేయాలని అలాగే అర్హత కలిగి ఓటు హక్కు లేని వారికి అందుబాటులో ఉండి వారికి ఓటు హక్కు కల్పించే విధంగా కృషి చేయాలని ఎస్ ఐ ఆర్ లో పని చేసే ప్రతి ఒక్క బి ఎల్ ఏ 2 లకు తప్పనిసరిగా పార్టీ అండగా ఉండి వారికి ప్రత్యేక గుర్తింపు ఉంటుందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్ ఐ ఆర్ జిల్లా కన్వీనర్ నిమ్మకాయల సుధాకర్ పాల్గొని బి ఎల్ ఏ 2 ల పని వివరాలు తెలియజెప్పి అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమం లో బిజెపి జిల్లా నాయకులు మండల అధ్యక్షులు మరియు మోర్చా ల నాయకులు బి ఎల్ ఏ 2 లు పాల్గొన్నారు

## ఎంపీపీ నిధులతో చిన్నర్యాక్టర్‌లో రెండు కొత్త మంచినీటి చేతిపంపులు ఏర్పాటు

**ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు కొనసాగిస్తామని ఎంపీపీ వెల్లడి**



**కూనవరం, జూలై 26: ప్రజా జ్యోతి** పోలవరం జిల్లా కూనవరం మండలం చిన్నర్యాక్టర్ పంచాయతీలో తాగునీటి సమస్య పరిష్కారానికి మరో కీలక అడుగు పడింది. ఎంపీపీ పాయం రంగమ్మ నిధులతో జిన్నెలగూడెం, వెంకన్నగూడెం గ్రామాల్లో రెండు కొత్త మంచినీటి చేతిపంపులను ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. జిన్నెలగూడెంలో కుంజా ముత్తయ్య ఇంటి ముందు, వెంకన్నగూడెంలో మాజీ సర్పంచ్ కుడియం సీతారామయ్య ఇంటి ముందు ఈ చేతిపంపులను ఏర్పాటు చేశారు. దీంతో స్థానిక గ్రామస్తులకు స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులోకి రావడంతో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ పాయం రంగమ్మ మాట్లాడుతూ, మండలంలోని ఏ గ్రామంలో తాగునీటి సమస్య ఉన్నా వెంటనే స్పందించి, అందుబాటులో ఉన్న నిధులతో పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్నర్యాక్టర్ మాజీ సర్పంచ్ సున్నం అభిరామ్, మాజీ వార్డు సభ్యురాలు గుజ్జా రాజమ్మ, మాజీ సర్పంచ్ కుడియం సీతారామయ్య, గుజ్జా రాజు, కుడియం రాము, కారం విజయ్, కారం గణేష్ తదితరులు పాల్గొన్నారు. గ్రామస్తులు ఎంపీపీకి కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థుల్లో ఆరోగ్యకరమైన పోటీతోనే ఉత్తమ ఫలితాలు



**చింతకొమ్మ దిన్నె ప్రజాజ్యోతి జూలై 25** విద్యార్థులు పరీక్షల్లో ఇతరుల కంటే మెరుగైన మార్కులు సాధించి ముందుండాలనే లక్ష్యంతో ఆరోగ్యకరమైన పోటీని అలవర్చుకోవాలని ఉపాధ్యాయులు ఎండీ మునీమ్ అన్నారు. స్థానిక జెడ్పీహెచ్ఎస్ మూలవంక ఉర్దూ పాఠశాలలో పదో తరగతిలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థిని షేక్ ముస్కాన్‌కు ఆయన ప్రతి సంవత్సరం అందించే నగదు ప్రోత్సాహాన్ని ఈ ఏడాది కూడా అందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరస్వతి చేతుల మీదుగా రూ.1,000 నగదు బహుమతిని విద్యార్థినికి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యా యురాలు సరస్వతి మాట్లాడు తూ, విద్యార్థుల్లో ఆరోగ్యకరమైన పోటీ భావనను పెంపొందించేందుకు ఇటువంటి ప్రోత్సాహకాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. పాఠశాల అభివృద్ధికి తనవంతు సహాయంగా నగదు పురస్కారాన్ని అందిస్తున్న ఉపాధ్యాయులు ఎండీ మునీమ్‌ను అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఇర్షాద్, సతీష్, సత్తార్, ఖదిరుద్దీన్, రామకృష్ణమరాజు, నజీర్‌బాషా, షాహిన్, షీలా, సనోబార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలూరు క్లస్టర్-2 అధ్యక్షుడు వీరేంద్రను ప్రశంసించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



**హోళగుంద, జూలై 26, ప్రజా జ్యోతి న్యూస్ :-** తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు ఆలూరు నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, క్లస్టర్ పరిధిలో కేటాయించిన ప్రతి పనిని సక్రమంగా పూర్తి చేసి నియోజకవర్గంలోనే రెండవ స్థానం దక్కించుకున్న క్లస్టర్-2 అధ్యక్షుడు వీరేంద్రను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా అభినందించారు. శనివారం ఆస్పరి మండల కేంద్రంలో నిర్వహించిన పార్టీ క్యాడర్ విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు వీరేంద్ర సేవలను గుర్తించి, సభాముఖంగా అభినందించడం విశేషం. ఈ సందర్భంగా క్లస్టర్-2 అధ్యక్షుడు వీరేంద్ర మాట్లాడుతూ... తనకు పార్టీ కార్యక్రమాల్లో నిరంతరం మార్గదర్శనం చేస్తూ, అన్ని వేళలా అండగా నిలుస్తున్న ఆలూరు టిడిపి ఇన్చార్జ్ శ్రీమతి వైకుంఠం జ్యోతి గారికి, నియోజకవర్గ సీనియర్ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే, పార్టీ ఇచ్చే ప్రతి పిలుపునూ ఆచరణలో పెడుతూ క్లస్టర్-2 ను నియోజకవర్గంలోనే ద్వితీయ స్థానంలో నిలిపిన తన పరిధిలోని కో-క్లస్టర్, యూనిట్ ఇన్చార్జ్, కో-యూనిట్ మరియు బూత్ ఇన్చార్జ్ నాయకులకు, కార్యకర్తలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఇదే సమావేశంలో క్లస్టర్ పరిధిలోని బూత్ ఇన్చార్జ్ హనుమంతు గారి పనితీరును కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ప్రత్యేకంగా ప్రశంసించారని వీరేంద్ర సంతోషం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో కూడా ఇదే ఉత్సాహంతో పార్టీ బలోపేతానికి శ్రమిస్తామని ఆయన స్పష్టం చేశారు.

## నంద్యాల డాక్యుమెంట్ రైటర్ల సమ్మెకు మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి సంఘీభావం

**జీఓ 396ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్**




**నంద్యాల:జులై=26 ప్రజాజ్యోతి** నంద్యాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట డాక్యుమెంట్ రైటర్లు చేపట్టిన నిరవధిక సమ్మెకు మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి సంఘీభావం తెలిపారు. సమ్మె శిబిరాన్ని సందర్శించిన ఆయన, డాక్యుమెంట్ రైటర్ల సమస్యలను అడిగి తెలుసుకుని వారికి తన పూర్తి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీఓ నెం.396 వల్ల వేలాది మంది డాక్యుమెంట్ రైటర్ల జీవనోపాధి ప్రమాదంలో పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకుని, జీఓ 396ను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. డాక్యుమెంట్ రైటర్ల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకోవాలని, సమ్మెను విరమింపజేయడానికి ఒత్తిళ్లు తీసుకురావడం కాకుండా సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్యుమెంట్ రైటర్ల సంఘం నాయకులు, సభ్యులు, వైఎస్సార్సీపీ నాయకులు మరియు పలువురు స్థానిక నాయకులు పాల్గొని సమ్మెకు మద్దతు తెలిపారు.

## హోళగుంద సమస్యలపై ముఖ్యమంత్రికి వినతి

**ప్రధాన సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లిన టిడిపి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ అబ్దుల్ సుభాన్**



**హోళగుంద, జూలై 26,ప్రజా జ్యోతి న్యూస్ –** హోళగుంద మండలంలోని పలు దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి, నియోజకవర్గ ప్రాధాన్యతలకు తక్షణమే నిధులు, అనుమతులు మంజూరు చేయాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ఆలూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ వైకుంఠం జ్యోతి దిశానిర్దేశంలో టీడీపీ కర్నూలు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ అబ్దుల్ సుభాన్ నేరుగా కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మండల ప్రజల ఆరోగ్యం, విద్య, ప్రజా వసతులపై ముఖ్యమంత్రితో సమగ్రంగా చర్చించారు.

**ప్రధానంగా కోరిన అంశాలు**

**30 పడకల ఆస్పత్రిగా అప్‌గ్రేడ్:**
హోళగుంద మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని 30 పడకల వైద్యశాలగా అప్‌గ్రేడ్ చేసి, మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తేవా లని విజ్ఞప్తి చేశారు.

**105 ఉపాధ్యాయుల నియామకం:**
హోళగుంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగినందున, వారికి తగిన బోధన అందించేందుకు 105 ఉపాధ్యాయ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని కోరారు.

**ఖబరస్తాన్ వద్ద డ్రైనేజీకి రూ.40 లక్షలు:**
మండల కేంద్రంలోని ముస్లిం స్మశాన వాటిక (ఖబరస్తాన్) పరిసరాల్లో డ్రైనేజీ వ్యవస్థ అధ్వాన్నంగా ఉన్నందున, స్థానిక ప్రజలకు ఇబ్బందులు తొలగించేందుకు రూ.40 లక్షలు మంజూరు చేయాలని సీఎం దృష్టికి తీసుకెళ్లారు. స్థానిక సమస్యలపై సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, వీలైనంత త్వరగా సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. మండల అభివృద్ధికి చొరవ చూపిన ఆలూరు టిడిపి నాయకత్వానికి స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# పుస్తకాల భారం లేని చదువు... సృజనాత్మకతకు నిలువుటద్దం!....

**నో బ్యాగ్ డే లో చేతిబొమ్మలతో కథలు చెప్పిన చెందుర్తి పాఠశాల విద్యార్థులు**

**ఆకట్టుకున్న కుందేలు బొమ్మలు, ఫింగర్ పప్పెట్స్ తయారీ ఉపాధ్యాయుడు పిల్లి గోవిందరాజులు చొరవకు సర్వత్రా ప్రశంసలు**







**కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం (ప్రజా జ్యోతి)** పాఠశాల విద్యార్థుల్లో కేవలం పుస్తకాల జ్ఞానమే కాకుండా, వారిలో దాగి ఉన్న సృజనాత్మకతను, కల్పనా సామర్థ్యాన్ని వెలికితీసేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'నో బ్యాగ్ డే' కార్యక్రమం కాకినాడ జిల్లాలో అత్యంత ఉత్సాహంగా సాగింది. గొల్లప్రోలు మండలం చెందుర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (నూకలం గుడి) లో నిర్వహించిన ఈ వేడుకలు విద్యార్థులలో సరికొత్త ఉత్సాహాన్ని నింపాయి. శనివారం పాఠశాలలో పుస్తకాల భారం లేకుండా విద్యార్థుల కోసం ఒక ప్రత్యేక సృజనాత్మక తరగతిని ఏర్పాటు చేశారు. పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయుడు పిల్లి గోవిందరాజులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. కేవలం సిద్ధాంత పరమైన చదువులకే పరిమితం కాకుండా, విద్యార్థులకు హస్తకళలపై అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా రంగుల కాగితాలను ఉపయోగించి అందమైన కుందేలు బొమ్మలను ఎలా తయారు చేయాలో ఉపాధ్యాయుడు విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. అలాగే వేలి ముద్రలతో ఆకట్టుకునేలా చేసే (చేతిబొమ్మలు) తయారీ విధానాన్ని విద్యార్థులకు నేర్పించారు. ఉపాధ్యాయుడి ప్రోత్సాహంతో విద్యార్థులందరూ ఎంతో ఉత్సాహంగా రంగు కాగితాలు, కత్తెరలు పట్టుకుని స్వయంగా బొమ్మల తయారీలో నిమగ్నమయ్యారు. తమ ఊహలకు రూపమిస్తూ ఆకర్షణీయమైన కుందేలు బొమ్మలను, వేలి ముద్రల చేతిబొమ్మలను తయారు చేసి తమలోని ప్రతిభను చాటుకున్నారు. తరగతి గది అంతా రంగురంగుల బొమ్మలతో, విద్యార్థుల నవ్వులతో ఎంతో కోలాహలంగా మారింది.


**బొమ్మలతో నీతి కథల ప్రదర్శన**

విద్యార్థులు కేవలం బొమ్మల తయారీకే పరిమితం కాలేదు. తాము తయారు చేసిన కుందేలు, ఫింగర్ పప్పెట్ బొమ్మలను చేతికి తగిలించుకుని, వాటి ద్వారా తోటి విద్యార్థులను ఆకట్టుకునేలా అద్భుతమైన నీతి కథలను చెప్పారు. నాటక రూపంలో, వినోదాత్మక శైలిలో వారు చెప్పిన కథలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ వినూత్న ప్రదర్శన విద్యార్థులలో కల్పనా సామర్థ్యాన్ని, (కమ్యూనికేషన్ స్కిల్స్) పెంపొందించేందుకు ఎంతగానో దోహదపడింది. సాధారణ చదువులతో పాటు విద్యార్థులలో మానసిక వికాసానికి తోడ్పడే ఇలాంటి వినూత్న కార్యక్రమాలు నిర్వహించడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. పుస్తకాల ఒత్తిడి లేకుండా పిల్లలు ఎంతో సంతోషంగా స్కూలుకు వెళ్తున్నారని కొనియాడారు. విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకతను వెలికితీసేందుకు కృషి చేసిన జీవశాస్త్ర ఉపాధ్యాయుడు పిల్లి గోవిందరాజులును, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, తోటి ఉపాధ్యాయ సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు.

# ఆగస్టులో ఐపీఓల జాతర

**రూ. 25,000 కోట్ల నిధుల సమీకరణ లక్ష్యం**

**డజనుకు పైగా కంపెనీలు పబ్లిక్ ఆఫర్‌కు సిద్ధం**



ముంబై: దేశీయ ప్రాథమిక మార్కెట్ ఆగస్టులో భారీ ఐపీఓల రాకతో కళకళలాడనుంది. ఇన్వెస్టర్ల నుంచి లభిస్తున్న సానుకూల స్పందన, స్థిరపడుతున్న మార్కెట్ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని 12కు పైగా కంపెనీలు తమ తొలి పబ్లిక్ ఆఫర్‌కు సిద్ధమయ్యాయి. రాబోయే నెలలో మార్కెట్లోకి రానున్న ఈ ఐపీఓల ద్వారా కంపెనీలు రూ.25,000 కోట్లకు పైగా నిధులను సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి.

వీటిలో కొత్త షేర్ల జారీ తో పాటు ప్రమోటర్లు, ఇన్వెస్టర్లు వాటాలు విక్రయించే ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) లు కూడా ఉన్నాయి. 'స్టాక్ మార్కెట్ స్థిరీకరణ సాధించడం, ఇన్వెస్టర్లలో నమ్మకం పెరగడంతో ఇన్నాళ్లూ వేచి చూసిన కంపెనీలు ఇప్పుడు ఐపీఓలకు సన్నద్ధమయ్యాయి. 2026లో ఐపీఓల ద్వారా సుమారు 20 బిలియన్ డాలర్ల (రూ. 1.66 లక్షల కోట్లకు పైగా) నిధులు సమీకరించే అవకాశం ఉంది' అని ఈక్విరస్ క్యాపిటల్ ఎండీ భవేశ్ షా తెలిపారు.

జెప్టో: క్విక్ కామర్స్ దిగ్గజం జెప్టో అత్యంత భారీ ఆఫర్‌తో మార్కెట్లోకి వస్తోంది. కంపెనీ కొత్త షేర్ల జారీ ద్వారా రూ. 8,010 కోట్లు సేకరించడమే కాకుండా, ఓఎఫ్ఎస్ రూపంలో 11.34 కోట్ల ఈక్విటీ షేర్లను విక్రయించనుంది.

ట్రూహోమ్: ఈ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ రూ. 3,000 కోట్ల ఐపీఓను ప్రతిపాదించింది. ఇందులో రూ.1,500 కోట్ల విలువైన తాజా షేర్లు, రూ.1,500 కోట్ల ఓఎఫ్ఎస్ ద్వారా విక్రయించనుంది.

ఎలివేట్ క్యాంపసెస్: ఈ కంపెనీ పూర్తిగా తాజా ఇష్యూ ద్వారానే రూ. 2,550 కోట్లను సమీకరించాలని నిర్ణయించింది.

షిప్‌రాకెట్: లాజిస్టిక్స్ ప్లాట్‌ఫారమ్ షిప్‌రాకెట్ మొత్తం రూ. 2,342.35 కోట్ల నిధుల సమీకరణలో భాగంగా రూ. 1,100 కోట్ల తాజా షేర్లను, ప్రమోటర్ల ద్వారా రూ. 1,242.35 కోట్ల షేర్లను జారీ చేయనుంది.

ఈ వారంలో మూడు పబ్లిక్ ఇష్యూలు

ఈ వారంలో ప్రధానంగా మూడు పబ్లిక్ ఇష్యూలు సబ్?రస్క్రిప్షన్ కోసం రానున్నాయి. వీటన్నింటిలో మణిపాల్ హెల్త్ ఎంటర్‌ప్రైజెస్ ఐపీఓ అతి పెద్ద ఆఫర్. రూ. 9,275 కోట్ల నిధుల సమీకరణ లక్ష్యంతో వస్తున్న ఈ పబ్లిక్ ఇష్యూ జూలై 29న (బుధవారం) ప్రారంభమై జూలై 31న ముగియనుంది. ధర శ్రేణిని రూ. 560 -- రూ. 590గా నిర్ణయించారు.

ఈ ఐపీఓలో రూ. 8,000 కోట్ల విలువైన తాజా షేర్ల జారీతో పాటు, ఆఫర్ ఫర్ సేల్ ద్వారా ప్రమోటర్లు రూ. 1,275.22 కోట్ల విలువైన ఈక్విటీలను విక్రయించనున్నారు. అలాగే క్లీన్ ఎనర్జీ రంగానికి చెందిన జునిపర్ గ్రీన్ ఎనర్జీ ఐపీఓ జూలై 30న (గురువారం) ప్రారంభమై ఆగస్టు 3న ముగియనుంది. ఈ కంపెనీ ఎలాంటి ఓఎఫ్ఎస్ లేకుండా, పూర్తిగా కొత్త షేర్ల జారీ ద్వారానే రూ. 1,800 కోట్లను సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. మూడో ఇష్యూ అయిన ఎంవీ ఎలక్ట్రోసిస్టమ్స్ కూడా జూలై 30 నుంచి ఆగస్టు 3 వరకు అందుబాటులో ఉండనుంది. పూర్తిగా తాజా షేర్ల జారీ రూపంలో రానున్న ఈ ఐపీఓ ద్వారా కంపెనీ రూ. 290 కోట్ల నిధులను సేకరించనుంది.

# దలాల్ స్ట్రీట్‌లో బిగ్ ఫైట్

ముంబై: పశ్చిమాసియా ఉద్రిక్తతలు, అమెరికా ఫెడరల్ రిజర్వ్ నిర్ణయాలు, కార్పొరేట్ క్యూ1 ఆర్థిక ఫలితాలు ఈ వారంల దలాల్ స్ట్రీట్‌కు దిశానిర్దేశం చేయనున్నాయి. ఇరాన్‌పై సైనిక చర్యను అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తాత్కాలికంగా నిలిపివేయడంతో ముడిచమురు ధరలు 100 డాలర్ల స్థాయి నుంచి కొంత తగ్గినప్పటికీ, భౌగోళిక రాజకీయ అనిశ్చితి మార్కెట్లను వెంటాడుతూనే ఉంది. దీనికి తోడు జులై 28--29 తేదీల్లో జరగనున్న ఫెడ్ రిజర్వ్ వడ్డీ రేట్ల ప్రకటన, జూలై 28న (మంగళవారం) వెలువడే దేశీయ ఐఐపీ గణాంకాలు కీలక పాత్ర పోషించనున్నాయి. మరోవైపు, కార్పొరేట్ రంగానికి వస్తే ఎల్‌అండ్‌టీ, మారుతీ, హెచ్‌యూఎల్, ఐటీసీ వంటి నిఫ్టీ దిగ్గజాల క్యూ1 ఫలితాలు స్టాక్--ఆధారిత ట్రేడింగ్‌ను నడిపిస్తాయి. వీటికి తోడు ఒకే రోజున నిఫ్టీ వీక్లీ, నిఫ్టీ మంత్లీ, బ్యాంక్ నిఫ్టీ మంత్లీ కాంట్రాక్టుల 'సూపర్ ఎక్స్‌పైరీ' రాబోతుండటంతో దలాల్ స్ట్రీట్‌లో రోలోవర్లు, షార్ట్ కవరింగ్ వల్ల అస్థిరత తీవ్రంగా ఉండే అవకాశం ఉంది.

కార్పొరేట్ ఫలితాల ప్రకటనలపై కన్ను

నేడు ట్రేడింగ్ ప్రారంభంలో మార్కెట్ ప్రధానంగా ఐడీఎఫ్‌సీ బ్యాంకు, ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ వంటి దిగ్గజాల జూన్ క్వార్టర్ ఆర్థిక ఫలితాలకు స్పందించాల్సి ఉంటుంది. ఇక ఈ వారంలో లార్సన్ అండ్ టూబ్రో (ఎల్‌అండ్‌టీ), ఏషియన్ పేయింట్స్, అదానీ పోర్ట్స్, బజాజ్ ఫైనాన్స్, మహీంద్రా అండ్ మహీంద్రా (ఎంఅండ్ఎం), మారుతీ సుజుకీ, సన్ ఫార్మా, హిందుస్థాన్ యూనిలీవర్ (హెచ్‌యూఎల్), భారత్ ఎలక్ట్రానిక్స్ (బీఈఎల్), అదానీ ఎంటర్‌ప్రైజెస్, ఐఆర్ఎఫ్‌సీ, ఐటీసీ తదితర కంపెనీలు క్యూ1 ఆర్థిక ఫలితాలను ప్రకటించనున్నాయి. ఫలితాలతో పాటు కంపెనీల డిమాండ్ పరిస్థితులు, మార్జిన్లు, మూలధన వ్యయం (క్యాపెక్స్)పై యాజమాన్యాల వ్యాఖ్యలను విశ్లేషకులు నిశితంగా పరిశీలించనున్నారు.

అమెరికా ఫెడరల్ రిజర్వ్ పాలసీ సమావేశాలు జూలై 28--29 తేదీల్లో జరగనున్నాయి. బుధవారం వెలువడే ప్రకటనలో ఫెడ్ రిజర్వ్ వడ్డీ రేట్లను యథాతథంగా ఉంచుతుందని అంచనాలున్నాయి. అయితే పశ్చిమాసియాలో పెరుగుతున్న ఉద్రిక్తతలు, బ్యారెల్ క్రూడాయిల్ ధరలు 100 డాలర్లకు చేరుకోవడంతో ద్రవ్యోల్బణాన్ని అదుపు చేసేందుకు ఫెడ్ వడ్డీరేట్లను 0.25 శాతం పెంచే అవకాశం ఉందని కొందరు విశ్లేషకులు భావిస్తున్నారు. వడ్డీ రేట్ల నిర్ణయం కంటే కూడా ద్రవ్యోల్బణం, ఆర్థిక వృద్ధి, భవిష్యత్ ద్రవ్య విధానంపై ఫెడ్ ఇచ్చే సంకేతాలే మార్కెట్ దిశను నిర్దేశిస్తాయని చెబుతున్నారు. పశ్చిమాసియాలో శరవేగంగా మారుతున్న పరిణామాలు అంతర్జాతీయ మార్కెట్లలో ఆందోళన కలిగిస్తూనే ఉన్నాయి. వైమానిక క్షిపణి నిల్వలు తగ్గడంపై ఆందోళన వ్యక్తం చేస్తూ, ఇరాన్‌పై భారీ సైనిక చర్య ప్రణాళికలను డోనాల్డ్ ట్రంప్ నిలిపివేసినట్లు వెలువడిన నివేదికలు మార్కెట్లకు కొంత ఊరటనిచ్చాయి. అయితే మిడిల్ ఈస్ట్‌లో ఏ చిన్న ఉద్రిక్తత తలెత్తినా గ్లోబల్ మార్కెట్లలో అస్థిరత తక్షణం పెరిగే ప్రమాదం ఉంది. మరోవైపు, అమెరికా--ఇరాన్ మధ్య నిలిచిపోయిన శాంతి చర్చలను పునరుద్ధరించడానికి చైనా తీవ్ర ప్రయత్నాలు చేస్తోందన్న వార్తలతో గురువారం (జూలై 23న) 100 డాలర్లకు చేరిన ముడి చమురు ధరలు, శుక్రవారం ఒక్కరోజే 4% కంటే ఎక్కువ పడిపోయాయి. ముడిచమురు ధరల్లో తీవ్ర ఊగిసలాట, ద్రవ్యోల్బణం, ఆర్థిక వృద్ధిపై ఆందోళనలను పెంచడంతో ఇన్వెస్టర్లు ప్రస్తుతం అప్రమత్తత వైఖరి ప్రదర్శిస్తున్నారు.

## జాతీయ బిసి చైతన్య సమితి సమావేశానికి భారీగా హాజరైన బీసీ సోదరులు



**బ్రహ్మంగారిమఠం- ప్రజా జ్యోతి జులై 26** బ్రహ్మంగారిమఠంలోని పట్రా అన్నదాన సత్రం కళ్యాణ మండపం నందు ఆదివారం జాతీయ బీసీ చైతన్య సమితి వ్యవస్థాపకఅధ్యక్షులు బీసీ రమణ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీ సోదరులంతా ఐకమత్యంతో మెలగాలని బీసీ కులం అతి పెద్ద కులమని పిడికిలి బిగించి జై బీసీ జై జై బీసీ అని ముందుకు సాగాలని ఏ ఒక్క బీసీ సోదరుడికి కుడా అన్యాయం జరగకుండా ఏ కష్టం వచ్చినా బీసీ సంఘానికి తెలిపినట్లైతే బీసీ సంఘం తరపున ముందుండి నిలబడి సమస్యను పరిష్కారం చేస్తామన్నారు అదేవిధంగా ప్రతి బీసీ సోదరులు ఉత్సాహంతో ముందుకు సాగాలి అన్నారు. మండలంలో జాతీయ బీసీ చైతన్య సమితి ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. బీసీ సోదరులు రాజకీయ రంగంలో ముందుకు ఎదగాలన్నారు. బీసీ కులగన జరపాలని , చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని అదేవిధంగా, అసెంబ్లీలో బీసీలకు అవకాశం కల్పించాలని, బీసీల సామాజిక రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మండల బీసీ సంఘం అధ్యక్షునిగా మల్లె బాలకృష్ణను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ సమావేశంలో కడప జిల్లా బిసిఅధ్యక్షులు ఎం రాజా, జిల్లా ఉపాధ్యక్షుడు బోలా శ్రీనివాసులు టిడిపి మండల ఉపాధ్యక్షుడు (బిసి) నరసింహ గౌడ్ బీసీ నాయకుడు పూజ శివ యాదవ్, సన్న పూరి శ్రీనివాసులు నాయకులు, బీసీ సోదరి సోదరీమణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అపర భగీరథుడు, ప్రజానేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను కలిసిన పచ్చారపల్లి జనార్ధన



**హాలహర్వి జూలై 26,ప్రజాజ్యోతి :-** "ప్రతి అడుగు ప్రజల సంక్షేమం కోసం, ప్రతిక్షణం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం" అనే నినాదంతో రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్న అపర భగీరథుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గం, ఆస్పరి మండల కేంద్రంలో శనివారం జరిగిన సంజీవని కార్యక్రమంలో భాగంగా పచ్చారపల్లి జనార్ధన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హాలహర్వి మండలం పచ్చారపల్లి, బాపురం త్రాగు నీటి ఫిల్టర్ , సరఫరా గురించి అలాగే గ్రామ అభివృద్ధి సమస్యలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరుపై సీఎం కు వివరించారు. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా, రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న సీఎం చంద్రబాబు నాయకత్వంలోనే ఆంధ్రప్రదేశ్ సుసంపన్నంగా మారుతుందని, మండలం, గ్రామ అభివృద్ధికి తమవంతు కృషి చేస్తామని జనార్ధన పేర్కొన్నారు.

## ఆగస్టు 15న శ్రీ మద్దులేటి నరసింహస్వామి దేవస్థానంలో జంతు పూజ ఉండదు




**బేతంచర్ల:జూలై 26,(ప్రజా జ్యోతి)** ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ మద్దులేటి నరసింహస్వామి దేవస్థానం, ఆర్.ఎస్. రంగాపురం గ్రామంలో ఆగస్టు 15 (స్వాతంత్ర్య దినోత్సవం) సందర్భంగా నిర్వహించే జంతు పూజ (జంతు సంబంధిత ఆచారాలు) ఈ సంవత్సరం నిర్వహించబడదని దేవస్థానం అధికారులు ప్రకటించారు. ఈ మేరకు దేవస్థానం ఉప కమిషనర్, కార్యనిర్వహణ అధికారి యం. రామాంజనేయులు విడుదల చేసిన ప్రకటనలో భక్తులందరూ దేవస్థానం నిర్ణయానికి సహకరించాలని కోరారు. అలాగే, ఆలయంలో శాంతియుతంగా, భక్తి శ్రద్ధలతో నిర్వహించే సాధారణ పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారి అనుగ్రహాన్ని పొందాలని భక్తులకు విజ్ఞప్తి చేశారు. జంతు పూజ నిర్వహించబడదనే విషయాన్ని దృష్టిలో ఉంచుకుని భక్తులు సహకరించాలని దేవస్థానం అధికారులు మరోసారి కోరారు.

## హోండా నుంచి సరికొత్త కారు.. దేశీయ మార్కెట్‌లో మరో మోడల్

**న్యూఢిల్లీ :** హోండా కార్స్..దేశీయ మార్కెట్‌కు మరో మోడల్‌ను తీసుకొచ్చింది. ప్రీమియం హైబ్రిడ్ ఎస్‌యూవీ జెడ్ఆర్-వీ ఈ మోడల్‌ను పరిచయం చేసింది. జపాన్ నుంచి దిగుమతి చేసుకొని దేశీయంగా విక్రయించనున్న ఈ కారు ప్రారంభ ధర రూ.47.99 లక్షలుగా నిర్ణయించింది. ఈ ధరలు న్యూఢిల్లీ షోరూంనకు సంబంధించినవి. కేవలం 7.9 సెకండ్లలో 100 కిలోమీటర్ల వేగంతో దూసుకుపోనున్న ఈ కారు లీటర్ పెట్రోల్‌కు 22.80 కిలోమీటర్ల మైలేజీ ఇవ్వనున్నది. వైర్‌లెస్ యాపిల్ కార్‌ప్లేతో అనుసంధానమైన 9 ఇంచుల టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, పూర్తిస్థాయిలో డ్రైవర్ సైడ్ 10.2 ఇంచుల టచ్‌స్క్రీన్, 12 స్పీకర్లు, వైర్‌లెస్ స్మార్ట్‌ఫోన్ చార్జింగ్, ఎలక్ట్రానిక్ పార్కింగ్ బ్రేక్, ఎనిమిది ఎయిర్‌బ్యాగ్‌లు, వెనుక రియర్ పార్కింగ్ సెన్సార్ వంటి ఫీచర్స్‌తో తీర్చిదిద్దింది



# ఎప్పటికైనా రాజమౌళి, సుకుమార్ దర్శకత్వంలో నటిస్తే చాలు

మాస్‌రాజా రవితేజ హీరోగా నటించిన మిస్టర్ బచ్చన్ చిత్రంతో తెలుగు సినీ పరిశ్రమలోకి హీరోయిన్‌గా భాగ్యశ్రీ బోర్సే అడుగుపెట్టింది. మొదటి సినిమా ఫ్లాప్ అయినా తన నటనతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. తాజాగా భాగ్యశ్రీ, అఖిల్‌తో కలిసి నటించిన లెనిన్ సినిమా ఆమె కెరీర్‌కు మలుపు తిప్పింది. తాజాగా ఈ బ్యూటీ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ తన కెరీర్‌పై ప్రత్యేకమైన కలలు ఏమీ పెట్టుకోలేదని స్పష్టం చేసింది. నాకు ఎలాంటి డ్రీమ్ రోల్స్ లేవు.. ఫ్లోలో వెళ్లిపోవడమే. టార్గెట్లు లాంటివి పెట్టుకుంటే టెన్షన్ వస్తుంది. చిన్న చిన్న టైమ్ లైన్స్ పెట్టుకొని ముందుకు సాగితే మనసుకు చాలా హాయిగా ఉంటుందని ఆమె చెప్పింది.తెలుగు ఇండస్ట్రీలోనే సెటిల్ అవ్వాలని నిర్ణయించుకున్న భాగ్యశ్రీ, తన చివరి చిత్రం కూడా తెలుగులోనే చేస్తానని ఇప్పటికే తెలిపింది. అలా ఈ గ్యాప్‌లో రాజమౌళి, సుకుమార్ దర్శకత్వంలో నటిస్తేచాలని ఆమె ఆశాభావం వ్యక్తం చేసింది. ప్రస్తుతం భాగ్యశ్రీ తెలుగు నేర్చుకుంటోంది. అంతేకాదు తెలుగు సంస్కృతికి కూడా అలవాటు పడుతోంది. ఉదయం అల్పాహారం నుంచి డిన్నర్ వరకు అన్నింటిలో తెలుగు వంటకాలను ఇష్టపడుతోంది. బ్రేక్‌ఫాస్ట్‌లో ఇడ్లీ, దోశ, ఊతప్పం, ఉప్మా వంటి వంటకాలు తన ఫేవరెట్ లిస్ట్‌లో ఉన్నాయని వెల్లడించింది.

ఇక తనకు ప్రత్యేకంగా ఏ నగరంలో సెటిల్ అవ్వాలని లేదని, కానీ హిల్ స్టేషన్లు అంటే చాలా ఇష్టమని తెలిపింది. బీచ్‌ల కంటే కొండ ప్రాంతంలో ఉండడమే తనకు హాయిగా అనిపిస్తుందని చెప్పింది. ఇటీవల తన సంపాదనతో తల్లికి మొబైల్ ఫోన్ కొనిచ్చిందని తెలిపింది. తనది మధ్యతరగతి కుటుంబమని.. కానీ తల్లిదండ్రుల కోసం ఎంత ఖర్చు పెట్టినా తప్పులేదని ఆమె భావోద్వేగంగా చెప్పింది.




# ఎన్టీఆర్ డ్రాగన్.. మరో స్టార్ నటుడి ఎంట్రీ..!

జూనియర్ ఎన్టీఆర్– ప్రశాంత్ నీల్ కాంబోలో ఓ పవర్‌ఫుల్ యాక్షన్ ఎంటర్‌టైనర్ రాబోతోంది. ఈ మూవీకి డ్రాగన్ అనే టైటిల్ పెట్టనున్నారని ప్రచారం జరుగుతోంది. కేజీఎఫ్ తర్వాత నీల్ తెరకెక్కిస్తోన్న మూవీ కావడంతో టాలీవుడ్ అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ నేపథ్యంలోనే డ్రాగన్‌కు సంబంధించిన ఓ క్రేజీ టాక్ వైరలవుతోంది. ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ నటుడు మనోజ్ భాజ్‌పేయి నటించనున్నారని లేటేస్ట్ బజ్ వినిపిస్తోంది. ఇప్పటికే అతన్ని మేకర్స్ సంప్రదించారని టాక్. ఓ కీలక పాత్ర కోసం మనోజ్‌ను చిత్ర యూనిట్ అడిగినట్లు తెలుస్తోంది. ఓకే అయితే వచ్చే షూటింగ్ షెడ్యూల్‌లోనే మనోజ్ ఎంట్రీ ఇస్తాడని సమాచారం. దీనిపై ఇంకా అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ చిత్రంలో కాంతార బ్యూటీ రుక్మిణి వసంత్ హీరోయిన్‌గా కనిపించనుంది. కాగా.. ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌లో భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఈ మూవీకి నందమూరి కల్యాణ్‌రామ్, నవీన్ యేర్నెని, వై. రవిశంకర్, కొసరాజు హరికృష్ణ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రం వచ్చే ఏడాది థియేటర్లలో సందడి చేయనుంది.

# అగధ ప్రచార జాతర

దర్శక,నిర్మాత ఎంఎస్ రాజు రూపొందించిన డివైన్ మిస్టిక్ థ్రిల్లర్ 'అగధ'. కాశీ విశాలాక్షి బలుసు నిర్మించారు. కామాక్షి భాస్కర్ల, శ్రవణ్‌రెడ్డి ప్రధానపాత్రధారులు. ఆగస్ట్ 14న సినిమా విడుదల కానున్నది. ఈ సందర్భంగా తెలంగాణలోని చారిత్రక, ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రం బల్కంపేట ఎల్లమ్మ–పోచమ్మ దేవాలయంలో అమ్మవార్ల దివ్య ఆశీస్సులతో ఈ చిత్ర ప్రచారానికి శ్రీకారం చుట్టారు. 'కొంతమేర అమ్మవారిపై ఆధారపడ్డ కథ ఇది. అనుకోకుండా బల్కంపేట అమ్మవార్ల ఆశీస్సులతో ప్రచారం మొదలవ్వడం ఆనందంగా ఉంది. భారీ బడ్జెట్‌తో ఈ సినిమాను నిర్మించాం. గ్రాండ్‌గా విడుదల చేస్తున్నాం. త్వరలోనే ట్రైలర్ రానుంది' అని ఎంఎస్‌రాజు తెలిపారు. ఈ మధ్యకాలంలో ఇలాంటి సినిమా రాలేదు. ఈ తరహా కథలకు ఇదో ట్రెండ్ సెట్టర్ అవుతుంది. ఎంఎస్‌రాజు నిర్మించిన 'దేవి' సంచలన విజయం సాధించింది. 'అగధ' విషయంలో మళ్లీ ఆ చరిత్ర రిపీట్ కానుంది' అని నిర్మాత కాశీ విశాలాక్షి బలుసు నమ్మకం వెలిబుచ్చారు. కథానాయిక కామాక్షి భాస్కర్ల ప్రత్యేకంగా అలంకరించుకొని భక్తిశ్రద్ధలతో అమ్మవార్లకు బోనాలు సమర్పించారు. చిత్ర సమర్పకులు అజయ్ కేఆర్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ ఎన్వీఎన్‌లతోపాటు నటులు సుబ్బరాజు, హీరో శ్రవణ్‌రెడ్డి కూడా పాల్గొన్నారు.




# పారితోషికంగా 20కోట్లు?

ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలోని టాప్ 5 హీరోయిన్లలో సాయిపల్లవి కచ్చితంగా ఉంటారు. ఇప్పటివరకూ సాయిపల్లవి రిజక్ట్ చేసిన సినిమాలు ఉన్నాయి గానీ, సాయిపల్లవిని రిజక్ట్ చేసిన సినిమాలు లేవు. దటీజ్ సాయిపల్లవి. ఆమెను మెప్పించాలంటే ముందు మంచి కథతో వెళ్లాలనేది దేశవ్యాప్తంగా ఉన్న దర్శకనిర్మాతల మాట. కథకు, పాత్రకూ తొలిప్రాధాన్యతనిచ్చే సాయిపల్లవి.. అసలు పారితోషికం ఎంత తీసుకుంటుంది? అనేది మాత్రం చాలామందికి తెలీదు. కానీ ప్రస్తుతం బీటౌన్ సమాచారం ప్రకారం నితేష్ తివారీ దర్శకత్వంలో ఆమె నటిస్తున్న 'రామాయణ' చిత్రానికి రెండు భాగాలకు గాను రూ.20 కోట్లను ఆమె రెమ్యునరేషన్‌గా అందుకుంటున్నదని తెలిసింది. అంటే సినిమా పదికోట్లన్నమాట. ఈ స్థాయి పారితోషికం అందుకునే తారలు ఇండియాలో అరుదు.



Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,